కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ESTD: 1999

www.voodayam.com

వుదయం

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

సంపుటి : 27
సంచిక : 251 | హైదరాబాద్ | 16-11-2026 సోమవారం | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on

ప్రాజెక్టుల పూర్తికి కేంద్ర సహకారం కావాలి

ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల విజ్ఞప్తి
మేడిగడ్డ నుంచి ఎత్తిపోతలు అసాధ్యమన్న మంత్రి ఉత్తమ్

న్యూ ఢిల్లీ, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):



తెలంగాణలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేసి, అవసర మైన నిధులు కేటాయిం చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఆదివారం దిల్లీలో ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. పాలమూరురంగారెడ్డి, సీతమ్మసాగ ర్, డిండి ప్రాజెక్టులపై ఇప్పటివరకు సుమారు రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని, పర్యావరణ అనుమతుల జాప్యంతో పనులు మందగించాయని, వాటిని వేగవంతం చేయాలని ప్రధాని ని కోరినట్లు తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద నీటిమట్టాన్ని 152 మీటర్లకు పెంచేందుకు మహారాష్ట్రను ఒప్పిం చేలా కేంద్రం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇక పూర్తయిన సమ్మక్కసారలమ్మ బ్యారేజీ పూర్తిస్థా యి వినియోగానికి ఛత్తీస్‌గఢ్ ఎన్ఓసీ అత్యవసరమని, దీనిపై ఈ నెల 17న సీఎంతో కలిసి ఛత్తీస్‌గఢ్ వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిస్తామని ఆయన వెల్లడించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేంద్ర జలశ క్తి శాఖకు నాలుగు సాగునీటి పథకాల కోసం రూ.5,856 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపామని ఉత్తమ్ తెలిపారు. వీటితో పాటు 70 నుంచి 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టుల తుది దశ కోసం రాష్ట్రాలకు ఇచ్చే మూలధన సాయం కింద మరో రూ.5,000 కోట్లు, ఎల్‌నినో ప్రభావం తో తగ్గుతున్న భూగర్భ జలాల పరిర క్షణకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని ప్రధానిని కోరామన్నా రు. వచ్చే వానాకాలం వరకు సరిపడా తాగునీటి నిల్వలు ఉన్నందున, రైతులు యాసంగిలో వరి సాగు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పునాదుల నిర్మాణంలో తీవ్ర లోపాలు ఉన్నందున, అక్కడి నుంచి ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని ఎత్తిపోసే అవకాశం ఏమాత్రం లేదని నిపుణులు స్పష్టం చేశారని ఉత్తమ్ తేల్చిచెప్పారు. గత ప్ర భుత్వ హయాంలోనే బ్యారేజీ దెబ్బతింద ని, కమీషన్ల కోసమే ప్రాణహిత చేవెళ్లను పక్కనపెట్టి అశాస్త్రీయంగా ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారని ఆయన ఆరో పించారు.

ఖేలో ఇండియా లోగో మస్కట్ ఆవిష్కరణ



శాశ్వత క్రీడా వసతులు, నిర్వహణకు రూ.203 కోట్లు-మంత్రి వాకిటి శ్రీహరి

న్యూ ఢిల్లీ, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ వేదికగా డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరగను న్న 8వ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026'కు రాష్ట్రం ముమ్మ రంగా సన్నద్ధమవుతోంది. దిల్లీలో ఈ క్రీడల లోగో, మస్కట్‌ను కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ, సీఎం రేవంత్‌రె డ్డి, రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మా ట్లాడుతూ.. క్రీడల నిర్వహణకు కేంద్రం రూ.21 కోట్లు కేటాయిం చగా, రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.203.13 కోట్ల భారీ బడ్జెట్‌ను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో కేవలం ఈవెంట్ నిర్వ హణే కాకుండా, భవిష్యత్తు క్రీడాకా రుల అవసరాల కోసం స్టేడియాల్లో శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ క్రీడా పండుగకు ప్రధాని మోదీని ఆహ్వానించగా ఆయన సానుకూ లంగా స్పందించారని వెల్లడించా రు. హైదరాబాద్, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామా బాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మొత్తం 27 క్రీడాంశాల్లో ఈ పోటీలు జరుగుతాయని మంత్రి తెలిపారు. ఇందులో తెలంగాణ సంప్రదాయ క్రీడ 'కర్రసాము'ను చేర్చడం ప్రత్యేక ఆకర్షణ అని పేర్కొన్నారు. పోటీల కోసం దేశ వ్యాప్తంగా 7 వేల మందికి పైగా క్రీ డాకారులు హాజరవుతున్నారని వి వరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన "మత్తు వదలండి.. మైదానాలు చేరండి" అనే నినాదాన్ని ప్రజల్లో కి బలంగా తీసుకెళ్లి, యువతను వ్యసనాలకు దూరంగా క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి శ్రీహరి వెల్లడించారు.

పరిశ్రమల ఏర్పాటుకు భూములు, రాయితీలు

యువత ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి

మహేశ్వరం , నవంబర్ 15 (వుదయం) :



రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, పారి శ్రామిక రంగ విస్తరణకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క వెల్లడించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే అర్హులైన పారిశ్రామిక వేత్తలకు అవసరమైన భూములతో పాటు రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలో ప్రముఖ కవి, వాగ్గే యకారుడు జయరాజుకు చెందిన ఎన్ఎస్ ఇండస్ట్రీస్‌ను ఆదివారం ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధితోపాటు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సమ్మిళిత ఆర్థిక వృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, పారి శ్రామికవేత్తలుగా ఎదిగి తమతోపాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించాలని సూచించారు.

ఉన్నత విద్యను అభ్యసించిన నిశాంత్, సాజన్ ఉద్యోగాల కోసం ప్రయత్నిం చకుండా సొంతంగా పరిశ్రమను ఏర్పాటు చేయడం అభినందనీయమని భట్టి విక్రమార్క అన్నారు. పది మందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో వారు పరిశ్రమను ప్రారంభించడం మరెందరో యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు పారిశ్రామిక ప్రాంతంలో స్థలం కేటాయించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు నెల కొల్పాలనుకునే యువతకు నిశాంత్, సాజన్ స్ఫూర్తిగా నిలవాలని ఆకాం క్షించారు.

ప్రముఖ కవి, వాగ్గేయకారుడు జయరాజు సమాజానికి చేసిన సేవలను ఉప ముఖ్యమంత్రి ప్రశం సించారు. ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే తన కళను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించడం గొప్ప విషయమన్నారు. సింగరేణి కా ర్మికుల కష్టాలు, శ్రమజీవుల హక్కులు, అణగారిన వర్గాల జీవన పరిస్థితులను తన పాటల ద్వారా ప్రజల ముందుంచి సామాజిక చైతన్యానికి దోహదపడ్డారని కొనియాడారు. ఆయన రచనలు ప్రజా ఉద్యమాలకు ఎంతో స్ఫూర్తినిచ్చాయ ని గుర్తుచేశారు. కవులు, కళాకారులు, మేధావులు, సామాజిక చైతన్యం కోసం కృషి చేసేవారిని గుర్తించి గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారాన్ని పాలకులు కేవలం హోదాగా చూడకుండా ప్రజల సంక్షేమం, సమాజ అభ్యున్నతి కోసం వినియోగించాలని భట్టి విక్రమార్క సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వం, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని వివరించారు.

పారిశ్రామిక ప్రగతికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో పర్యావరణ పరిరక్షణకూ అంతే ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటు సమయంలో అక్కడున్న చెట్లను తొల గించకుండా ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలన్న ఎన్ఎస్ ఇం డస్ట్రీస్ నిర్వాహకుల ఆలోచనను అభి నందించారు. పర్యావరణానికి మేలు చేసే పారిశ్రామిక అభివృద్ధికి ఈ సంస్థ మార్గదర్శకంగా నిలవాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నరేందర్ రావు, మాజీ ఎమ్మెల్యే కిచ్చ న్న లక్ష్మారెడ్డి, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, డిక్కీ అధ్యక్షుడు నర్రా రవికుమార్, ఎస్సీడీసీఎల్ సం చాలకుడు శివాజీ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ, సత్యం, అహింసతోనే

మోదీని ఓడిస్తాం

హైదరాబాద్, నవంబర్ 15 (వుదయం) :



హైదరాబాద్: ప్రేమ, సత్యం, అహింస అనే మార్గాల ద్వారా దేశంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడటంతోపాటు ప్రధా నమంత్రి నరేంద్ర మోదీని ఓడిస్తామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాం ధీ ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా సంక్షోభంలో ఉన్న ప్రతిపక్షం అత్యంత క్లిష్టమైన పరీక్షను ఇప్పటికే ఎదుర్కొని అధిగమించిందని పేర్కొన్నారు. ప్రజ ల్లో, దేశ రాజధాని దిల్లీలో కనిపిస్తున్న పరిణామాలు, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలో నెలకొన్న భయమే తమ విజయానికి సంకేత మని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మద్ద తుతో నిర్వహించిన రెండో భారత్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్నాయని, 2014లో భా రతదేశం ఎన్నడూ చూడని తరహా ఎన్నికల విధానాన్ని చవిచూసిందని రాహుల్‌గాంధీ అన్నారు. రాజకీయ వ్యవస్థలోకి భారీగా నిధులు ప్రవేశిం చాయని, ప్రచార పద్ధతులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయని, పొత్తుల రాజకీయాలు తలకిందుల య్యాయని వివరించారు. ఈ పరిణా మాలతో ప్రతిపక్షం తొలుత దిగ్భ్రాంతికి గురైందని, ఆ పరిస్థితి ఏడాది, రెండేళ్లు కాకుండా దశాబ్దకాలం కొనసాగిందని తెలిపారు. 2014లోనే దేశంలో ప్రజా స్వామ్యం ధ్వంసమైందన్న విషయాన్ని ఆ తర్వాత ప్రతిపక్షం గుర్తించిందని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఓటర్ల జాబితాల నుంచి అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించారని ఆయన ఆరో పించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన 14 కోట్ల మంది ఓటర్లను ఆ తర్వాత ఉనికిలో లేనివారిగా లేదా

తెలంగాణ ఆత్మగౌరవాన్ని జాతీయ పార్టీలు గుర్తించడం లేదు

హైదరాబాద్, నవంబర్ 15 (వుదయం) :



తెలంగాణ కాంగ్రెస్, భాజపా నేతలు తమ పదవుల గౌరవాన్ని మరిచిపో యి వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. శుక్రవారం నగరంలో గిగ్ కార్మికుల ర్యాలీ సందర్భంగా చో టుచేసుకున్న పరిణామాలపై ఆయన సామాజిక మాధ్యమ వేదికగా స్పం దించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాంధీ కుటుంబానికి అంగరక్షకుడి గా మారిపోయారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రా హుల్‌గాంధీ ద్విచక్రవాహనం వెంట మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు పరుగులు తీయడంపై కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ వెంట మంత్రులు అలా పరుగులు తీయాల్సిన అవసర మేంటని ప్రశ్నించారు. గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ అమిత్‌షా చెప్పులు మోశారని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గద్దర్ అని, కాంగ్రెస్, భాజపా వంటి జాతీయ పార్టీలు ఇప్పటికీ ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

eksədəs
WORK IN GERMANY
Unlock Your Future
డీలిమిటేషన్
Nurses & Dental Assistant
Age : 21-35
B.Sc. in Nursing, GNM , PB BSc OR M.Sc. in Nursing & 12th Pass 6-month diploma certification course to be pursued while in India
Logistics
Age : 18-28
• Any 12th Pass
Bakers / Chefs & Food Process
Age : 18-28
• Any 12th Pass
Mechatronics & Electronics
Age : 18-28
• 12th Pass(Maths)
• Job Offer → Visa Process → Flight Ticket → Local Support
• First 3-year vocational training program in Germany Language with Stipend
• After 5 Years Eligible for PR
✓ Language Proficiency: B1 Level in German (German Language Training Included)
✓ Stipend: (Year 1-3) 1,000–1,200 Euro month + OT
Salary after 3 years: 2000 Euro per month + OT
+91 9553256199, +91 7013538549

ప్రమాణాలపై అమెరికా బృందం పరిశీలన

న్యూఢిల్లీ: భారత విమానయాన నియంత్రణ వ్యవస్థ అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించేందుకు అమెరికా సమాఖ్య విమానయాన పరిపాలన సంస్థ (ఎఫ్ఏఏ) బృందం సోమవారం దిల్లీకి రానుంది. ఐదు రోజులపాటు దేశంలో పర్యటించి పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) పనితీరును సమీక్షించనుంది. విమానయాన రంగాన్ని నియంత్రించేందుకు అవ సరమైన చట్టాలు, నిబంధనలు అమల్లో ఉన్నాయా? శిక్షణ పొందిన సిబ్బంది, తగిన సంస్థాగత సామర్థ్యా లు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించనుంది. ఈ తనిఖీల్లో భాగంగా దాదాపు 200కు పైగా ప్రశ్న లు సంధించే అవకాశముందని డీజీసీఏ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ విమానయాన భద్రతా మదింపు కార్యక్రమంలో కేటగిరీ 1 హోదాను కొనసా గించేందుకు భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

భద్రతా ప్రమాణాల అమలుపై ఆరా

అంతర్జాతీయ విమానయాన భద్రతా నిబంధనలను డీజీసీఏ సమర్థంగా అమలు చేస్తోందా లేదా అన్నదాని పై ఎఫ్ఏఏ బృందం ప్రధానంగా దృష్టి సారించనుంది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏవో) నిర్దేశించిన ప్రమాణాల అమలును పరిశీలించనుం ది. దేశ విమానయాన చట్టాలు, పౌర విమానయాన కార్యకలాపాల నియంత్రణకు రూపొందించిన నిబం ధనలు, భద్రతా విధానాలు, సిబ్బంది సాంకేతిక అర్హత లను క్షుణ్ణంగా సమీక్షించనుంది. విమాన సిబ్బందికి అనుమతి పత్రాలు, విమానాల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు పటిష్ఠమైన విధానాలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని తనిఖీ చేయనుంది.

డిసెంబరు తొలివారంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు | లోక్‌సభ స్థానాల సంఖ్య 850కి పెంచే యోచన

డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం దృష్టి

మహిళా రిజర్వేషన్లు.. స్థానాల పునర్విభజనపై కేంద్రం పట్టుదల
361 మంది సభ్యుల మద్దతు కోసం కేంద్రం ప్రయత్నాలు
బిల్లు ఆమోదానికి విపక్షాల మద్దతు తప్పనిసరి



న్యూఢిల్లీ, నవంబర్ 15 (ఎఎంస్) :

పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమ లుతోపాటు లోక్‌సభ స్థానాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించడమే ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభు త్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. వచ్చే నెల మొదటి వారమే సమావేశాల నిర్వహణకు అనువైన సమయమని ప్రభుత్వం భావిస్తున్న ట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే పార్లమెం టు, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రం పట్టుద లతో ఉంది. ఇందుకోసం లోక్‌సభ స్థానాలను ప్రస్తుతమున్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచేలా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని యోచిస్తోంది. మరోవైపు, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తున్న విప క్షాలు పార్లమెంటు వేదికగానూ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు అవసరమైన మెజారిటీ సాధించడం కేంద్రానికి కష్టసాధ్యంగా మారే సూచనలు కని పిస్తున్నాయి. సభలో మూడు స్థానాలు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 540గా ఉంది. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మంది సభ్యుల మద్దతు, అంటే కనీసం 361 మంది ఆమోదం అవసరం. ఈ సంఖ్యను చేరుకోవా లంటే ప్రతిపక్ష పార్టీల సహకారం కూడా తప్ప నిసరి. దీంతో డీఎంకే, ఎన్సీపీ వంటి పార్టీలతో పాటు స్వతంత్ర సభ్యుల మద్దతు కూడగట్టేందు కు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం.



మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరుడి సేవా కార్యక్రమం!

బాలానగర్: నవంబర్ 15, వుదయం

మతసామరస్యం, సోదరభావం, మానవత్వం చాటిచెప్పేలా బాలానగర్ మండలంలోఓ విశేష సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. అయ్యప్ప స్వామి భక్తులకు ముస్లిం సోదరుడు హైమత్ పాషా అల్పాహారం అందించి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని పెద్దాయపల్లి రెవెన్యూ శివారులో ఉన్న స్థానిక అయ్యప్ప టెంపుల్‌లో స్వామివారి సన్నిధిలో శనివారం రాత్రి అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులందరికీ హైమత్ పాషా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటూ నియమ నిష్ఠలతో దీక్ష కొనసాగిస్తున్న అయ్యప్ప స్వాములకు ఆయన స్వయంగా అల్పాహారం అందించడం అక్కడి వారిని ఆకట్టుకుంది. మతాలకు అతీతంగా మానవత్వమే గొప్పదని చాటిచెప్పేలా హైమత్ పాషా చేసిన ఈ సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. భక్తుల పట్ల ఆయన చూపిన ఆదరాభిమానాలు, సేవాభావం మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచాయి. వివిధ మతాలకు చెందిన ప్రజలు పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో కలిసి మెలిసి ఉండాలనే గొప్ప సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది.

ఈ సందర్భంగా భక్తులు హైమత్ పాషా సేవా నిరతిని అభినందించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో హైమత్ పాషా కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

సిరివెన్నెల సాహిత్యానికి స్వర నీరాజనం.. వైద్యుల ఆధ్వర్యంలో సంగీత విభావరి

- NMO తెలంగాణ ఆధ్వర్యంలో 'జగమంత కుటుంబం నాది 2.0' ఘనంగా నిర్వహణ
- ముఖ్య అతిథిగా ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్.. పాల్గొన్న సిరివెన్నెల కుటుంబ సభ్యులు

ముషీరాబాద్, నవంబర్ 15 (వుదయం):



మహాకవి, పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి అజరామర సాహిత్యానికి సంగీత రూపంలో ఘన నివాళులర్పిస్తూ నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ (NMO) తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎంఈ గ్రౌండ్‌లో "సిరివెన్నెల - జగమంత కుటుంబం నాది 2.0" పేరుతో సంగీత విభావరి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాగిన ఈ కార్యక్రమం సంగీత ప్రియులను, వైద్యులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ.. సంగీతం మనిషికి మానసిక ప్రశాంతతను అందించే గొప్ప థెరపీ అని పేర్కొన్నారు. నిరంతరం ఒత్తిడితో కూడిన వైద్య వృత్తిలో పనిచేసే వైద్యులు సంగీతం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందడం అభినందనీయమన్నారు. సిరివెన్నెల తనకు గురువుతో సమానమని, ఆయన పాటలు సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.

NMO తెలంగాణ జనరల్ సెక్రటరీ, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుండ్లూరు సురేంద్ర బాబు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ఆశయాల స్ఫూర్తితో వైద్యుల్లో దేశభక్తి, నైతిక విలువలు, సమాజసేవా భావాలను పెంపొందించడమే NMO లక్ష్యమన్నారు. వాణిజ్య ఒత్తిళ్లకు తలొగ్గకుండా, తన విలువలకు కట్టుబడి అత్యున్నత స్థాయికి ఎదిగిన సిరివెన్నెల జీవితం నేటి యువ వైద్యులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన జీవితంలోని గొప్ప విలువలను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ శివకుమార్ కొత్త, డాక్టర్ సాగర్ కుళ్లాయి రెడ్డి, డాక్టర్ సాయిదీప్ తోట, డాక్టర్ కౌశిక్ ఆమంచర్ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సంగీత విభావరిలో పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు, యువ వైద్యులు, సీనియర్ వైద్యులు పాల్గొని సిరివెన్నెల సాహిత్యానికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సాహిత్యం, సంగీతం, మానవీయ విలువలను కలిపిన ఈ కార్యక్రమం వైద్యుల్లో వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించడంతో పాటు సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేసే వేదికగా నిలిచింది.



నాటు సారా పై ఉక్కు పాదం..



మహబూబాబాద్ తాండూర్ మండలాల్లో స్పెషల్ దాడులు.

హైదరాబాద్

17 టీములతో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి. శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అంటారు. ఎక్సైజ్ టీములతో దాడులతో నాటుసారా తయారీకి నల్ల బెల్లాన్ని రాకుండా అరికట్టారు. బెల్లం లభించకపోవడంతో బెల్లానికి బదులు పంచదారను ఉపయోగిస్తున్నారని ఎక్సైజ్ టీములు పంచదారని కూడా కట్టడి చేశారు. దీంతో ఏం చేయాలో తోచక తండావాసులు నాటుతాయారికి కొత్త మార్గాలను కనిపెట్టారు. దుకాణాల్లో బెల్లం పంచదార కొనుగోలు చేస్తే ఎక్సైజ్ టీంలు పట్టుకుంటున్నారని భావించిన తండావాసులు నాటు సారా తయారీకి ఏకంగా ఆన్లైన్ లో కేకులు ఇతర పదార్థాలు వినియోగించే పంచదార లాంటి పదార్థమైన డ్రాయిస్ట్ పదార్థాన్ని తెప్పించి నాటు సారా తయారీకి ప్రారంభించారు. ఈ విషయాన్ని కనిపెట్టిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి మహబూబాబాద్ తాండూర్ మండలాల్లో నాటు సారా పై దాడులు నిర్వహించడానికి హైదరాబాదులోని నాలుగు నాలుగు స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్లతోపాటు ఎన్ఫోర్స్మెంట్ టీములు డిటిఎఫ్ టీములు తో కలిపి స్థానిక గా ఉన్నటువంటి ఎక్సైజ్ టీంలు స్థానిక పోలీసులతో కలిపి 17 టీం లను రెండు రోజులపాటు 42 గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆన్లైన్లో తెప్పిస్తున్న డ్రాయిస్ట్ తో తయారు చేసిన ద్రావకాన్ని నాటసార తయారీ ప్రాంతాల్లో కాకుండా నిలువ చేయడానికి పంట పొలాలను పత్తి చేనులను మిరప చేనులలో దాపెట్టి కొద్ది కొద్దిగా నాటు సారాను తయారు చేసి అమ్మకాలు చేస్తున్న సమాచారాన్ని కూడా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. పొలాల్లో పత్తి చేలలో మిరప చెల్లెలు దాపెట్టిన ద్రావకాన్ని కూడా నేలపాలు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. రెండు రోజుల్లో చేపట్టిన దాడుల్లో ఫలితాలు.. రెండు రోజులపాటు మహబూబాబాద్ తాండూరు మండలాల్లో 17 టీంలు 42 గ్రామాల్లో దాడులను నిర్వహించారు.

ఈ దాడుల్లో 64 కేసులు నమోదు చేసి 36 మందిని అరెస్టు చేశారు. మరో 40 మందిని బైండోవర్ చేశారు.

తయారైనటువంటి 217 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.

నాటు సారా వినియోగించే పానకాన్ని 9,450 లీటర్ల ద్రావకాన్ని నేలపాలు చేశారు. 565 కేజీల బెల్లం 25 కేజీల ఆలమును ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేక పర్యవేక్షణ..

హెర్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లోసు డ్రైవ్ టీముల పర్యవేక్షణను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ అంజన్ రావు వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ దత్త రాజ్ గౌడ్,. అసిస్టెంట్ కమిషనర్ కే నవీన్ కుమార్ ఈఎస్ కరంచంద్ లు పర్యవేక్షించారు.

నాటు సారాను అరికట్టడమే లక్ష్యం,.. అవినాష్ మహంతి, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్.

మారుమూల ప్రాంతాల్లో అక్కడక్కడ తయారవుతున్నటువంటి నాటు సారాను పూర్తిస్థాయిలో అరికట్టడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ టీంలు ముందుకు సాగుతున్నాయి.

స్పెషల్ డ్రైవ్ ద్వారా నాటు సారాతో పాటు కల్తీ కల్లుకు వినియోగించే పదార్థాలపై దాడులను ముమ్మరం చేస్తున్నాం.

నాటు సారాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా టీములు దాడులు నిర్వహిస్తున్నాయి.

నిరుపేదల సొంతింటి కలను

నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం..l



కోయిలకొండ ,నవంబర్ 15, వుదయం.

మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో బిజినపల్లి రాములమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో వేడుకను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రవీందర్, సర్పంచ్ సుజాత ఆనంద్, ఉపసర్పంచ్ తిరుపతయ్య గౌడ్, పీఎస్ కుమార్ గౌడ్ తదితరులు హాజరై నూతన గృహ యజమాని బిజినపల్లి రాములమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై, నూతన గృహంలోకి అడుగుపెట్టిన బిజినపల్లి రాములమ్మ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న చర్లపల్లిలో మొక్కలు నాటిన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా (వుదయం ప్రతినిధి) నవంబర్ 15,



చిన్న చర్లపల్లిలోని శ్రీ మహంకాళి ఆలయ ప్రాంగణంలో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని బాధ్యతగా పెంచాలని, పచ్చని ప్రకృతిని భావితరాలకు అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి అమ్మోరు ఆలయ కమిటీ సభ్యులు, నెహ్రూ నగర్, డాక్టర్స్ కాలనీ డీసీ కాలనీ, ఎస్ఎస్ఆర్ ప్లైడ్, లక్ష్మీనగర్ కాలనీలకు చెందిన స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు మరియు ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

జడ్చర్లలో ఘనంగా 28వ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు..

జడ్చర్ల: నవంబర్ 15, వుదయం.



పట్టణంలోని ఆర్కే గార్డెన్స్‌లో నిర్వహించిన 28వ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు స్వచ్ఛంద సేవకుడు జార్జుల భాస్కర్ నాయక్ గారితో పాటు JBN టీమ్ సభ్యులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటున్న వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులకు జరుపుల భాస్కర్ నాయక్ మరియు JBN టీమ్ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటూ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమయపాలన వంటి సుగుణాలను పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యాన్ని అందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్య ఆత్మరక్షణతో పాటు ధైర్యసాహసాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.జాతీయ స్థాయి క్రీడా పోటీలను జడ్చర్ల పట్టణంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని, ఇలాంటి పోటీల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో నిరూపించుకునే అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని భాస్కర్ నాయక్ గారు, ఆకాంక్షించారు.

మిత్రుడి కుటుంబానికి అండగా

నిలిచి మానవత్వాన్ని చాటుకున్న 2007 బ్యాచ్ స్నేహితులు



నవాబుపేట, నవంబర్ 15, వుదయం

కష్టసమయంలో తోడుగా నిలిచేవారే నిజమైన స్నేహితులని నిరూపించారు ఆ పాఠశాల మిత్రులు. ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి తమ స్నేహబంధంలోని గొప్ప తనాన్ని చాటుకున్నారు. నవాబుపేట మండలం కొల్లూరు గ్రామానికి చెందిన వడ్ల అభిలాష్ (18) నవంబర్ 6న జేసీబీ అడ్డురావడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృత్యువాత పడిన విషయం తెలిసిందే. చిన్న వయసులోనే కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చి అభిలాష్ దూరం కావడంతో తల్లి స్వాతి, కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖసాగరంలో మునిగిపోయారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన అభిలాష్ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటాడనుకున్న సమయంలో ఈ విషాద ఘటన చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతంగా మారింది. ఆ కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాన్ని తెలుసుకున్న 2007 బ్యాచ్ పాఠశాల స్నేహితులు మానవత్వంతో స్పందించారు. అందరూ కలిసి అభిలాష్ తల్లి స్వాతి కుటుంబాన్ని పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. అభిలాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ, మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఏ కష్టమొచ్చినా తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాటలకే పరిమితం కాకుండా తమ వంతు బాధ్యతగా రూ.28 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించడంతో పాటు మానసికంగా అండగా నిలిచిన స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

కొత్తగా మంజూరైన చేయూత పింఛన్లకు మంజూరు పత్రాల పంపిణీ

మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమం. హాజరుకావాలని కమిషనర్ శశిధర్ సూచన

కోహీర్, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకంలో భాగంగా కోహీర్ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 16వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు కోహీర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లోని నూతన పింఛన్ లబ్ధిదారులకు సమాచారం అందించి కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని కోరారు. కొత్తగా పింఛన్లు మంజూరైన ప్రతి ఒక్కరూ నిర్దిష్ట సమయానికి మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.అలాగే పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే చేయూత పింఛన్ల పథకం ప్రధాన ఉద్దేశమని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ శశిధర్ కోరారు.

కొత్తూరు (డి)లో వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

రెండో రోజు ప్రత్యేక పూజలు, యంత్ర ప్రతిష్ఠ.. విగ్రహ ప్రతిష్ఠతో భక్తుల ఆధ్యాత్మిక సందడి

కోహీర్, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని కొత్తూరు (డి) గ్రామంలో నిర్వహిస్తున్న ఆదిత్యాది నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రెండో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 7:02 గంటల నుంచి గణపతి పూజ, మండపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉదయం 9:58 గంటలకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా చేపట్టారు. అనంతరం నిత్యాన్నదానం, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఈ నెల 16వ తేదీ సోమవారం కూడా ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు 60 వ రోజుకు చేరిక



ఆల్వాల్ నవంబర్ 15 : వుదయం

తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 60 వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించాలని దీక్షా శిబిరం వేదికగా నాయకులు డిమాండ్ చేశారు. *ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన విధివిధానాలను వెంటనే ఖరారు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.*ఈరోజు రిలే నిరాహార దీక్షలో బాల్ రెడ్డి, బి. పరమేశ్వర్, జనార్దన్ రావు కూర్చున్నారు ఈ కార్యక్రమంలో పాసుల ముత్యాలు, దయాకర్, ఉదయ్, డోలి సుధీర్,అనిల్ రాజు రామయ్య తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమంలో

పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ .. నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే



బొల్లారం కంటోన్మెంట్ 15 వుదయం

బొల్లారం పరిధిలోని గంగాపుత్ర సంఘం సమీపంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద శ్రీ సాయి అన్నదాన సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల కోసం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు అయ్యప్ప స్వాముల మధ్య భిక్ష స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తిశ్రద్ధలతో స్వాములకు అన్నప్రసాదం అందిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తి భావంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు పేర్కొన్నారు. సమాజంలో సేవాభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ సాయి అన్నదాన సేవా సమితి సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు అభినందనలు తెలియజేశారు.


మల్లాపూర్ లో అక్రమ మట్టి దందాపై రైతులు, యువకుల మెరుపుదాడి



మిడ్జిల్, నవంబర్ 15, వుదయం

మల్లాపూర్ గ్రామ శివారులోని కెఎల్ఐ (కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్) కాల్వ నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లు, ఒక జేసీబీని గ్రామస్తులు మూకుమ్మడిగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని మిడ్జిల్ పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వాహనాలు ప్రస్తుతం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ లోనే ఉన్నాయి. అయితే, వాహనాలను నామమాత్రపు జరిమానాలతో వదిలేయాలంటూ పోలీసులపై కొందరు నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తుల దోపిడీని అరికట్టాలని, అక్రమ మట్టి తరలింపుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లాపూర్ రైతులు, యువకులు డిమాండ్ చేస్తున్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



వుదయం మనూర్ నవంబర్ 15

సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముంగి ఫంక్షన్ పనికిరాలో నిర్వహించిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మనూర్ మండలం అతీ మ్యాల సర్పంచ్ కొంగలి విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు రుద్రారం గ్రామపంచాయతీకి చెందిన సుధాకర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుక ముంగి ఫంక్షన్ హాల్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు జీవితంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వినోద్ పటేల్, విద్యాసాగర్ రెడ్డి, సర్పంచ్, కౌన్సిలర్ బాణాపురం రాజు ముదిరాజ్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



గ్రేటర్ హైదరాబాద్



సబ్బండ వర్గాల సంస్కృతికి ప్రతీక పటాన్చెరు

- భిన్న సంస్కృతులు.. విభిన్న సంప్రదాయాలు.. భక్తి పారవశ్యంలో ఛట్ పూజా వేడుకలు
- అన్ని వర్గాల ప్రజలను గౌరవించడం తెలంగాణ ప్రజల గొప్ప సంస్కారం
- పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తర భారతీయుల సంక్షేమం.. అభివృద్ధికి.. ప్రత్యేక కృషి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సాకి చెరువు వేదికగా అంగరంగ వైభవంగా ఛట్ పూజా ఉత్సవాలు ప్రారంభం

- **మైత్రి మైదానంలో ప్రత్యేక ఆకర్షణగా భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే, గాయని కావ్య సంగీత విభావరి**
- **జై ఛట్టి మయ్య నినాదాలతో మార్మోగిన మైత్రి మైదానం.. వేలాదిగా తరలివచ్చిన ఉత్తర భారతీయులు**

పటాన్చెరు నవంబర్ 15 వుదయం,



సబ్బండ వర్గాల సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా.. భిన్న భాషలు, విభిన్న ప్రాంతాలు, వైవిధ్యమైన ఆచార వ్యవహారాలకు సముచిత గౌరవం కల్పించే సామరస్యానికి ప్రతీకగా పటాన్చెరు నియోజకవర్గం నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదరించడం, వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం తెలంగాణ ప్రజల గొప్ప సంస్కారమని పేర్కొన్నారు.

ఉత్తర భారతీయులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా మహోత్సవాలను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు వేదికగా ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా వేడుకలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు మైత్రి మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంగీత విభావరి, జాగరణ కార్యక్రమాలు భక్తులను, ఉత్తర భారతీయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాకి చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈ వేడుకలకు ప్రముఖ భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే, ప్రముఖ గాయని కావ్య ముఖ్య ఆకర్షణగా నిలిచారు. తమ మధురమైన గాత్రంతో ఆలపించిన పాటలు, సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. వేలాదిగా తరలివచ్చిన ఉత్తర భారతీయులు సంగీత విభావరిని ఆస్వాదిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. జై ఛట్టి మయ్య, ఛట్ మయ్య కీ జై అంటూ చేసిన నినాదాలతో మైత్రి మైదానం మార్మోగిపోయింది. పండుగ వాతావరణం నెలకొనడంతో పరిసర ప్రాంతాలన్నీ సందడిగా మారాయి.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు..

ఉపాధి, వ్యాపార, ఉద్యోగ అవకాశాల కోసం ఉత్తర భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పటాన్చెరు ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని, స్థానిక ప్రజలతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు.

పటాన్చెరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని, ఇక్కడ నివసిస్తున్న ప్రతి ఒక్కరినీ తమ కుటుంబ సభ్యులుగానే భావిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతం, భాష, మతం, కులం అనే భేదాలు లేకుండా అందరికీ సమాన గౌరవం, సముచిత ప్రాధాన్యత కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. ఉత్తర భారతీయుల సంక్షేమం, అభివృద్ధి, వారి అవసరాల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఛట్ పూజ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రకృతి ఆరాధనకు, సూర్యభగవానుడిపై భక్తికి, కుటుంబ క్షేమం, ఆరోగ్యం, సుఖసంతోషాల ఆకాంక్షకు ప్రతీకగా నిలిచే గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఇటువంటి పవిత్ర ఆచారాలను భావితరాలకు పరిచయం చేయడంతోపాటు, ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలను స్వేచ్ఛగా జరుపుకునేలా ప్రోత్సహించడం సమాజంలోని ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని పండుగలను, అన్ని వర్గాల ఆచార వ్యవహారాలను సముచితంగా గౌరవిస్తూ సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉత్తర భారతీయులు ఎంతో భక్తితో నిర్వహించుకునే ఛట్ పూజా వేడుకలకు అవసరమైన సహకారం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.



గత 20 సంవత్సరాలుగా.. పటాన్చెరు వేదికగా ఛట్ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

R.V. DIGITAL SOLUTIONS Pvt. Ltd
RICA MINOLTA Authorised Distributor
TONER FREE
Colour Copiers • B/W Digital Copiers
Sales & Service • Rentals
Consumables • Spares
1-390/B/1, Sri Nilayam, Opp. Fever Hospital, Nallakunta, Hyderabad
+91 73311 82569, 98493 03489, Email: rvkm2016@gmail.c

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT::AT:L.B.NAGAR
O.S.No. 225 OF 2026
Between :
1.Mallikarjun Musthapur & 2 Others
...Plaintiffs
AND
1.The Tahsildar Abdullapurmet Mandal, Ranga Reddy District & Another
...Defendants
SUMMONS
To,
All Concern
Please take notice that the above named Plaintiffs have filed the above case against the Defendants herein seeking the relief of Declaration of Legal Heirs of deceased Smt. B.Bindu @ Bhagyalakshmi, Priya Bakki @ Bakki Priya @ M.Bindu @ Priya died on 03-05-2026, for the following suit schedule properties A to J and posted the matter on 07-12-2026 for your appearance. Hence, all concern are hereby summoned to appear before the above said Hon'ble court on 07-12-2026 at 10.30A.M either in person or through your advocate, failing which, the matter will be heard ex-parte.

SUIT SCHEDULE OF PROPERTY- A
All that part and parcel of open land bearing (North-Western) side of open land, in Sy.No.469, admeasuring an area of 533.33Sq.Yards or its equivalent to 445.91Sq.Mtrs, or Ac.0.04.4gts (out of Ac.1-02gts) situated at Taramathipet Village, Hayathnagar Revenue Mandal, under Taramathipet Grampanchayat, under registration Sub-District, S.R.O Pedda Amberpet, bounded by. North : 30'-0 Wide Road. South: Land belongs to Vendee (i.e., B.Bindu@ Bhagyalaxmi). East : Land belongs to Vendee (i.e., B.Bindu@ Bhagyalaxmi). West : Land belongs to Sri.G.Yadagiri.

SUIT SCHEDULE OF PROPERTY- B
All that part and parcel of open land bearing Nos.B-4 & B-5, admeasuring 393 Sq.Yards or its equivalent to 328.54Sq.Mtrs, in Sy.Nos.256/AA, 262/E & 263/E situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Taramathipet Grampanchayat within the S.R.O Sub-District, Pedda Amberpet, Ranga Reddy District, State of Telangana bounded by. North : Plot No.B-1. South: 25 ft. Wide Road. East : Plot No.B-6. West : 60 ft. Wide Road.

SUIT SCHEDULE OF PROPERTY- C
All that part and parcel of open land bearing Plot No.148, admeasuring 200Sq.Yards or its equivalent to 167.23 Sq.Mtrs, in Sy.Nos.459, 460 & 461 situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Taramathipet Grampanchayat, within the registration District, Sub-District, S.R.O Pedda Amberpet, State of Telangana bounded by. North : Plot No.97. South: 25 ft. Wide Road. East : Plot No.149. West : Plot No.147.

SUIT SCHEDULE OF PROPERTY- D
All that part and parcel of open land bearing Plot No.87, admeasuring 250 Yards or its equivalent to 209Sq.Mtrs, in Sy.Nos.419, 422 & 423 situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District under Taramathipet Grampanchayat, within the registration District, Ranga Reddy and Sub-District, S.R.O Pedda Amberpet, State of Telangana bounded by. North : Plot No.88. (50 ft). South: Plot No.86. (50 ft). East : Plot No.68. (45 ft). West : 25 ft. Wide Road.

SUIT SCHEDULE OF PROPERTY- E
All that part and parcel of open land bearing Plot Nos.96 & 97, admeasuring 220.4 Sq.Yards and 200 Sq.Yards respectively, Total admeasuring 420.04 Sq.Yards or its equivalent to 351.49Sq.Mtrs, in Sy.Nos.459, 460 & 461, situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Taramathipet Grampanchayat, within the registration District and Sub-District, S.R.O Pedda Amberpet, State of Telangana bounded by. North : 25 ft. Wide Road. South: Plot Nos.148 & 149. East : Neighbours Land. West : Plot No.98.


SUIT SCHEDULE OF PROPERTY- F
All that piece and parcel of the open land bearing Plot No.B-1, admeasuring 304Sq.Yards or its equivalent to 254.14 Sq.Mtrs, in Sy.No.256/AA, 262/E & 263/E situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Taramathipet Grampanchayat, within the registration Sub-District, Pedda Amberpet, bounded by. North : 33 ft. Wide Road. South: Plot Nos.B-4 and B-5. East : Plot No.B-2. West : 60 ft. Wide Road.

SUIT SCHEDULE OF PROPERTY- G
All that the open Plot bearing No.97 (Residential Zone) in Sy.No.509, admeasuring an extent of 200Sq.Yards or equivalent to 167.2 Sq.Mtrs, situated at "PAVANAPUTRA KUTEER" Raigir Village, Bhongir Mandal, Nalgonda District registration Sub-District, Bhongir, Regn. District, Nalgonda, G.P.Vadaigudem, M.P.P.Bhongir, Z.P.P.Nalgonda, bounded by. North : Plot No.98. South: Plot No.96 East : 30' Wide Road. West : Plot No.90.

SUIT SCHEDULE OF PROPERTY- H
All that the Property House bearing Premises No.3-3-488, admeasuring 70Sq.Yards or 58.Sq.Mtrs, situated at Qutbiguda, Hyderabad, bounded by. North : House of Sri Naryan. South: C.C.Road. East : House No.3-3-487 of Sri Sattiaiah. West : House No.3-3-489 of Smt.Gajjelaxmi Devi.

SUIT SCHEDULE OF PROPERTY- I
Al l that part and parcel of Agriculture Land Ac.0-20gts, in Sy.No.469/EE/AA/AA, situated at Taramathipet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, bounded by. North : Road. South: Lekkala Amarender Reddy & Arva Prabhakar Reddy. East : Metla Jaganmohan. West : Lekkala Amarender Reddy. SUIT SCHEDULE OF PROPERTY- J The Agriculture Wet patta land bearing Survey.No.246/2, measuring 08 Acres 30 Guntas L.R.Rs.23-70 Ps (Phota Kharab 33gts Cultivated Land 07 Acres 37 Guntas) in Khata No.442, situated in Tengali Village Limits, Taluka Kalgi, District Kalaburagi, bounded by. North : Hanadi (Road). South: Land Sy.No.245. East : Land Sy.No.246/3. West : Land Sy.No.246/1.

// BY ORDER OF THE COURT //
Sd/-
NARSIMHA DUDALA
Advocate
Plot No.29 (S/P) H.No.3-61/6 Road No.3, Sunrise Colony Kuntloor(V) Abdullapurmet (M) Ranga Reddy Dist-501 505.
Mobile No.9848626900
Email.dudalanarsimha18@gmail.com



ప్రగతినగర్ లో ఘనంగా
కోటి దీపోత్సవ వేడుకలు


బాచుపల్లి, నవంబర్ 15,(వుదయం ప్రతినిధి),

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ 276 డివిజన్ ప్రగతి నగర్ బతుకమ్మ ఘాట్ దగ్గర పంతులు కృష్ణమాచార్య, విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస కోటి దీపోత్సవ వేడుకలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం హరి హరులకు ప్రీతికరమైన మాసం అని దైవారాధనతో భక్తి, ఏకగ్రత పెరుగుతుందని, దీపాల వెలుగుతో వాతావరణంలో చలి తగ్గి వేడిమి పెరిగి ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ప్రగతినగర్ శ్రీ అభయఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ సుధీర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివరెడ్డి, సీనియర్ నాయకులు రాములు నాయక్, ఆవుల ఎల్లయ్య, తోట బిక్షపతి, నరసింహారెడ్డి స్వామి, ప్రదీప్ కృష్ణ, శ్రీనివాస్, కురుమూర్తి, మల్లారెడ్డి, అభిషేక్, మహేష్, రమేష్, క్రాంతి రామరాజు, మహిళ నాయకులు నర్మద, లలిత రెడ్డి, అంజలి పటేల్, కృష్ణమంజరి, తదితరులు పాల్గొన్నారు.

కోకాపేట్‌లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- **సత్యనారాయణ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.. భారీ సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు**
- **అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కోకాపేట్ ప్రాంతం.. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**
- **గురుస్వాములు, కన్యాస్వాములు, కత్తిస్వాముల సమక్షంలో ఆధ్యాత్మిక వైభవంగా పూజా కార్యక్రమం**

గండిపేట్, నవంబర్ 15 (వుదయం):



కోకాపేట్‌లో అయ్యప్ప స్వామి భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. కార్తీక మాసం సందర్భంగా కోకాపేట్‌లో సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నగరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో కోకాపేట్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది .ఈ మహా పడిపూజలో చిన్న గురుస్వామి నరసింహారెడ్డి, రామచంద్ర గురుస్వామి, హరి శంకర్ గురుస్వామి, మైపాల్ రెడ్డి గురుస్వామితో పాటు కోకాపేట్ సన్నిధానం స్వాములు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే బుగ్గయ్య యాదవ్, ప్రశాంతి యాదవ్ తదితరులు హాజరై స్వామివారి ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. గురుస్వాములు, కన్యాస్వాములు, కత్తిస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పూజా కార్యక్రమం మరింత వైభవంగా సాగింది.అయ్యప్ప భజనలు, భక్తి గీతాలు, నామస్మరణలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. అయ్యప్ప స్వామి పవిత్ర పద్దెనిమిది మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. కులమతాలకు అతీతంగా భక్తులంతా ఒకచోట చేరి ఐక్యత, భక్తి, సేవాభావాన్ని చాటుకున్నారు. సత్యనారాయణ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నిర్వహించిన ఈ మహా పడిపూజ కార్యక్రమం విజయవంతమైంది. స్వామివారి కృపతో ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని భక్తులు ప్రార్థించారు.స్వామియే శరణం అయ్యప్ప!

భక్తి.. సేవ.. సమాజహితం!

- **-300 కిలోల పంచదారతో శ్రీ ఉమామహేశ్వర స్వామికి మహాభిషేకం**
- **-పీర్జాదిగూడ డివిజన్‌లో ఆదివారం భక్తుల సహకారంతో వైభవంగా అభిషేకం**
- **-వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు పంచదార వితరణ..**
- **-సేవాభావానికి ప్రతీకగా నిలిచిన కార్యక్రమం**

మేడిపల్లి వుదయం ప్రతినిధి
నవంబర్ 15:



భక్తి పరిమళాలు వెదజల్లుతూ.. సేవాభావానికి ప్రతీకగా ఆదివారం పీర్జాదిగూడ డివిజన్‌లోని శంకర్ నగర్ లో శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ప్రత్యేక అభిషేక కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. భక్తుల అపూర్వ సహకారంతో స్వామివారికి సుమారు 300 కిలోల పంచదారతో విశేష అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల సహకారంతో సుమారు 300 కిలోల పంచదారతో అభిషేకం నిర్వహించడంతో పాటు, పంచదారను వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు అందించాలని సంకల్పించారు.అభిషేకంతో పాటు.. ఆపన్నులకు అండగా!ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని సామాజిక సేవతో అనుసంధానిస్తూ వృద్ధాశ్రమాలకు, అనాథాశ్రమాలకు పంచదార వితరణ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా పూర్తి చేశారు. భగవంతుడిపై భక్తిని చాటుకుంటూనే సమాజంలోని నిరుపేదలు, అభాగ్యులకు అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తుల సహకారమే విజయానికి బాట!ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క భక్తుడికి, దాతలకు, శ్రేయోభిలాషులకు నిర్వాహకులు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రతి ఒక్కరి సహకారంతోనే అభిషేకం, వితరణ కార్యక్రమాలు సంపూర్ణమయ్యాయని పేర్కొన్నారు.భక్తి మార్గంలో ఆధ్యాత్మికత.. సేవా మార్గంలో మానవత్వం.. ఈ రెండింటి సమ్మేళనంగా పీర్జాదిగూడ డివిజన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.

హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

(రంగారెడ్డి జిల్లా కొత్తూరు)

ప్రకృతి మాతను,సూర్య భగవానుడిని ఆరాధించే అత్యంత పవిత్రమైన జాతీయ పండుగ 'చత్ పండుగని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఛట్ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..సూర్యారాధనకు ప్రతీకగా నిలిచే ఈ మహాపర్వం ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రధాని ఆకాంక్షించారు.ముఖ్యంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన కోట్లాది మంది భక్తులు ఈ పండుగను అత్యంత భక్తిభావంతో జరుపుకుంటారని ఆయన అన్నారు.నదులు,జలాశయాల వద్ద ప్రత్యేక ఘాట్‌లను ముస్తాబు చేసి, సూర్యోదయం,సూర్యాస్తమయ వేళల్లో అర్ఘ్య ప్రధానం చేసేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మాదారం నర్సిములు గౌడ్,సోఫ్లూ నాయక్, జె. శ్రీనివాస్ గౌడ్,నాయకులు సిటీ కేబుల్ వెంకటేష్,శివ చారి,జంగగళ్ల అనిల్,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మాదారం నర్సిములు గౌడ్,సోఫ్లూ నాయక్, జె. శ్రీనివాస్ గౌడ్,నాయకులు సిటీ కేబుల్ వెంకటేష్,శివ చారి,జంగగళ్ల అనిల్,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం.. ప్రాణదానంతో సమానం
– రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఆల్వాల్ నవంబర్ 15: వుదయం

సమాజ సేవలో భాగంగా రక్తదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు అన్నారు.

ఈరోజు మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని తుర్కపల్లి మైత్రి ఎన్‌క్లేవ్ కాలనీలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిర కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా రక్తదాన శిబిర నిర్వాహకులను, రక్తదానం చేసిన దాతలను ఎమ్మెల్యే గారు అభినందించారు. రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా ఇలాంటి రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సాయికుమార్, శివకుమార్, నిర్వాహకులు రంజిత్ రావు, సుధీర్ రెడ్డి, సీతారాం రెడ్డి, శివకుమార్, సాగర్, శ్రావణ్ రెడ్డి, రమేష్, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్స్ సేవా కార్యక్రమాలు అభినందనీయం – ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఆల్వాల్ నవంబర్ 15: వుదయం

ఈరోజు కార్ఖానాలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో నిర్వహించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ సమాజ సేవలో అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. దేవాలయాల నుంచి విద్యాసంస్థల వరకు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజ అభ్యున్నతికి తమ వంతు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సేవా భావంతో ముందుకు సాగుతున్న వాసవి క్లబ్ సభ్యులను, వైశ్య సంఘ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్, సెక్రటరీ మంచి కంటి జోత్స్న, నాగేశ్వరరావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సభ్యులు, వైశ్య కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



PUBLIC NOTICE INVITING OBJECTIONS IN RESPECT OF PROPOSED PURCHASE OF IMMOVABLE PROPERTY

Notice is hereby given to the general public and all concerned that my Client, is intending to purchase the property more fully described in the Schedule hereunder from the following persons: 1. Sri Dr. N Karthik Krishna, S/o. Dr. N.A. Krishna, aged about 46 years, Occ: Doctor, R/o. 101, TAS Residency, Hill Colony, Vanasthalipuram, Hyderabad – 500070. 2. Smt. Rohini Shashank Basangar, W/o. Dr. Shashank A. Basangar, D/o. Dr. N.A. Krishna, aged about 48 years, Occ: Service, R/o. 2/1, Bhanu Cooperative Housing Society, Pokhana, Road No. 1, Khopat, Thane West, Maharashtra – 400610. The above vendors claim ownership over the Schedule Property, wherein Vendor No. 1 claims to have acquired 70% undivided share and Vendor No. 2 claims to have acquired 30% undivided share, respectively, from their father, Dr. N.A. Krishna, S/o. Late N. Anjaiah, by virtue of a Registered Gift Deed bearing Document No. 2784/2026, dated 24-04-2026, registered at the Office of the Sub-Registrar, Malkajgiri. The vendors have entered into an Agreement of Sale dated 30-10-2026 with my client, agreeing to sell the entire Schedule Property for valuable sale consideration. Therefore, any person, institution, bank, financial institution or other entity having any right, title, interest, claim, share, charge, lien, mortgage, lease, tenancy, encumbrance or any other objection whatsoever in respect of the Schedule Property, or any part thereof, is hereby called upon to intimate the same in writing, along with supporting documentary evidence, to the undersigned within 15 (Fifteen) days from the date of publication of this notice. Any such objection or claim shall be communicated within the aforesaid period to the undersigned at the address mentioned below, failing which the proposed purchaser shall proceed further with the proposed transaction on the basis of the documents and particulars made available to it, without prejudice to any rights or remedies available under law. All persons concerned are hereby requested to take notice accordingly. SCHEDULE OF PROPERTY All that the Commercial Premises bearing Municipal No. 4-159 (Old No. 2-64), PTIN No. 1170102069, comprising Ground Floor plus Four Upper Floors (G+4), consisting of a total built-up area of 9,555 Sq. Ft., constructed on Plot No. 6, admeasuring 465.22 Sq. Yards or 425.21 Sq. Meters, situated in Survey No. 909, at Maruthi Nagar, Malkajgiri, within the limits of Greater Hyderabad Municipal Corporation, Malkajgiri Circle and Mandal, Medchal-Malkajgiri District, Telangana State, and bounded by: BOUNDARIES: NORTH : H. No. 4-144 (Old No. 2-72) on Plot No. 5. SOUTH : 20'-0" Wide Road. EAST : H. No. 4-160 on Plot No. 3. WEST : H. No. 4-158 on Plot No. 8.

Sd/-
G. Srikanth
Advocate
Flat No. 109, Dayakamal Towers Kakaguda, Karkhana Secunderabad. 500015
Ph: 9848009868

విలువల విలాపం

అడుక్కి తిన్నా ఫరవాలేదు..
బంధువుల వద్ద అప్పు
తీసుకోవద్దు
ఆకలి ఒక రోజే
బాధిస్తుంది..
అవమానం
జీవితాంతం
వెంటాడుతుంది
సూదికి బెజ్జం
ఉందని..
జల్లెడ పగలబడి
నవ్విందట
ఎవరి బొక్కలు
వారికి తెలియవు
మన వీపు మనకు
కనబడదు !
మనుషులు కడు
విచిత్రం
శత్రువులు ఎలా
అవుతారో
తెలుసా..
నువ్వు
అన్యాయం
చేసావని కాదు
వారి
అన్యాయాన్ని
నువ్వు
ప్రశ్నించాలని !
ఏడ్చినా, నవ్వినా
కన్నీళ్లే వస్తాయి
నవ్వించినోళ్లు
కొంత కాలమే
గుర్తుంటారు
ఏడిపించినోళ్లు
జీవితాంతం
గుర్తుంటారు
సుఖం కన్న బాధ
పడిన క్షణాలే
గుర్తుంటాయి !
టీలో ఈగ పడితే
తేనీటిని
పారబోస్తాం
నెయ్యిలో పడితే
తీసి
వాడుకుంటాం
ఎందుకో తెలుసా
మిత్రమా ..
టీ చవక, కాని
నెయ్యి
ఖరీదెక్కువ
నేటి నరులు
కూడా అంతే
కదా
నైతిక విలువల
కన్న లాభాలే
మిన్న
విలువలు విలపిస్తే
అవినీతి
నవ్వుతోంది !
ప్రశాంతతకు
పాటించాల్సిన
సూత్రాలు..
నిర్లక్ష్యం చేసే
వారి దరికి
చేరవద్దు
పట్టించుకోని
వారిని
పలకరించవద్దు
ప్రేమ లేని చోట
ఎదురు
చూడవద్దు
నిందించే వారితో
వాదించవద్దు
మర్యాద లేని
చోట
మాట్లాడవద్దు



మధుసూదన్ రెడ్డి
9949700037

కాలం మింగేస్తున్న కథలు.. కనుమరుగవుతున్న పల్లె పదం!

అమ్మమ్మ కథల్లో జీవిత సత్యాలు.. తాతయ్య మాటల్లో తర తరాల జ్ఞానం!
ఒకప్పుడు ఇంటింటా కథల సందడి..నేడు తెరల వెలుగులో మూగబోతున్న బాల్యం!

పొడుపుకథలు, సామెతలు, జానపద గేయాలు, పల్లె పద్యాలు.. తెలుగు సంస్కృతికి జీవనాడులు!
తరాలు మారుతున్నాయి.. కథలు మరుగున పడుతున్నాయి.. మన మౌఖిక సాహిత్యాన్ని కాపాడేదెవరు?
ఒకప్పుడు పల్లెల్లో సాయంత్రం అంటే ఒక అందమైన ప్రపంచం ఆవిష్కృతమయ్యేది. పొలాల నుంచి తిరిగొచ్చిన రైతులు, పశువులను ఇంటికి తోలుకొచ్చిన పిల్లలు, వాకిళ్లలో ముగ్గులు వేసిన మహిళలు, ఇంటి అరుగులపై కూర్చున్న పెద్దలు.. అందరి మధ్య మాటల సందడి వినిపించేది. చీకటి పడగానే ఇంటి ముందు మంచాలు వేసుకొని పిల్లలంతా అమ్మమ్మ చుట్టూ చేరేవారు. తాతయ్య కథ మొదలుపెడితే నిద్రను కూడా మరిచిపోయేవారు. రాజులు, రాణులు, రాక్షసులు, దేవతలు, పక్షులు, జంతువులు, తెలివైన రైతులు, మంచివాళ్లు, చెడ్డవాళ్లు.. ఇలా కథల్లో ఒక ప్రపంచమే కనిపించేది. ఆ కథల్లో వినోదంతోపాటు నీతి ఉండేది. ఊహాశక్తితోపాటు జీవిత సత్యాలు ఉండేవి. అక్షరాలు తెలియని పెద్దలు కూడా అద్భుతమైన కథకులుగా నిలిచేవారు. పుస్తకాలు లేకుండానే తరతరాలకు జ్ఞానాన్ని అందించేవారు. అదే మన పల్లె జానపద సాహిత్యం. అదే తెలుగు మౌఖిక సాహిత్య సంపద.

అమ్మమ్మ కథే తొలి పాఠశాల

పిల్లలకు తొలి గురువు తల్లి అయితే, కథల ప్రపంచానికి తొలి పరిచయం అమ్మమ్మ, నానమ్మల ద్వారానే జరిగేది. పాఠశాలల్లో పుస్తకాలు నేర్పే విద్యకు ముందే ఇంటి పెద్దలు కథల ద్వారా జీవితాన్ని పరిచయం చేసేవారు. మంచి చేయడం, ఇతరులకు సహాయం చేయడం, అబద్ధం చెప్పకపోవడం, కష్టపడి పనిచేయడం, తెలివిగా ఆలోచించడం వంటి విలువలను కథల రూపంలో చెప్పేవారు.ఒక కథలో తెలివైన కాకి కనిపించేది. మరో కథలో అమాయకమైన జింక ఉండేది. ఇంకో కథలో రైతు కష్టానికి ప్రతిఫలం లభించేది. కథ చివర్లో చెప్పే నీతి పిల్లల మనసుల్లో నిలిచిపోయేది. అందుకే జానపద కథలు కేవలం కాలక్షేపం కాదు. అవి సమాజం నిర్మించుకున్న అనుభవాల పాఠశాలలు.

పొడుపుకథల్లో దాగిన ప్రజ్ఞ

తెలుగు జానపద సాహిత్యంలో పొడుపుకథలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్న ప్రశ్నలో పెద్ద ఆలోచనను దాచడం పొడుపుకథల ప్రత్యేకత. పిల్లల ఊహాశక్తిని, పరిశీలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఇవి ఉపయోగపడేవి.'చిన్నప్పుడు నాలుగు కాళ్లు, పెద్దయ్యాక రెండు కాళ్లు, ముసలితనంలో మూడు కాళ్లు — ఎవరు?' అనే ప్రసిద్ధ పొడుపుకథకు సమాధానం మనిషి. బాల్యంలో పాకడం, యవ్వనంలో నడవడం, వృద్ధాప్యంలో చేతికర్ర సాయంతో నడవడం అనే జీవిత దశలను ఈ ప్రశ్న సూచిస్తుంది.ఇలాంటి పొడుపుకథలు పిల్లల్లో ఆసక్తిని రేకెత్తించేవి. సమాధానం తెలుసుకోవాలనే తపనను పెంచేవి. ఒకప్పుడు కుటుంబ సభ్యులంతా కలిసి పొడుపుకథలు చెప్పుకునేవారు. ఇప్పుడు ఆ సంప్రదాయానికి ప్రత్యేక సమయం కేటాయించడం అరుదవుతోంది. సామెతల్లో సమాజ అనుభవం'విత్తిన విత్తనమే మొలుస్తుంది', 'అందని ద్రాక్ష పుల్లన', 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు' వంటి సామెతలు మన భాషలో అనుభవంతో ఏర్పడిన వ్యక్తీకరణలు. కొన్ని మాటల్లోనే ఒక పరిస్థితిని వివరించే శక్తి సామెతలకు ఉంది.వ్యవసాయం, కుటుంబం, వ్యాపారం, బంధుత్వం, ప్రకృతి, మానవ ప్రవర్తన..ఇలా ప్రతి అంశంపై తెలుగు సామెతలు ఉన్నాయి. అవి ప్రజల జీవనానుభవాలను ప్రతిబింబిస్తాయి. అయితే అన్ని పాత సామెతలూ నేటి సమానత్వ విలువలకు అనుగుణంగా ఉండవు. అందుకే వాటిని సాహిత్య సంపదగా పరిరక్షిస్తూనే విమర్శనాత్మకంగా అర్థం చేసుకోవాలి. పాటలోనే పల్లె జీవితం

తెలంగాణ పల్లెల్లో జానపద గేయాలకు విశిష్టమైన స్థానం ఉంది. పొలాల్లో పనిచేసే సమయంలో పాడే పాటలు, బతుకమ్మ పాటలు, బోనాల సందర్భాల్లో వినిపించే గేయాలు, పెళ్లి పాటలు, లాలిపాటలు, పండుగల పాటలు ప్రజల జీవితంతో మమేకమై ఉన్నాయి.బిడ్డను నిద్రపుచ్చే తల్లి గొంతులో లాలిపాట వినిపించేది. నాట్లు వేసే మహిళల గొంతుల్లో శ్రమను పంచుకునే గేయాలు వినిపించేవి. పండుగల సమయంలో మహిళలు సామూహంగా పాడే పాటల్లో సామూహిక జీవన సౌందర్యం ప్రతిఫలించేది.ఈ పాటలకు ప్రతి సందర్భంలోనూ ఒకే రచయిత ఉండేవారు కాదు. అనేక గేయాలు ప్రజల మధ్య పుట్టి, కాలక్రమంలో మార్పులు పొందుతూ తరతరాలకు చేరాయి. అందుకే



జానపద సాహిత్యం ప్రజల సమష్టి సృజనగా గుర్తింపు పొందింది. తెలంగాణ నేలపై కథల వైభవం

తెలంగాణ జానపద సంప్రదాయాల్లో ఒగ్గుకథ, బుర్రకథ, చిందు యక్షగానం, శారదకాండ్ర కథాగానం వంటి కళారూపాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. వీటిలో కథనం, గానం, వాద్యాలు, నటన, సంభాషణలు కలిసివుంటాయి.గ్రామాల్లో జాతరలు, పండుగలు, సామాజిక సందర్భాల్లో కళాకారులు ప్రదర్శనలు ఇచ్చేవారు.ఒగ్గుకథల్లో మల్లన్న వంటి దేవతా కథనాలు వినిపిస్తాయి. బుర్రకథలో కథకులు గానం, సంభాషణల ద్వారా ఇతివృత్తాన్ని ప్రజలకు చేరువ చేస్తారు. చిందు యక్షగానంలో నృత్యం, అభినయం, కథనం కలిసి ప్రత్యేక కళారూపాన్ని సృష్టిస్తాయి.ఈ కళలు కేవలం వినోద సాధనాలు కాదు. వాటిలో స్థానిక చరిత్ర, సామాజిక ఆలోచనలు, విశ్వాసాలు, భాషా వైవిధ్యం నిక్షిప్తమై ఉన్నాయి. వికారాబాద్ పల్లెల్లోనూ అపారమైన సంపదవికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ ప్రాంతాల్లోని గ్రామీణ జీవనంలో కూడా జానపద సంప్రదాయాలకు స్థానం ఉంది. పండుగలు, గ్రామదేవతల జాతరలు, పెళ్లిళ్లు, వ్యవసాయ పనులు, కుటుంబ వేడుకలు అనేక పాటలు, కథలు, ఆచారాలకు వేదికలుగా నిలుస్తాయి.ప్రత్యేకంగా పెద్దవారి నోట వినిపించే స్థానిక పదాలు, ప్రాంతీయ సామెతలు, కథలు, గ్రామాల పేర్ల వెనుక ఉన్న గాథలను సేకరించాల్సిన అవసరం ఉంది. ఒకే కథను వివిధ గ్రామాల్లో వేర్వేరు రీతుల్లో చెప్పే అవకాశం ఉంటుంది. ఆ వైవిధ్యమే జానపద సాహిత్య ప్రత్యేకత.జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, సాహిత్య సంస్థలు గ్రామాల వారీగా జానపద సంపదను నమోదు చేసే కార్యక్రమాలు చేపడితే భవిష్యత్తు తరాలకు విలువైన సాంస్కృతిక ఆధారాలు అందుతాయి. పుస్తకాల్లో లేని చరిత్ర పెద్దల జ్ఞాపకాల్లో ఉందిప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉంటుంది. ప్రతి చెరువుకు ఒక పేరు వెనుక కథ ఉంటుంది. ప్రతి పండుగకు ఒక సంప్రదాయం ఉంటుంది. కానీ ఈ వివరాలన్నీ పుస్తకాల్లో నమోదు కావు. కొన్ని తరతరాలుగా మౌఖికంగా ప్రచారంలో ఉంటాయి.గ్రామాల్లో వృద్ధుల సంఖ్య తగ్గుతున్నకొద్దీ వారి జ్ఞాపకాలతోపాటు ఎన్నో కథలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. అందుకే పెద్దల నుంచి కథలు, పాటలు, సామెతలు, స్థానిక పదాలు సేకరించడం ఒక సాంస్కృతిక బాధ్యత.అయితే మౌఖికంగా చెప్పే ప్రతి కథను చారిత్రక వాస్తవంగా భావించకూడదు.జానపద విశ్వాసాలను, చారిత్రక ఆధారాలను వేర్వేరుగా గుర్తించి నమోదు చేయాలి. అప్పుడే పరిశోధనకు విశ్వసనీయమైన సమాచారం అందుతుంది. సాంకేతికతే పరిరక్షణకు కొత్త మార్గంఒకప్పుడు కథలను తరతరాలకు అందించడానికి మనుషుల జ్ఞాపకశక్తే ఆధారం. ఇప్పుడు ఆడియో, వీడియో రికార్డింగ్, డిజిటల్ గ్రంథాలయాలు, ఆన్‌లైన్ వేదికల ద్వారా వాటిని భద్రపరచవచ్చు.ప్రతి గ్రామంలో పెద్దలు చెప్పే కథలను వారి అనుమతితో రికార్డు చేయవచ్చు. పాత తరతరాలకు అందించడానికి మనుషుల జ్ఞాపకశక్తే ఆధారం. ఇప్పుడు ఆడియో, వీడియో రికార్డింగ్, డిజిటల్ గ్రంథాలయాలు, ఆన్‌లైన్ వేదికల ద్వారా వాటిని భద్రపరచవచ్చు.ప్రతి గ్రామంలో పెద్దలు చెప్పే కథలను వారి అనుమతితో రికార్డు చేయవచ్చు. పాత జానపద గేయాలను స్థానిక కళాకారులతో పాడించి భద్రపరచవచ్చు. పొడుపుకథలు, సామెతలను పుస్తకాల రూపంలో ప్రచురించవచ్చు. పాఠశాలల్లో నెలకోసారి జానపద సాహిత్య కార్యక్రమం నిర్వహించవచ్చు.ముఖ్యంగా కథ చెప్పిన వ్యక్తి పేరు,గ్రామం,రికార్డు చేసిన తేదీ,కథకు సంబంధించిన స్థానిక సందర్భాన్ని నమోదు చేస్తే భవిష్యత్తు పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతుంది.కథలు కనుమరుగైతే సంస్కృతిలో ఒక భాగం కోల్పోయినట్లేభాష అనేది కేవలం అక్షరాల సమాహారం కాదు. ఒక జాతి జీవన విధానం, ఆలోచనలు, అనుభవాలు, విశ్వాసాలు, సంస్కృతికి ప్రతిబింబం. జానపద సాహిత్యం ఆ భాషకు జీవం పోసే ప్రజల గొంతుక.పాత కథలను పరిరక్షించడం అంటే గతంలోనే జీవించడం కాదు. గతం నుంచి విలువైన అనుభవాలను తీసుకొని భవిష్యత్తుకు అందించడం. పిల్లలకు ఆధునిక విజ్ఞానంతోపాటు తమ ప్రాంతపు కథలు, పాటలు, కళారూపాలు పరిచయం చేయడం అవసరం.ఒకప్పుడు అమ్మమ్మ చెప్పిన కథతో నిద్రపోయిన పిల్లవాడు ఇప్పుడు ప్రపంచంలోని కథలను తెరపై చూడగలుగుతున్నాడు. అది సాంకేతిక అభివృద్ధి. కానీ తన అమ్మమ్మ గొంతులో వినిపించిన కథను గుర్తుంచుకోవడం కూడా అంతే విలువైన అనుభూతి.
కథ చెప్పే గొంతు ఆగిపోయినా కథ ఆగిపోకూడదు. పాట పాడిన తరం వెళ్లిపోయినా పాట మరుగున పడకూడదు. పల్లె మారినా పల్లె సాహిత్యం బతకాలి. ఎందుకంటే జానపదాన్ని కాపాడుకోవడం అంటే మన మూలాలను కాపాడుకోవడమే!

సాహితీ పేజీ ప్రత్యేక కవిత

అమ్మమ్మా..ఓ కథ చెప్పవా!
అమ్మమ్మా..ఓ కథ చెప్పవా!
అందమైన పల్లెను మళ్లీ చూపవా!
వేపచెట్టు నీడలో వెన్నెల కురిసిన వేళ,
వాకిట్లో మంచంపై మనమంతా చేరిన వేళ,
రాజుల కథలతో రాజ్యాలు చూపించావు,
పక్షుల మాటలతో ప్రపంచాన్ని నేర్పించావు!
చందమామను చూపి చందమామ కథ చెప్పావు,
చిన్నారి మనసుల్లో చక్కని కలలు నింపావు!
నేడు చేతిలో ఫోను ఉంది,
కళ్లముందు ప్రపంచముంది,
కానీ నీ కథలోని ఆప్యాయత ఎక్కడుంది?
నీ మాటల్లోని మాధుర్యం ఎక్కడుంది?
అమ్మమ్మా..ఓ కథ చెప్పవా!
మరచిపోయిన బాల్యాన్ని మళ్లీ తెచ్చివ్వవా!
మన జానపద ముత్యాలు
పొడుపుకథ
పచ్చని ఇంట్లో ఎర్రని గది, నల్లని పిల్లలు — ఏమిటి?
జవాబు: పుచ్చకాయ
సామెత
'ఆలస్యం అమృతం విషం.'
అర్థం: సరైన సమయంలో చేయాల్సిన పనిని ఆలస్యం చేస్తే మంచి అవకాశం కూడా చేజారవచ్చు.



ఎం రవీందర్
7901503777

ఓ మనిషి కష్టాలను దాటి గెలుపు వైపు సాగిపో

ఓమనిషి కష్టాలు బాధల
నుండి పారిపోవద్దు ధైర్యంగా
ముందుకు సాగిపో"
"లేవండి మేల్కోనండి
గమ్యం చేరే వరకు
విశ్రమించకండి "
స్వామి వివేకానంద
జీవితం సమస్యల మయం
జీవితం పూల బాట కాదు
అడుగు అడుగున ముళ్ళు
గుచ్చుకుంటాయి
అవమానాలు అవహేనలు
తారాస పడతాయి
కష్టాల మేఘాలు
కమ్ముకున్నాయని
కన్నీటి వర్షంతో తడుస్తూ
ఆగిపోవద్దు
బాధల సుడి గుండం
నిన్ను చుట్టు ముట్టినా
భయపడి వెనుకడుగు
వేయకు
చీకటి ఎంత గాఢంగా ఉన్నా
ఉదయించే సూర్యున్ని అది
ఆపలేదు వెయ్యి సార్లు ఓడినా
వెనుదిరగని ఎడిసన్ లా
వెలుగునింపే ప్రయత్నం ఆపకు
అవమానాల అగ్నిలో కాలి
బూడిద నుండి లేచిన ఫీనిక్స్
పక్షిలా నీఆత్మవిశ్వాసాన్ని
మళ్ళీ నిర్మించుకో
సుత్తి దెబ్బలకు ఓర్వ లేక రాయి
పారిపోతే
అది అందమైన శిల్పంగా
మరగలదా?
కొలిమిలో కాలడానికి బంగారం
భయపడితే
ఆది మెరిసే ఆభరణంగా
నిలువగలదా?
ఓటమి అనేది ముగింపు కాదు
ఆది నీ గెలుపుకు తొలి మెట్టు
మాత్రమే
గాయాలే నిన్ను కఠినంగా
మారుస్తాయి అనుభవాలే నీకు
ఆయుధలౌతాయి
గుండె నిండా ధైర్యాన్ని నింపుకో
ఆత్మవిశ్వాసంతో అడుగు
ముందుకేయి
ఎదురిదే నావకే తీరం
దక్కుతుంది
పోరాడే మనిషికే విజయం
వరిస్తుంది కష్టపడ్డవాడికే
సుఖాలు సిద్ధిస్తాయి
కష్టాలు మనల్ని నాశనం
చేయడానికి రావు
మనలోని దాగి ఉన్న శక్తిని
వెలికి తీయడానికి వస్తాయి
సృజనాత్మకతను వెలికి
తీస్తాయి
ఓ మనిషి కష్టాలను
ఇష్టాలుగా మలుచుకో
లక్ష్య సాధనకు నిరంతరం
సాగిపో పట్టుదల ప్రగతియే
నీ కార్యాచరణ కావాలి.



నేదునూరి కనకయ్య
9440245771



జాతీయం-అంతర్జాతీయం



సుప్రీంకోర్టులో కీలక అఫిడవిట్



మిలన్ ఏదితిఓన్ న్యూస్ డెస్క్

ఢిల్లీలో విశేష గహన పునరీక్షణ (SIR) సమయంలో ఓటర్ల జాబితాలో పేర్లు తప్పిపోవడంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు కీలక హామీ ఇచ్చింది. అర్హత కలిగిన ఏ ఓటరు కూడా తుది ఓటర్ల జాబితా నుండి బయట ఉండరని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చబడని వారికి తమ పేరు చేర్చుకోవడానికి మరో అవకాశం ఇవ్వబడుతుంది. పేరు మళ్లీ చేర్చినప్పుడు ఓటరుకు అతని పాత ఈపీఐసీ, అంటే ఓటరు ఐడీ నంబరే కేటాయించబడుతుంది. 17 నవంబర్‌న సుప్రీంకోర్టులో జరగనున్న విచారణకు ముందు ఎన్నికల సంఘం అనుబంధ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ అఫిడవిట్ రాహుల్ గాంధీతో పాటు ఇతర పిటిషనర్లు ఎస్ఐఆర్‌లో ఆరోపించిన అక్రమాలు, అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై దాఖలైన పిటిషన్ల నేపథ్యంలో వచ్చింది. ముసాయిదా జాబితాలో పేర్లు లేని ఓటర్ల బూత్‌వారీ జాబితా మళ్లీ ప్రదర్శించబడుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ జాబితాలో పేర్లు తప్పిపోవడానికి గల కారణాలు కూడా పేర్కొనబడతాయి. దీనివల్ల సంబంధిత ఓటర్లు తమ స్థితిని అర్థం చేసుకుని అవసరమైన ప్రక్రియను పూర్తి చేయగలరు. ఇలాంటి ఓటర్లు ముందుగా సమర్పించిన ఎన్యుమరేషన్ ఫారాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ERO) నిబంధనల ప్రకారం ప్రాసెస్ చేస్తారు. పరిశీలన తర్వాత పేరు తిరిగి చేర్చబడితే, సంబంధిత వ్యక్తికి పాత ఈపీఐసీ నంబరే ఇవ్వబడుతుంది. SIR ప్రక్రియలో ఇప్పటికే ఫారం6 సమర్పించిన వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం నింపాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. వారి దరఖాస్తులపై 3 నవంబర్ 2026న జారీ చేసిన వివరణ ప్రకారం చర్య తీసుకోబడుతుంది. పాత ఓటర్ల జాబితాలో పేరు ఉన్నప్పటికీ, SIR సమయంలో పేరు చేర్చుకోవడానికి ఫారం6 నింపిన వ్యక్తులపై కేవలం ఆ కారణంతో ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోబడవని ఆయోగం తెలిపింది. అయితే ఈ ఉపశమనం వ్యక్తి మరెక్కడా ఓటరుగా నమోదై ఉండకపోతే, దరఖాస్తు సరైనదిగా తేలితేనే వర్తిస్తుంది. రాష్ట్రంలోనే చిరునామా మారిన ఓటర్లకు కూడా ఇదే రకమైన ఉపశమనం ఉంటుందని ఎన్నికల సంఘం పేర్కొంది. స్థలం మారకుండా పేరు జాబితా నుండి తప్పిపోయిన ఓటర్లు ఆలస్యానికి కారణం స్పష్టంగా తెలియజేస్తూ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఫారాన్ని స్వయంగా, కుటుంబ సభ్యుని ద్వారా లేదా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చు. ఒకే రాష్ట్రంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు ఫారం8 అవసరం ఉండదు. వారు చిరునామా రుజువు, సంక్షిప్త వివరణతో కొత్త ప్రాంత సంబంధిత అధికారి వద్ద దరఖాస్తు చేయవచ్చు. ఐటీ డివిజన్ పర్యవేక్షణపై కూడా ఎన్నికల సంఘం అఫిడవిట్‌లో వివరణ ఇచ్చింది. ఎన్నికల సంఘం ప్రకారం, కొత్త ఉప ఎన్నికల కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు.

నోయెల్ టాటా ఆందోళన: లిస్టింగ్ టాటా విధానాన్ని మార్చవచ్చు

టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా, టాటా సన్స్ ప్రతిపాదిత పబ్లిక్ లిస్టింగ్పై ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్టి లీడర్షిప్ సమ్మిట్ 2026లో ఆయన మాట్లాడుతూ, 30,000-40,000 మంది షేర్హోల్డర్లు ఉంటే లాభాలు దాతృత్వంపై ఆధిపత్యం చెలాయించవచ్చని అన్నారు. ఈ వ్యాఖ్యలు టాటా ట్రస్ట్స్ , టాటా సన్స్ బోర్డు మధ్య యాజమాన్య నిర్మాణంపై కొనసాగుతున్న విభేదాల మధ్య వచ్చాయి

టాటా ట్రస్ట్స్ అధ్యక్షుడు నోయెల్ టాటా, టాటా సన్స్ ప్రతిపాదిత పబ్లిక్ లిస్టింగ్పై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లిస్టింగ్ వల్ల గ్రూప్ సంప్రదాయ 'టాటా విధానం'లో మార్పు రావచ్చని ఆయన అన్నారు. నోయెల్ టాటా ప్రకారం, విస్తృత షేర్హోల్డర్ బేస్ చివరికి దాతృత్వం కంటే లాభాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చు. టాటా ట్రస్ట్స్, టాటా సన్స్ బోర్డు మధ్య యాజమాన్య నిర్మాణంపై కొనసాగుతున్న విభేదాల మధ్య ఈ వ్యాఖ్యలు వచ్చాయి. హెచ్టి లీడర్షిప్ సమ్మిట్ 2026లో మాట్లాడుతూ, 30,000 40,000 మంది షేర్హోల్డర్లు ఉంటే లాభాలు దాతృత్వంపై ఆధిపత్యం చెలాయించవచ్చని ఆయన చెప్పారు. టాటా ట్రస్ట్స్ నియంత్రణ సంస్థలు, ఇతర వాటాదారులతో కలిసి పరిష్కారం కనుగొంటుందని ఆయన నొక్కిచెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సెప్టెంబర్ 2026లో టాటా సన్స్ను ప్రధాన పెట్టుబడి కంపెనీగా రిజిస్ట్రేషన్ వదులుకునే దరఖాస్తును తిరస్కరించింది. దీని తర్వాత టాటా సన్స్ బోర్డు లిస్టింగ్ దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. బోర్డు చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్కు ఐదేళ్ల కొత్త పదవీకాలాన్ని కూడా ఇచ్చింది. ఈ రెండు నిర్ణయాలను నోయెల్ టాటా వ్యతిరేకించారు. టాటా ట్రస్ట్స్ టాటా సన్స్లో సుమారు 66 శాతం వాటాను నియంత్రిస్తుంది మరియు పబ్లిక్ లిస్టింగ్ను వ్యతిరేకిస్తుంది. మరోవైపు, 18.37 శాతం వాటా ఉన్న షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ విలువను వెల్లడించడానికి లిస్టింగ్ను సమర్థిస్తోంది. ఈ వివాదం టాటా సన్స్ యాజమాన్య నిర్మాణం, నాయకత్వంపై ముదిరింది. ఆర్బీఐ తప్పనిసరి లిస్టింగ్ నుంచి తప్పించుకునే ప్రయత్నాన్ని విఫలం చేసింది. సెప్టెంబర్ 17 నాటి బోర్డు సమావేశంలో టాటా సన్స్ ఆర్బీఐ నిబంధనల ప్రకారం లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయించింది. అదే సమావేశంలో ఎన్. చంద్రశేఖరన్ను ఐదేళ్లకు మళ్లీ చైర్మన్గా నియమించారు. నోయెల్ టాటా ఈ నిర్ణయాలను వ్యతిరేకించగా, ట్రస్ట్స్ చంద్రశేఖరన్ పునర్నియామకం చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తింది. బోర్డు ఆయన పునర్నియామకాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించింది. నోయెల్ టాటా ఆందోళన ఏమిటంటే, పబ్లిక్ లిస్టింగ్ వల్ల 'టాటా విధానం' మారిపోతుంది. అధిక షేర్హోల్డర్లు ఉంటే లాభాలు దాతృత్వాన్ని మించిపోతాయని ఆయన నమ్ముతున్నారు. గ్రూప్



తత్వశాస్త్రంలో నిరంతరత ఉండాలని ఆయన నొక్కిచెప్పారు. నోయెల్ టాటా మాట్లాడుతూ, యజమాని చనిపోడు, కొనలేరు, పదవీ విరమణ చేయలేరని అన్నారు. ఆయన గ్రూప్ లక్ష్యాలను ప్రశ్నించలేదు, కానీ ప్రాజెక్టుల అమలులో క్రమశిక్షణ లోపంపై ఆందోళన వ్యక్తం చేశారు. సెమికండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీల వంటి ఉద్భవిస్తున్న రంగాల్లో టాటా పాత్రను కూడా ఆయన వివరించారు. లిస్టింగ్కు అనుకూలంగా ట్రస్ట్స్ ఉపాధ్యక్షుడు వేణు శ్రీనివాసన్, ఇతర ట్రస్టీలు నిలుస్తున్నారు. ఎక్కువ పారదర్శకత, బలమైన కంపెనీ నిర్వహణ, స్పష్టమైన యాజమాన్య నిర్మాణం కోసం వారు మద్దతు ఇస్తున్నారు. లిస్టింగ్ వల్ల హోల్డింగ్ కంపెనీ ప్రజా, నియంత్రణ పరిశీలన పరిధిలోకి వస్తుందని వారు వాదిస్తున్నారు. దీంతో నిర్ణయ ప్రక్రియ సంస్థాగతమవుతుందని, వారసత్వ అనిశ్చితి తగ్గుతుందని చెబుతున్నారు. వేణు శ్రీనివాసన్ నోవో నార్డిస్క్, హెర్షే వంటి కంపెనీల ఉదాహరణలు ఇచ్చారు. ఈ కంపెనీలు ధార్మిక ట్రస్టుల ఆధ్వర్యంలో ఉన్నా బహిరంగంగా వ్యాపారం చేస్తున్నాయి. టీసీఎస్, టాటా స్టీల్ వంటి లిస్టెడ్ టాటా కంపెనీలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ కంపెనీలు జాతి నిర్మాణ కార్యక్రమాల్లో పాత్ర పోషించాయని ఆయన తెలిపారు.

పోస్టుమార్టం నివేదిక గొంతు గాయాలను హత్యగా నిర్ధారించిందని స్పష్టం



పత్నిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడనే ఆరోపణలపై భర్తకు కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. సప్తమ అదనపు సెషన్స్ న్యాయాధీశురాలు సిద్ధి మిశ్రా ఈ తీర్పు ఇచ్చారు. దోషిగా తేలిన వ్యక్తి ఫూల్ సింగ్ రజక్ ఉర్ఫ్ భగత్. మృతురాలు మందాకిని మరణం 2021 జూలై 18 రాత్రి జరిగింది. భర్త ఫూల్ సింగ్ మాత్రం ఆమె ఫాంసీ వేసుకుందని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తర్వాత ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యుడు మృతిచెందినట్లు ప్రకటించారు. పోస్టుమార్టం నివేదికలో గొంతు ఎముక విరిగినట్లు తేలింది. మెడ కండరాల్లో లోపల గాయాలు, నీలిమచ్చలు కనిపించాయి. ఫాంసీ వల్ల ఆత్మహత్య అయ్యే అవకాశాన్ని వైద్యుడు తోసిపుచ్చారు. ఇంట్లోనే జరిగిన ఈ ఘటనలో భర్త కూడా ఉన్నాడని కోర్టు గమనించింది. వైద్య ఆధారాలు అతని కథనానికి విరుద్ధంగా ఉన్నాయి. ఈ ఆధారాలను కలిపి కోర్టు హత్యగా నిర్ధారించింది. మందాకిని తల్లి గీత, తండ్రి నాథూరాం, సోదరుడు దేవేంద్ర కోర్టులో పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలాలను సమర్థించలేదు. అయినప్పటికీ వైద్య ఆధారాలు, పరిస్థితులు నేరాన్ని రుజువు చేశాయని కోర్టు తేల్చింది. ఈ తీర్పుతో భర్తకు శిక్ష ఖరారైంది. ఆధారాలను నాశనం చేసినందుకు రెండేళ్ల సశ్రమ కారాగార శిక్ష కూడా విధించారు. రెండు శిక్షలు కలిసి అమలవుతాయి. ప్రతి నేరానికి వెయ్యి రూపాయల జరిమానా కూడా విధించారు. పిల్లల సముచిత పరిహారం కోసం తీర్పును జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థకు పంపాలని ఆదేశించారు. ఈ కేసులో ప్రభుత్వ న్యాయవాది మిని శర్మ వాదనలు వినిపించారు. దంపతులకు రెండు సంతానం ఉన్నారు.

ముంబై ఉగ్రదాడికి సూచనలు ఇచ్చిన ఒకరు మహారాష్ట్రకు చెందినవారు

ముంబై పై జరిగిన ఉగ్రదాడి నగర చరిత్రలో ఎప్పటికి మానని గాయం. ఆ రోజు పది మంది ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబైలోకి ప్రవేశించారు. వారు నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నారు. కసబ్‌ను ప్రాణాలతో పట్టుకోవడంలో ముంబై పోలీసులు విజయం సాధించారు. మిగతా తొమ్మిది మంది ఉగ్రవాదులను హతమార్చారు. ఈ దాడిలో విజయ్ సాలస్కర్, అశోక్ కామ్టే, హేమంత్ కర్కరే వంటి పోలీస్ అధికారులు, మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, హవల్దార్ తుకారాం ఓంబాలే అమరులయ్యారు. దాడి జరుగుతున్న సమయంలో ఉగ్రవాదులకు పాకిస్తాన్‌లో కూర్చున్న హ్యాండ్లర్లు సూచనలు ఇస్తూ ఉన్నారు. ఐదుగురు హ్యాండ్లర్లలో ఒకరు భారతీయుడని ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేసిన ఉజ్వల్ నికమ్ సంచలన విషయం వెల్లడించారు. కసబ్‌కు ఉరిశిక్ష ఖాయమని తనకు ముందే తెలుసని ఆయన చెప్పారు. ఒక చిన్న అమ్మాయితో సహా అనేక మంది ప్రత్యక్ష సాక్షులు కసబ్‌ను గుర్తించారని తెలిపారు. వారు కోర్టులో సాక్ష్యం కూడా ఇచ్చారని వివరించారు. అందుకే ఉరిశిక్ష పడుతుందన్న నమ్మకం తనకు ఉండేదని ఆయన అన్నారు. కరాచీ నుంచి ముంబైకి వచ్చిన ఉగ్రవాదుల విషయంలో తాను ఎఫ్బీఐ నిపుణులను కోర్టుకు పిలిపించానని నికమ్ తెలిపారు. కరాచీలో టెలిఫోన్ ద్వారా నలుగురు నుంచి ఐదుగురు వ్యక్తులు హ్యాండ్లర్లుగా ఉన్నారని ఆయన చెప్పారు. వారు ఉగ్రవాదులతో మాట్లాడుతూ సూచనలు ఇచ్చేవారని వివరించారు. దాడి చేసినవారు టీవీ ఛానెళ్ల ప్రతినిధులతో కూడా మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. ఒకరు జర్నలిస్ట్ అంజనా ఓం కశ్యప్‌కు కూడా ఫోన్ చేశారని తెలిపారు. ఉగ్రవాదులకు సూచనలు ఇచ్చిన ఐదుగురు హ్యాండ్లర్లలో ఒకరు మహారాష్ట్రకు చెందినవారని నికమ్ వెల్లడించారు. దాడి చేసిన ఉగ్రవాదులు పంజాబీ ముస్లింలని ఆయన చెప్పారు. వారు బలూచిస్తాన్ లేదా పెషావర్ ప్రాంతాలకు చెందినవారు కాదని వివరించారు. వారి హిందీ బాగా లేదని, కరాచీ నుంచి హిందీలో ఇలా మాట్లాడండి, అలా మాట్లాడండి అని చెప్పేవారని తెలిపారు. ఆ చెప్పే వ్యక్తి స్పష్టమైన హిందీలో మాట్లాడేవాడని ఆయన అన్నారు. కరాచీలోని కంట్రోల్ రూమ్‌లో ఉన్న హ్యాండ్లర్లలో నలుగురు పంజాబీ మిళిత హిందీలో మాట్లాడారని నికమ్ చెప్పారు. మరొక హ్యాండ్లర్ హిందీలో మాట్లాడేవాడని తెలిపారు. ఆ హిందీ మాట్లాడిన హ్యాండ్లర్ భారతీయుడని, మహారాష్ట్రకు చెందినవాడని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని బోల్ భిడు పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నికమ్ చెప్పారు. ఆ వ్యక్తి ఎవరో తర్వాత సరైన సమయంలో చెబుతానని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు దాని గురించి మరేమీ అడగవద్దని కూడా కోరారు. కసబ్ ఉరిశిక్ష విషయంలో సాక్షుల వాంగ్మూలాలు కీలకంగా మారాయని నికమ్ వివరించారు. కోర్టులో నమోదైన ఆధారాలు ఉరిశిక్షకు బలాన్ని ఇచ్చాయని ఆయన అన్నారు. దాడి వివరాలు, హ్యాండ్లర్ల సంభాషణలు కూడా దర్యాప్తులో ముఖ్యమైనవని తెలిపారు. ముంబై దాడి బాధితుల కుటుంబాలు ఇప్పటికీ తమ నష్టాన్ని మర్చిపోలేకపోతున్నాయని వార్తలు పేర్కొంటున్నాయి. నగరం ఆ రోజు ఎదుర్కొన్న భయాన్ని ఈ ఘటనలు మళ్లీ గుర్తు చేస్తున్నాయి. నికమ్ చేసిన ఈ వెల్లడింపులు దాడి వెనుక ఉన్న బాహ్య సంబంధాలపై కొత్త చర్చకు దారితీశాయి. పాకిస్తాన్ నుంచి సూచనలు అందాయన్న అంశం ఇప్పటికే దర్యాప్తులో ప్రధానంగా ఉంది. హ్యాండ్లర్ల గుర్తింపు, వారి పాత్రపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని వార్తలు సూచిస్తున్నాయి. ఈ అంశాలు ముంబై దాడి కేసులో ఇంకా ముగియని అధ్యాయంగానే కొనసాగుతున్నాయి.



ఈ విషయంలో అధికారిక స్పందనలు ఏమిటన్నది ఇంకా స్పష్టంగా లేదు. ముంబై దాడి ఘటనలో పోలీసులు చూపిన ధైర్యం ఇప్పటికీ చర్చనీయాంశంగా ఉంది. అమరులైన అధికారుల త్యాగం నగరానికి గుర్తుగా నిలుస్తోంది. ఉగ్రవాదుల సూత్రధారులు ఎవరన్నది పూర్తిగా వెలుగులోకి రావాల్సి ఉందని నికమ్ అభిప్రాయపడ్డారు. ఈ దాడి చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలిచిపోయిందని కథనాలు పేర్కొంటున్నాయి. ఈ వివరాలు భవిష్యత్ భద్రతా చర్యలకు కూడా పాఠంగా మారాయని భావిస్తున్నారు. నికమ్ వ్యాఖ్యలు ఈ కేసు దర్యాప్తులోని కొత్త కోణాలను స్పష్టం చేస్తున్నాయి. ఉగ్రవాదుల వెనుక ఉన్న నెట్‌వర్క్ గురించి మరింత సమాచారం అవసరమని వార్తలు సూచిస్తున్నాయి. బాధిత కుటుంబాలు న్యాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయని కథనాలు చెబుతున్నాయి. ఈ కేసులోని మిగిలిన అంశాలు భవిష్యత్తులో మరిన్ని వివరాలతో వెలుగులోకి రావచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉంది.

కాంగోలో 11,000 ఎబోలా కేసులు



కాంగోలో ఎబోలా వ్యాప్తి ఆరు నెలలు గడిచినా అదుపులోకి రాలేదు, నియంత్రణ ప్రయత్నాలు తడబడుతున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 11,000కు పైగా కేసులు నమోదయ్యాయి, వారిలో దాదాపు సగం మంది మరణించారు. ఇది కాంగోలో నమోదైన 17 వ్యాప్తులలో అత్యంత ప్రాణాంతకమైనది. 2014 నుంచి 2016 మధ్య పశ్చిమ ఆఫ్రికాలో ప్రాణాలు తీసిన వ్యాప్తి మరణాల సంఖ్యను ఇది దాటే దిశగా సాగుతోంది. కాంటాక్ట్ ట్రేసింగ్, ఐసోలేషన్ వంటి ప్రాథమిక నియంత్రణ చర్యలు ఇంకా సరిపోవడం లేదు. దీంతో వ్యాప్తిని అడ్డుకునే అధికారుల సామర్థ్యంపై సందేహాలు పెరుగుతున్నాయి. వచ్చే ఏడాది కాలంలో దీన్ని అదుపులోకి తెచ్చే అవకాశం చాలా తక్కువని నిపుణులు అంటున్నారు. మే మధ్యలో వ్యాప్తిని ప్రకటించే నాటికే 43 మరణాలు నమోదై ఉన్నాయి. అంటే వైరస్ చాలా కాలం గుర్తింపు లేకుండా వ్యాపించి ఉండవచ్చని ఇది సూచిస్తోంది. ప్రస్తుతం దేశంలోని 26 ప్రావిన్సుల్లో ఎనిమిదింటికి ఈ వ్యాధి విస్తరించింది. సహాయ సంస్థలు దీని వేగాన్ని అడవి మంటలతో పోల్చాయి. కొత్త హాట్‌స్పాట్లు నిరంతరం పుట్టుకొస్తూ, ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న ఆరోగ్య వ్యవస్థపై భారం మరింత పెంచుతున్నాయి. ఆఫ్రికా వ్యాధుల నియంత్రణ, నివారణ కేంద్రం ప్రకారం కొత్త కేసుల్లో 80 శాతం ఆరోగ్య నిధూ వెలుపల గుర్తించబడుతున్నాయి. అంటే చాలా ఇన్ఫెక్షన్లను అధికారులు ట్రాక్ చేయలేకపోతున్నారు. మరణాల్లో మూడో వంతు ఇళ్లలో లేదా సమాజంలోని ఇతర ప్రాంతాల్లో సంభవిస్తున్నాయి. అక్కడ ఖననాలు, ఇతర ప్రక్రియలు ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణ లేకుండానే జరుగుతుండటంతో వ్యాప్తి ప్రమాదం పెరుగుతోంది. బకాయి వేతనాల కోసం ఆరోగ్య కార్యకర్తలు పదే పదే సమ్మెకు దిగారు. దీంతో నిర్ధారిత ఇన్ఫెక్షన్ ఉన్న రోగులు కొన్నిసార్లు చికిత్స లేకుండా మిగిలిపోయారు. పిల్లలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. ముఖ్యంగా పోషకాహార లోపం వంటి ముందస్తు సమస్యలున్న పిల్లలు ప్రమాదంలో ఉన్నారని నిపుణులు చెబుతున్నారు. యునిసెఫ్ ప్రకారం నవంబర్ 4 వరకు నమోదైన మరణాల్లో 35 శాతం పిల్లలవే. ఐదేళ్లలోపు పిల్లలు మొత్తం మరణాల్లో 21 శాతం ఉన్నారు. ఆ వయస్సు వర్గంలో వ్యాధి సోకిన పిల్లల్లో దాదాపు 72 శాతం మంది మరణించారు. వ్యాప్తి ప్రధానంగా తూర్పు కాంగోలోని ఇటూరీ, నార్త్ కివూ ప్రాంతాల్లో కేంద్రీకృతమైంది. అక్కడ ప్రజలు ఎపిడెమిక్‌తో పాటు సాయుధ ఘర్షణలనూ ఎదుర్కొంటున్నారు. ఆరోగ్య కార్యకర్తలపై దాడులు జరిగాయి, వాటిలో కొన్ని ప్రాణాంతకమయ్యాయి. నైజీరియా, కెన్యా, ఉగాండాలలో కేసులు నిర్ధారణ కావడంతో ఇది ఆఫ్రికాలో విస్తృతంగా నమోదైన ఎబోలా వ్యాప్తిగా మారింది.

పీయూష్ గోయల్ ఈజిప్టులో వ్యూహాత్మక భాగస్వామ్యంపై దృష్టి

కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ నవంబర్ 14, 2026న ఈజిప్టు రాజధాని కైరోకు చేరుకున్నారు. భారత్-ఈజిప్టు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత లోతుగా చేయడం ఈ అధికారిక పర్యటన లక్ష్యం. రెండు దేశాల మధ్య పారిశ్రామిక, వాణిజ్య సహకారానికి కొత్త అవకాశాలను అన్వేషించడం కూడా ఈ పర్యటనలో భాగమే. భారత్, ఈజిప్టు మధ్య చారిత్రక, నాగరికత, ప్రజల మధ్య సంబంధాలపై ఆధారపడిన దీర్ఘకాల అనుబంధం ఉంది. ఈ సంబంధం సంవత్సరాలుగా రాజకీయ, ఆర్థిక, భద్రత, సాంస్కృతిక సహకారాన్ని కలిగిన బహుముఖ భాగస్వామ్యంగా ఎదిగింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ద్వైపాక్షిక సంబంధాలు కొత్త ఊపును పొందాయి. ఆర్థిక రంగంతో సహా సహకారాన్ని పెంచాలన్న ఉమ్మడి నిబద్ధతతో వాటిని వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచారు. పర్యటన ప్రారంభంలో పీయూష్ గోయల్ కైరోలోని హీలియోపోలిస్ యుద్ధ స్మశానవాటికలో భారత సైనికులకు నివాళులర్పించారు. వారి త్యాగానికి, దేశానికి అందించిన సేవకు గౌరవం తెలిపారు. ఆ స్మశానవాటికలో ఖననం చేయబడిన లేదా స్మరించబడిన 4,000 మంది సైనికుల్లో 3,727 మంది భారత సైనికులు. వారిలో దాదాపు 2,000 మంది మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. సుమారు 1,700 మంది రెండవ ప్రపంచ యుద్ధంలో మరణించారు. ఈ వివరాలు భారత్-ఈజిప్టు చారిత్రక అనుబంధాన్ని గుర్తు చేస్తున్నాయి. ఈ నివాళి కార్యక్రమం పర్యటనలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. మంత్రి పీయూష్ గోయల్ ఈజిప్టులోని ఇండియన్ కమ్యూనిటీ అసోసియేషన్ నిర్వహించిన భారతీయ సమాజ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సమావేశంలో భారత ప్రవాసులతో మాట్లాడి, రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను బలపరచడంలో వారి పాత్రను



ఆయన గుర్తించారు. ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు $6.5 బిలియన్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది భాగస్వామ్యానికి ఆరంభం మాత్రమేనని ఆయన అన్నారు. భారతీయ సమాజాన్ని రెండు దేశాల మధ్య జీవన వారధిగా ఆయన అభివర్ణించారు. ఈజిప్టులో పనిచేస్తున్న సుమారు 70 భారతీయ కంపెనీల పాత్రను ఆయన ప్రస్తావించారు. ఈజిప్టులో పనిచేస్తున్న ఈ కంపెనీలు $5 బిలియన్లకు మించిన పెట్టుబడులు పెట్టాయని మంత్రి తెలిపారు. ఈ కంపెనీలు అక్కడి ప్రజలకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తున్నాయని ఆయన వివరించారు. భారతీయ సమాజం వాణిజ్య మార్పిడి, వృత్తిపరమైన సహకారం, విస్తృత ద్వైపాక్షిక సంబంధాలకు ముఖ్యమైన వారధిగా కొనసాగుతోందని ఈ పర్యటన నొక్కి చెబుతోంది. ఈ పర్యటనలో భారత్-ఈజిప్టు ఉమ్మడి వాణిజ్య కమిటీ ఏడవ సెషన్ జరగనుంది. భారత్-ఈజిప్టు జాయింట్ బిజినెస్ కౌన్సిల్ సమావేశం, భారత్-ఈజిప్టు బిజినెస్ ఫోరమ్ కూడా ఈ పర్యటనలో ఉంటాయి. ఏడవ ఉమ్మడి వాణిజ్య కమిటీ సెషన్‌ను పీయూష్ గోయల్, ఈజిప్టు పెట్టుబడి, విదేశీ వాణిజ్య మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫరీద్ సలేహ్ సహ-అధ్యక్షత వహిస్తారు. ఈ సెషన్ నవంబర్ 15, 2026న కైరోలో జరగనుంది. ఈ పర్యటనలో ఈజిప్టు సీనియర్ మంత్రులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరుగుతాయి. ప్రముఖ వ్యాపార ప్రతినిధులతో చర్చలు, ఆఫ్రికన్ ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ బ్యాంక్ (అఫ్రెక్సిమ్‌బ్యాంక్), ఈజిప్టు జూనియర్ బిజినెస్‌మెన్ అసోసియేషన్, ఈజిప్ట్-ఇండియా స్టార్టప్స్ ఫోరమ్‌తో సమావేశాలు కూడా షెడ్యూల్‌లో ఉన్నాయి. ఈ చర్చలు ద్వైపాక్షిక ఆర్థిక సహకారాన్ని సమీక్షించడానికి, వాణిజ్య, పెట్టుబడి అంశాలను పరిష్కరించడానికి వేదికలుగా ఉంటాయని అంచనా. కొత్త వ్యాపార భాగస్వామ్య మార్గాలను గుర్తించడం కూడా లక్ష్యమని మంత్రిత్వ శాఖ సూచిస్తోంది. ఈ చర్చలు వాణిజ్యం, పెట్టుబడి, పారిశ్రామిక సహకారం, ఆవిష్కరణ సంబంధాలకు కొత్త ఊపునిస్తాయని భావిస్తున్నారు. పీయూష్ గోయల్ ఈ పర్యటనను ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అవకాశంగా చూస్తున్నారు. భారతీయ సమాజంతో జరిగిన సమావేశంలో ఆయన ప్రవాసుల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈజిప్టులో భారతీయులు ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో చూపుతున్న సహకారాన్ని ఆయన అభినందించారు. సైనికుల త్యాగాన్ని గుర్తు చేసుకోవడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ మూడు అంశాలు భారత్-ఈజిప్టు సంబంధాల విస్తృత స్వభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పర్యటనలోని తదుపరి చర్చలు ఈ సంబంధాలకు ఏ దిశ ఇవ్వాలో నిర్ణయించే వేదికలుగా నిలవనున్నాయి.

ఉమ్మడి వాణిజ్య కమిటీ, వ్యాపార ఫోరంలో భారత్–ఈజిప్టు భాగస్వామ్యం



కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ 15 నుండి 16 నవంబర్ 2026 వరకు ఈజిప్టులో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటన భారత్-ఈజిప్టు దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని మరింత బలపరచడం లక్ష్యంగా ఉంది. ప్రధానంగా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం మరియు పారిశ్రామిక సహకారాన్ని పెంచడంపై దృష్టి ఉంటుంది. వ్యాపార సంస్థల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయడం కూడా ఎజెండాలో ఉంది. భారత్ మరియు ఈజిప్టు మధ్య చారిత్రక, నాగరిక మరియు ప్రజల మధ్య సంబంధాలు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయి. ఈ సంబంధాలు రాజకీయ, ఆర్థిక, భద్రతా మరియు సాంస్కృతిక సహకారాన్ని కలిగి ఉన్న బహుముఖ భాగస్వామ్యంగా అభివృద్ధి చెందాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ సంబంధాలు కొత్త ఊపును పొందాయి. ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచారు. ఈ పర్యటనలో ఏడవ భారత్-ఈజిప్టు ఉమ్మడి వాణిజ్య కమిటీ సమావేశం జరగనుంది. దీంతో పాటు భారత్-ఈజిప్టు ఉమ్మడి వ్యాపార మండ

వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు



నూతన ఎసిబి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎసిబి డీఎస్పీ వై రమేష్

ఖమ్మం వుదయం బ్యూరో
నవంబర్ 15

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ కార్యాలయం ఖమ్మంలోని విడోస్ కాలనీ నుండి పాత మున్సిపాలిటీ ఆఫీసులోకి నూతన కార్యాలయాన్ని ఆదివారం ఏసిబి డిఎస్పీ వై.రమేష్ ఆదివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీబీ పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అనేక అవగాహన ప్రభుత్వ కార్యాలయంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు అందించాలని ఆయన సూచించారు.వివరాలు గోప్యంగా ఉస్తామని అవినీతి అక్రమాల అరికట్టడంలో ప్రజలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


జీవితంలో సరైన దారి చూపించేవి పుస్తకాలే

- **పసునూరి రాజేంద్రప్రసాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ)**

మహబూబాబాద్ జిల్లా నవంబర్ 15
వుదయం జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ,59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్ర ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.
ఈ సందర్భంగా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్పర్ధయ వర్ధతే విద్య, అని చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకాన్ని మాత్రం కొనుక్కోవాలనే మహానుభావుల మాటలను గుర్తు చేస్తూన్నారు, జీవితంలో సరైన దారి చూపించే పుస్తకాలు మాత్రమే అని అన్నారు. ప్రసార మాధ్యమాలు





వేగవంతంగా సమాచారాన్ని క్షణకాలంలో అంది స్తున్నప్పటికీ, మానవుని మేధో వికాసానికి పుస్తకమే పునాది అని అంటూ, చిన్నతనం నుంచి పిల్లలలోపుస్తక పఠనం అలవాటు పెంపొందిస్తే వారు కేవలం పరీక్షలో మార్కులు సాధించే విద్యార్థులుగా కాకుండా ప్రశ్నించే, ఆలోచించే, సృజనాత్మకంగా స్పందించే పౌరులుగా ఎదుగుతారు అని అంటూ పుస్తక పఠన సంస్కృతి పెరిగితేనే విజ్ఞాన సమాజ నిర్మితమవుతుంది, విజ్ఞాన సమాజమే దేశాభివృద్ధికి నిజమైన పునాది కాబట్టి ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉంది, మంచి వ్యక్తిత్వం ,మంచి సమాజం పుస్తకాల ద్వారానే ఏర్పడుతుందని అన్నారు. కావున పుస్తక పఠనానికి గ్రంథాలయాలే పునాదులు అని అన్నారు,ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు జి. వి జేందర్,రుద్రారపు వీరేందర్, సిబ్బంది బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ గ్రంథాలయ పాఠకులు హరిలాల్, ఆర్ సి. విజ్ఞాన్, అనూప్ సూరజ్, మౌనిక ,కవిత, సరిత పుస్తక ప్రియులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాలో 3,29,974 కుటుంబాలకు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా భరోసా కల్పించేలా కార్యాచరణ : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 15:
వుదయం ప్రతినిధి

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.
కుటుంబానికి ఆధారంగా నిలిచే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (ఐకేజేబీపీ)' ను ప్రవేశపెడుతోంది. కుటుంబ పెద్దను కోల్పోయిన విషాద సమయంలో ఆ కుటుంబం జీవనోపాధి కోసం ఇతరులపై ఆధారపడకుండా నిలదొక్కుకునేందుకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించే ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీమా పొందే వ్యక్తి తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.రూ.5 లక్షలను నామినీలకు ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే విషయాన్ని కూడా కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు.అర్హులను గుర్తించేందుకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోనున్నారు.
పథకం ప్రారంభానికి ముందు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు నవంబర్ 14 నుంచి 18 వరకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు చాటింపు, దండోరా ద్వారా ప్రతి ఇంటికి వివరాలు చేరవేయనున్నారు.నవంబర్ 19న పథకం



ప్రారంభమైన అనంతరం గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో, మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు.నమోదు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. దరఖాస్తు నమోదు పూర్తయిన తర్వాత వివరాలను కుటుంబ సభ్యులకు చదివి వినిపించి, వారి అంగీకారంతోనే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పథకాన్ని సూర్యాపేట జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని 23 మండలాల పరిధిలో 486 గ్రామ పంచాయతీల ద్వారా 2,41,188 కుటుంబాలకు, 5 మున్సిపాలిటీల పరిధిలో 141 వార్డుల ద్వారా 88,746 కుటుంబాలకు, మొత్తం 627 గ్రామ పంచాయతీలు, వార్డుల పరిధిలో 3,29,974 కుటుంబాలకు అవగాహన కల్పించేలా కార్యాచరణ రూపొందించారు.
ఈ పథకం అమలులో ప్రతి అర్హ కుటుంబానికి సమాచారం చేరడం ముఖ్యమని, ఆధార్ లోని పుట్టిన తేదీ ఆధారంగా వయస్సు నిర్ధారించాలని, బీమా వివరాలు, నామినీల పేర్లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించిన కలెక్టర్ సత్య శారద.

- **పర్వతగిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు.**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

వరంగల్ జిల్లా వుదయం
ప్రతినిధి నవంబర్ 15.

భగవాన్ బిర్సా ముండా ఆశయాలు, ఆయన సాగించిన పోరాటం, త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భగవాన్ బిర్సా ముండా చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. గిరిజనుల అభ్యున్నతి, విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న



విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధనా విధానం, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర మౌలిక వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుమ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో రెడ్ క్రాస్ చైర్మన్ బేతి అశోక్ బాబు భేటీ



- **జిల్లాలో రెడ్ క్రాస్‌కు భూమి, నిధులు కేటాయించాలని విజ్ఞప్తి**
- **స్థానిక ప్రజాప్రతినిధులను రక్తదాన శిబిరాల్లో భాగస్వాములను చేయాలని కోరిన వైనం**
- **కొత్తవాడ, శాంపేట చేనేత కార్మికులను ఆదుకోవాలని వినతి**

వరంగల్ సిటీ, నవంబర్ 15
(వుదయం ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్లాను వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బేతి అశోక్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, వరంగల్ చేనేత కళాఖండాలైన కార్పెట్, టవల్ మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.
అనంతరం జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు సంస్థకు అవసరమైన భూమిని, తగిన నిధులను కేటాయించాలని బేతి అశోక్ బాబు గవర్నర్‌ను కోరారు. రక్త నిధి (బ్లడ్ బ్యాంక్) బలోపేతం కోసం గ్రామాలు, మండలాల స్థాయిలో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఏడాదికి ఒకసారి రక్త సేకరణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని వివరించారు.
అలాగే, వరంగల్ హ్యాండ్లూమ్ రంగానికి ప్రసిద్ధి చెందిన కొత్తవాడ, శాంపేట ప్రాంతాల చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి జీవనోపాధిని కాపాడి, కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రెడ్ క్రాస్ సేవల విస్తరణతో పాటు స్థానిక చేనేత కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అశోక్ బాబు పేర్కొన్నారు.
ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ (ఐఏఎస్), రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, ఎస్ఎంసీ సభ్యులు నాడం శాంతి కుమార్, అభయ ఫౌండేషన్ ప్రతినిధి బాలచంద్ర, రెడ్ క్రాస్ యూత్ వింగ్ ప్రతినిధి బేతి సాయి తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ బిర్సా ముండా ఆశయాలే మనకు స్ఫూర్తి



- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **జనగామ కలెక్టరేట్‌లో ఘనంగా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు**
- **అన్యాయాన్ని ఎదిరించడం, సంస్కృతిని కాపాడుకోవడమే ఆయన అందించిన సందేశం**

జనగామ, నవంబర్ 15
(వుదయం ప్రతినిధి) :

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన దిగ్గజం భగవాన్ బిర్సా ముండా జీవితం మరియు పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఆదివారం జనగామ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2021 నుంచి బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ దినోత్సవం'గా నిర్వహిస్తోందని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణ కోసం బిర్సా ముండా చేసిన పోరాటాలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణలో కొమురం భీమ్ లాంటి యోధులు కూడా ఇదే స్ఫూర్తితో పోరాడారని గుర్తుచేశారు.
బిర్సా ముండా జీవితం నుండి ప్రతి ఒక్కరూ ముఖ్యంగా రెండు అంశాలను అలవర్చుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అన్యాయాన్ని సహించకపోవడం: ఎక్కడైనా అన్యాయం జరిగితే మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదురు నిలవడం. మన మూలాలు, ఆచార వ్యవహారాలను మరువకుండా భావితరాలకు అందించడం. గిరిజనుల భూముల పరిరక్షణ కోసం 1970 నాటి ఎల్‌టీఆర్ (ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్) చట్టం అమల్లో ఉందని, గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, బంజారా కమ్యూనిటీ చైర్మన్ డా. లక్ష్మీనారాయణ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి హసీనా బేగం, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క





- **మహిళా సంఘాలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

హనుమకొండ, నవంబర్ 15
(వుదయం జిల్లా ప్రతినిధి) :


మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా ఎదగాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో సూతన గ్రామపంచాయతీ కార్యాలయం, మహిళా సమాఖ్య (వీవో) భవనాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణిలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదరికం లేని సమాజాన్ని ఆవిష్కరించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తేనే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని తెలిపారు.
ప్రభుత్వం కల్పిస్తున్న ప్రధాన అవకాశాలు:
రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా ఉండగా, గత 3 సంవత్సరాల్లో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా సుమారు రూ. 70 వేల కోట్ల రుణాలు అందించామని, ఒక్కో సంఘానికి రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తూ ఆ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని వివరించారు.మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, బస్సులు కొనుగోలుకు సబ్సిడీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగించామన్నారు.కల్తీ లేని నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు' (అమ్మ చేతి వంట) ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మంది కొత్త అర్హులైన ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేశామని, నవంబర్ 19 తర్వాత లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్రానికి భారీగా అప్పులున్నప్పటికీ బడ్జెట్‌లో సింహభాగం సంక్షేమ పథకాలకే కేటాయిస్తూ పేదవర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..ప్రజాపాలనలో నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, స్థానిక సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభం కాని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు .

దోపిడికి పాల్పడుతున్న దళారులు!

భూపాలపల్లి నవంబర్ 15
వుదయం ప్రతినిధి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో మహా ముత్తారం మండల కేంద్రం మరియు పలిమిల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.దళారులు గొలుసు కాంటాలతో ధాన్యాన్ని తూకం వేస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని, తూకాల్లో పారదర్శకత లేకపోవడం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే పెట్టు



బడులు, కూలీ ఖర్చులు, ఎరువులు, విత్తనాల ధరల భారంతో సతమతమవుతున్న రైతులకు ధాన్యం అమ్ముకునే సమయంలోనూ అన్యాయం జరగడం దురదృష్టకరమన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, వర్తించే బోనస్ రైతులకు అందాలంటే ప్రభుత్వ కొనుగోలు విధానం పారదర్శకంగా అమలు కావాలని రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు దళారులకు ధాన్యం విక్రయించాల్సి వస్తోందని, ఈ పరిస్థితిలో ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రైతులకు అందకుండా పోతుందని అన్నారు. రైతులకు రావాల్సిన ప్రయోజనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.రైతుల సమస్యలు తెలిసినా, అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని విమర్శించారు.రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారూ. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని, కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.

నేడు నల్లగొండలో భారీ రైతు మహాప్రదర్శన

నల్గొండ , వుదయం

మధ్యాహ్నం 2 గంటలకు మర్రిగూడ బైపాస్ నుంచి ర్యాలీ ప్రారంభం.. ఎన్‌జీ కాలేజీలో బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బృందా కారత్ 36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల సందర్భంగా ఆదివారం నల్లగొండ పట్టణంలో భారీ రైతు మహాప్రదర్శన నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు మర్రిగూడ బైపాస్ రోడ్డు నుంచి మహా ర్యాలీ ప్రారంభం కానుంది. అనంతరం ఎన్‌జీ కాలేజీలో భారీ రైతు బహిరంగ సభ నిర్వహించనున్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నారు. రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. భారీ సంఖ్యలో రైతులు పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌జీ కాలేజీలో జరిగే బహిరంగ సభకు మహిళా సంఘం అఖిల భారత నాయకురాలు, ప్రముఖ సామాజిక కార్యకర్త బృందా కారత్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు అశోక్ ధావలే, జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ శాసనసభ్యుడు సంద్యాల నర్సిరెడ్డితో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, వివిధ ప్రాంతాల రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించనున్నారు.

రైతుల సమస్యలు, హక్కులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై జరిగే ఈ మహాప్రదర్శన, బహిరంగ సభకు మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరై విస్తృత ప్రచారం కల్పించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం..

సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా: మంత్రి సీతక్క

పర్వతగిరి , నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):

వర్ధన్నపేట నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో రూ.58.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి పనులకు ఆదివారం మంత్రి సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి శంకుస్థాపన చేశారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (HAM) ఫేజ్ 1 కింద తెలంగాణ గ్రామీణ రహదారుల అభివృద్ధి కార్యక్రమం (TGRDP) ద్వారా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 17వ ప్యాకేజీలో భాగంగా 68.61 కిలోమీటర్ల మేర 41 రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు మండల, జిల్లా కేంద్రాలకు రాకపోకలు సులభతరం కానున్నాయి.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు, పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని వివరించారు.



రైతులకు అండగా రైతు భరోసా, అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల అమలు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు బాగుంటే రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించుకోవడంతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలు పొందేవారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. చేపట్టిన రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మా

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

- దుర్గం శేఖర్‌కు భట్టి విక్రమార్క సూచన

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 15 :

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన దుర్గం శేఖర్ హైదరాబాద్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, ఎమ్మెల్యే కావ్వంపల్లి సత్యనారాయణతో కలిసి భేటీ అయ్యారు.

ఇటీవల తనకు పార్లమెంట్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినందుకు కావ్వంపల్లి సత్యనారాయణకు దుర్గం శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఆయనకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

- 16న కరీంనగర్‌లో "పిల్లల ప్రజావాణి

కరీంనగర్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 16న IDOC ఆడిటోరియంలో సాధారణ ప్రజావాణితోపాటు బాలల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు.పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 16, 2026న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేకంగా 'పిల్లల ప్రజావాణి' నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 16న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని IDOC నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసి, వారి సమస్యలు, ఫిర్యాదులు, వినతులను స్వీకరించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. పిల్లల హక్కులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, విద్య, పోషకాహారం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ఈ వేదిక ద్వారా స్వీకరించి, ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా ప్రజావాణిలోసురక్షితమైన, స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో పాటు వారి వ్యక్తిగత వివరాలు, గోప్యతకు భంగం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.

బాలల సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి

- నేడు కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణ
- విద్య, వైద్యం నుంచి బాలల భద్రత వరకు సమస్యలకు పరిష్కారం.

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15 వుదయం ప్రతినిధి) :



బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 16న సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రత్యేక బాలల ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణితోపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బాలలకు సంబంధించిన విద్య, వైద్యం, పోషకాహారం, భద్రత, హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాథలు, సంరక్షణ అవసరమైన పిల్లల సమస్యలపై ఫిర్యాదులు, వినతులు స్వీకరించనున్నారు.బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. బాలల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. బాలలకు మెరుగైన భవిష్యత్తు అందించడం తోపాటు వారి హక్కులను కాపాడటమే ప్రత్యేక ప్రజావాణి లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

- ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం

కామారెడ్డి, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):-



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రాజు (32) కు హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని తెలియజేయగానే వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి ఓరుగంటి మల్లేష్ సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు రక్త సంబంధం లేకపోయినా తోటి వారికి రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడాలని మంచి ఉద్దేశంతో ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న ఓరుగంటి మల్లేష్ కు అభినందనలను కృతజ్ఞతలను తెలియజేయడం జరిగింది. యువత రక్తదానానికి ముందుకు రావాలని, రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 94928 74006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే

ప్రజా ప్రభుత్వ లక్ష్యం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- జగిత్యాల జిల్లాలో 13,913 మందికి నూతన చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు
- మిగిలిన అర్హుల దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో వివిధ కేటగిరీలకు చెందిన 13,913 మంది లబ్ధిదారులకు నూతన చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కొత్త పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మంత్రి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు సన్నబియ్యం పంపిణీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టామని ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు అదనంగా అర్హులైన వారికి మరో 2,000 ఇళ్లు మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు జిల్లాలో నూతన పింఛన్ల కోసం సుమారు 18,955 దరఖాస్తులు అందగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి 13,913 మందిని అర్హులుగా గుర్తించి పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించి అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారణ చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు రాబోయే రోజుల్లో నూ అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు ఒంటరి మహిళలు భర్తను కోల్పోయిన మహిళలు దివ్యాంగులు గీత కార్మికులు చేనేత కార్మికులకు ఈ పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు జిల్లాలో కొత్తగా పింఛన్లు పొందుతున్న 13,913 మంది లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు కేంద్ర ప్రభుత్వం అందించే వాటా పరిమితంగా ఉండగా ఒంటరి మహిళలు గీత కార్మికులు చేనేత కార్మికులు తదితర వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వమే పింఛన్ మొత్తాన్ని భరిస్తోందని వివరించారు రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు సన్నబియ్యం పంపిణీ ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు ఇంకా పింఛన్లు పొందని అర్హులైన వారికి కూడా రాబోయే రోజుల్లో పింఛన్లు అందుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం వివిధ కేటగిరీలకు చెందిన సుమారు 2.13 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెలా సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు గత కొంతకాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించిందని మండల స్థాయి జిల్లా స్థాయి అధికారుల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించినట్లు వివరించారు ఒంటరి మహిళలు 1,714 మంది (నెలకు 2,016 రూపాయలు) వితంతువులు 6,434 మంది (నెలకు 2,016 రూపాయలు) దివ్యాంగులు 2,710 మంది (నెలకు 4,016రూపాయలు) కల్లుగీత కార్మికులు 1,873 మంది (నెలకు 2,016రూపాయలు) చేనేత కార్మికులు 100 మంది (నెలకు 2,016రూపాయలు) ఫైలేరియా బాధితులు 1,082 మంది (నెలకు 2,016రూపాయలు) మొత్తం 13,913 మంది లబ్ధిదారులు ఉండగా జిల్లాలోని 20 మండలాలు 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ కొత్త పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఇంకా అర్హత ఉండి దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు దరఖాస్తులు సమర్పించినప్పటికీ పరిశీలనలో మిగిలిపోయిన వారు ప్రత్యేక కౌంటర్లలో తమ వివరాలు సమర్పించాలని సూచించారు అందిన దరఖాస్తులను మరోసారి పరిశీలించి వారం నుంచి రెండు వారాల్లోగా అర్హతలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్‌పర్సన్లు డీఆర్‌డీఏ అధికారులు వివిధ శాఖల అధికారులు సర్పంచ్ లు కౌన్సిలర్ లు నూతన పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



ఘనంగా నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 15 నవంబర్

ఆదివారం నిర్మల్ పట్టణంలోని ఎఫ్ఎసిఎస్ ఫంక్షన్ హాలులో లబ్ధిదారులకు మంజూరైన నూతన చేయూత పింఛన్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి లు పలువురు లబ్ధిదారులకు నూతన పింఛను మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, నూతన పింఛన్ల ద్వారా పేదలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ఆర్థికంగా స్వాంతన చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు, ఇతర అధికారులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీర్స ముండా 151వ జయంతి



కొమురం భీం జిల్లా వుదయం ప్రతినిధి) 15 నవంబర్

కొమరం భీం జిల్లా తియ్యని మండలంలోని కొమరంభీం చౌరస్తానందు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు బీర్స ముండా 151వ జయంతి సందర్భంగ వారి సాంప్రదాయ పద్ధతిలో గణంగా నిర్వహించినారు. ముఖ్య అతిథిగా వచ్చిన Ex MLA ఆత్రం సక్కు కొమరభీం చౌరస్తా నందు కొమరంభీం కి పూలమాలలు వేసి బీర్స ముండా చేసిన పోరాటం మరువలేనిది,ఆయన జీవితం ఒక చరిత్ర మాత్రమే కాదు...హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరి ఒక స్ఫూర్తి! అని కొనియాడినారు. గిరిజనులను ఏకం చేసి బ్రిటిష్ వారి పై ఉల్గులన్ పేరుతో తిరుగుబాటు చేసిన వ్యక్తి అని కొనియాడినారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలి

- భూ హద్దులు, రికార్డుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి
- అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు
- బాచన్ పల్లిలో రీ సర్వే ప్రక్రియ పరిశీలన

నిజామాబాద్, నవంబర్ 15 :



భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం భీంగల్ మండలం బాచన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న రీసర్వే పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వేలో భాగంగా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం, భూ విస్తీర్ణాన్ని కొలవడం, సంబంధిత భూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వే సమయంలో ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, హద్దులు తదితర అంశాలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరి చూసుకోవాలని అన్నారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి వెంటదివెంట పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. రీసర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనసాగేలా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

రీ సర్వే కోసం వినియోగిస్తున్న రోవర్ మెషిన్లను మరిన్ని జిల్లాకు తెప్పిస్తున్నామని, వీటిని వినియోగిస్తూ అదనపు బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఉత్తమ పనితీరు కనబర్చే సర్వేయర్లకు ప్రతి నెల ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషికాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, తహసీల్దార్ కిరణ్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు ఉన్నారు.

22న అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ వేడుకలు

- స్వర్ణోత్సవ మహాసభలకు వేలాదిగా తరలిరండి
- స్వర్ణోత్సవ కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య

పెద్దపల్లి,నవంబర్15 (వుదయం ప్రతినిధి)



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 22న జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని స్వర్ణోత్సవ కమిటీ చైర్మన్,సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య పిలుపునిచ్చారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఈ చారిత్రాత్మక వేడుకల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లాలోని అన్ని మండలాలు,మున్సిపాలిటీలు,కార్పొరేషన్ పరిధిలోని సంఘం నాయకులు,సభ్యులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు,కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,మేడిపల్లి సత్యం,జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్,రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి ,పెద్దపల్లి పురపాలక సంఘం ఛైర్మన్ నూగిళ్ల మల్లయ్య,ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణతో పాటు మాజీ శాసనసభ్యులు,వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు హాజరవుతున్నట్లు వెల్లడించారు.స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న సుమారు వెయ్యి మంది నాయకులు,కార్యకర్తలకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్వర్ణోత్సవ కమిటీ కన్వీనర్ మైస రాజేష్,వైస్ చైర్మన్ లంక సదయ్య,సమన్వయకర్త కుక్క అశోక్,కోకన్వీనర్ పొనుగంటి రాజనర్సు,సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొంకూరి మధు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి సతీష్,రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం,జిల్లా నాయకులు గుట్ట లింగయ్య,చొప్పదండి మల్లేశం, సంకెనపల్లి లక్ష్మయ్య,నక్క శంకరయ్య, బొల్లి నందయ్య,భూపెల్లి మల్లేశం,బాదె వెంకటేష్,బూడిద సమ్మయ్య,చుంచు మల్లేష్, కానిపేట పోచయ్య,పెరక బానేష్,బోసెల్లి నారాయణ,కాంపల్లి నరసయ్య,గొట్టే రాజయ్య,కన్నూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో కార్తీక సందడి

దండేపల్లి నవంబర్ 15 (వుదయం విలేఖరి)



దండేపల్లి మండలం గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం కార్తీక శుద్ధ షష్టి సందర్భముగా శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు దీంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.కార్తీక మాసము పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాతో పాటు చుట్టు ప్రక్కల జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు . 376 మంది దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు చేసుకున్నారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించుకొని దీప దానాలు సమర్పించుకున్నారు. భక్తుల సౌకార్యార్థమై దేవస్థానము నుండి అన్ని ఏర్పాట్లు చేయడము జరిగినదని భక్తులకు దర్శనమునకు ఇబ్బంది కలుగకుండా క్యూ లైన్స్ ఏర్పాటు చేసి భక్తులకు తాగు నీటి వసతి ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.వాహనాల నియంత్రణ,లడ్డు,పులిహోర,ప్రసాదం అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మట్కా నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ – ఒకరు పరారీ

అక్రమ మట్కా కార్యకలాపాలపై ఉక్కుపాదం.
ఎస్ఐ కే. రమేష్ .
ఆసిఫాబాద్



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం చిన్న సిద్దాపూర్ గ్రామ శివారులో ఆన్‌లైన్ ఐడీల ద్వారా మట్కా గేమ్ నిర్వహిస్తూ అమాయక ప్రజలను జూదం వైపు ప్రేరేపించి, వారి డబ్బులను కాజేస్తున్నారనే నమ్మదగిన సమాచారం బెజ్జూరు ఎస్ఐ కే. రమేష్ కి అందింది.వెంటనే స్పందించిన ఎస్ఐ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకోగా,ముగ్గురు వ్యక్తులు ఆన్‌లైన్ ఐడీల ద్వారా మట్కా గేమ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించిన గుర్లె శ్రీకాంత్ అనే వ్యక్తి అక్కడి నుంచి పరారవగా, కజ్జకరి నిఖిల్ మరియు కొట్రంగి కార్తీక్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

పట్టుబడిన వ్యక్తుల వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు మరియు నగదు రూ.400/స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పట్టుబడిన ఇద్దరు వ్యక్తులతో పాటు పరారీలో ఉన్న మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. పరారీలో ఉన్న గుర్లె శ్రీకాంత్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రజలకు విజ్ఞప్తి:
ఆన్‌లైన్ మట్కా, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలి. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని బెజ్జూరు ఎస్ఐ కే. రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

642 మందికి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట – కొక్కిరాల సురేఖ



లక్షెట్టిపేట, నవంబర్ 15 (వుదయం న్యూస్):

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు చేయూత పింఛన్లు ఆర్థికంగా ఎంతో భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. లక్షెట్టిపేట మండల పరిధిలో 391 మందికి, మున్సిపాలిటీ పరిధిలో 251 మందికి కలిపి మొత్తం 642 మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు.అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని, వారి దరఖాస్తులను పరిశీలించి తదుపరి విడతలో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్సయ్య, వైస్ చైర్మన్ మొత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షాహిద్ అలీ, ఆర్టీఏ సభ్యుడు అంకతి శ్రీనివాస్, మండల అధ్యక్షులు నలిమెల రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు ఎండీ ఆరిఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ చాతరాజు రాజేష్, కౌన్సిలర్

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

భూ వివాదంపై అసత్య ఆరోపణలు చేయడం దారుణం

దాయాదుల ఖండన





కల్వకుర్తి వుదయం

కల్వకుర్తి పట్టణ పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో సర్వే నంబర్ 140 మరియు 136/అ/ఇ1 భూ వివాదంపై వస్తున్న ఏకపక్ష కథనాలు పూర్తిగా అవాస్తవమనిదాయాదులు ఖండించారు. ఐదుగురుఅన్నదమ్ముల కుమారుల మధ్య నడుస్తున్న కుటుంబ వారసత్వ సివిల్ వివాదానికి రాజకీయ రంగు పులుముతూ,అధికారులపై తప్పుడు ప్రచారం చేయడం తగదని వారు పేర్కొన్నారు.కోర్టు పరిధిలో వివాదం: ఈ భూ వివాదం ప్రస్తుతం గౌరవ కోర్టులో విచారణలో ఉందని వారు స్పష్టం చేశారు. కోర్టు తీర్పు రాకముందే "నా సొంత పొలం" అంటూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లకార్డులతో నిరసన తెలపడం కేవలంసానుభూతికోసంఆడుతున్న డ్రామా అని విమర్శించారు.ఏకపక్ష కథనాలపై ఆగ్రహం: శ్రీను, మల్లేష్, వారి బామ్మర్ది కలిసి తమ పత్తి చేనును చంపేసి, వరి కోత మిషన్ తీసుకొని వెళ్లారని తెలిపారు. అయితే,మీడియాలో కేవలం ఒకవైపు వివరణ మాత్రమే తీసుకొని తమ పరువు తీసేలా వార్తలు ప్రచురించడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు.* అధికారులు, మాజీ సర్పంచ్‌కు మద్దతు: కోర్టు పరిధిలో ఉన్న సివిల్ వివాదాలలోజోక్యంచేసుకోకూడదనే నిబంధనల ప్రకారమే కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి, రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని తెలిపారు.వివాదాన్నిసామరస్యంగా పరిష్కరించాలని చూస్తున్న కుర్మిద్ద మాజీ సర్పంచ్ పుట్ట శేఖర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.మీడియాకు విజ్ఞప్తి: "చావేశ రణ్యం"అంటూఅధికారులను బ్లాక్‌మెయిల్ చేసే విధంగా ప్రకటనలు ఇస్తూ తమను నేరస్తులుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా ప్రతినిధులు కేవలం ఒకే వర్గం ఇచ్చే సమాచారాన్ని కాకుండా మొత్తం భూమి ఎంత ఉంది,కోర్టు కేసులో భూమి ఎంత ఉంది. పత్రాలను మరియు అవతలి వర్గం వాదనలను కూడా పరిగణనలోకి తీసుకొని నిజానిజాలు రాయాలని వారు కోరారు.

ప్రజారోగ్యంతో చెలగాటం..!

- ఆకాష్ ఫీడ్ మిల్లులో అసలేం జరుగుతోంది?
- ఎముకల నుంచి పొడి.. నూనె తయారీ వెనుక మర్మమేంటి?
- హోటళ్లు, డాబాలకు సరఫరా చేస్తున్నారంటూ అనుమానాలు
- ఏళ్ల తరబడి కొనసాగుతున్న పరిశ్రమ.. పట్టించుకోని అధికారులెవరు?

సంగారెడ్డి, నవంబరు 15:వుదయం

జంతువుల ఎముకలు.. వాటి ప్రాసెసింగ్.. వాటి నుంచి తయారవుతున్న పొడి, నూనె.. చివరకు ఆ ఉత్పత్తులు చేరుతున్నది ఎక్కడికి? వాటి వినియోగం ఏమిటి? ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే వ్యవహారం ఏమైనా జరుగుతోందా? సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామ శివారులో కొనసాగుతున్న ఆకాష్ ఫీడ్ మిల్లుపై తాజాగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏళ్ల తరబడి పరిశ్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నా..అక్కడ ఏం తయారవుతోంది? ఎక్కడికి సరఫరా అవుతోంది? అన్న అంశాలపై స్పష్టత లేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

ఎముకల మాటున ఏం జరుగుతోంది?

పరిశ్రమలో పశువుల ఎముకలను ప్రాసెసింగ్ చేసి పొడిగా తయారు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఎముకల నుంచి నూనెను కూడా వెలికితీస్తున్నారనే ప్రచారం కలకలం రేపుతోంది. ఈ



నూనెను హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాలకు సరఫరా చేస్తున్నారంటూ గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ నూనె ఏ అవసరాలకు వినియోగిస్తున్నారు? ఆహార తయారీలో ఉపయోగిస్తున్నారా? లేక ఇతర పారిశ్రామిక అవసరాలకా? అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

ఆహారంలో కలిస్తే ప్రజల పరిస్థితి ఏమిటి?

ఎముకల నుంచి తయారవుతున్న ఉత్పత్తుల వినియోగంపై స్పష్టత లేకపోవడం స్థానికులను కలవరపెడుతోంది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా తయారైన పదార్థాలు ఆహార తయారీలోకి వెళ్తే ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే నూనె హోటళ్లకు సరఫరా అవుతోందన్న ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు. ఈ నేపథ్యంలో ఉత్పత్తుల నమూనాలను పరీక్షించడం అత్యవసరంగా మారింది.

ఏళ్లుగా పరిశ్రమ.. అధికారుల నిఘా ఏది?

ఇంతటి అనుమానాలు వ్యక్తమవుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు సమగ్ర విచారణ చేపట్టారా? పరిశ్రమకు అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా? కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా? తయారవుతున్న ఉత్పత్తులకు నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తున్నారా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

తనిఖీలు చేయాలి.. నిజాలు నిగ్గు తేల్చాలి!

కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమల శాఖ, ఆహార భద్రతా శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పరిశ్రమలో తయారవుతున్న పొడి, నూనె నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని కోరుతున్నారు. సరఫరా అవుతున్న ప్రాంతాలు, వినియోగం, తయారీ విధానం, అనుమతులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పింఛన్లు

- మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట
- మెదక్ జిల్లాలో 11 వేల మందికి నూతన పింఛన్లు మంజూరు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

టేక్మాల్, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి):

సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం నూతన చేయూత పింఛన్లను అందిస్తోందని తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన పింఛన్ల మంజూరు ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల నూతన పింఛన్లు మంజూరు చేయగా, మెదక్ జిల్లాలోనే 11 వేల మందికి పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు.

ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాల్లో మొత్తం 1,386 మందికి రూ.31,84,176 వ్యయంతో నూతన పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వీరిలో 965 మంది వితంతువులు, 166 మంది ఒంటరి మహిళలు, 195 మంది దివ్యాంగులు, 60 మంది గీత కార్మికులు ఉన్నారని వివరించారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు ఈ పింఛన్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రత్యేక బాలల ప్రజావాణి

జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి

వనపర్తి నవంబర్ 15 వుదయం ప్రతినిధి

బాలల సమస్యలను పరిష్కరించి, వారి హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఈ నెల 16వ తేదీ సోమవారం ప్రత్యేకంగా బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేకంగా బాలల ప్రజావాణి (Children Prajavani) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాలల హక్కుల ఉల్లంఘనలు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, బాలలపై హింస, నిర్లక్ష్యం, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు తెలిపారు. బాలల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై బాధితులు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు మరియు సంబంధిత అధికారులు తమ ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.కావున బాలలు, తల్లిదండ్రులు,తల్లిదండ్రులు లేని పిల్లల సంరక్షకులు, ప్రజాప్రతినిధులు, బాలల సంక్షేమానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాలల సమస్యలు, ఫిర్యాదులను తెలియజేయాలని జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి కోరారు.

ఘనంగా ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి మిత్రులు గురువులకు ఘన సన్మానం

అక్బర్ పేట భూంపల్లి నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)

అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రోజు 199596 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత కోలాహలంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అమ్మనా చెంద్రారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రంగయ్య భాస్కర్ రెడ్డి, పాఠశాల అటెండర్ నర్సయ్య ని పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. తాము ఈ రోజు ఉన్నత స్థానాల్లో ఉండటానికి గురువుల మార్గదర్శకమే కారణమని పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆటపాటలు,ఒకే చోట భోజనాలతో రోజంతా ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ర్యాకం శ్రీరాములు రెడ్డి, బాల్ నర్సింలు, బన్న శ్యామ్, వనం ప్రవీణ్ కుమార్, ర్యాకం అశోక్, దేవాని యాదగిరి, మంగలి రవి, మంతురి స్కైలాబ్, బోరెడ్డి నర్సింహా రెడ్డి, భాస్కర్ గౌడ్, పేంటి మహేశ్వరీ, గాజుల నర్సవ్వ, సిలవేణి అరుణ, సంధ్యారాణి, వంగ నిర్మల, బొల్లారం రేణుక తదితరులు పాల్గొన్నారు.



ఏడేళ్లకే కరాటే లో అంతర్జాతీయ స్వర్ణ పథకం



నారాయణపేట టౌన్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)

ఏడేళ్ల చిన్న వయసులోనే అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పతకం సాధించి జాజాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి కాట్రే ప్రతిక్ష అందరి ప్రశంసలు అందుకుంటోంది. నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామానికి చెందిన కాట్రే శివశంకర్, కళ్యాణి దంపతుల కుమార్తె ప్రతిక్ష హైదరాబాద్‌లో రెండో తరగతి చదువుతోంది. ఆదివారం హైదరాబాద్ బాలపురస్కార్ ఆధ్వర్యంలో కళాక్షేత్ర ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన 2026 అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్న ప్రతిక్ష అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఏడేళ్ల వయసులోనే కోచర్ శరత్ కుమార్ నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి ప్రతిభను పలువురు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

భగవాన్ బిర్సా ముండా ఆశయాలు యువతకు ఆదర్శం





- ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు
- బాయికాడి లక్ష్మణ్

వుదయం, సిద్దిపేట / హుస్నాబాద్ ప్రతినిధి

భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎస్టీ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. మేరా యువ భారత్ - సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వాభిమానం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి గిరిజన సమాజంలో చైతన్యం నింపిన మహనీయుడని పేర్కొన్నారు.

ఆయన పోరాట స్ఫూర్తి, త్యాగనిరతి నేటి యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు బిర్సా ముండా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ హాస్టల్ ఉపాధ్యాయులు నాగార్జున్, మల్లేశ్వరి, యువజన సంఘాల నాయకులు దయ్యాల ప్రవీణ్, ఉపాధ్యాయులు, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు.

మాగనూరు నుంచి తరలివెళ్లిన రైతు సంఘం నాయకులు



- రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు అవసరం – నాయకులు

మాగనూర్ నవంబర్ 15(వుదయం న్యూస్)

నల్లగొండలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా ఆదివారం నిర్వహించిన బహిరంగ సభకు మాగనూరు మండలం నుంచి రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు,సీఐటీయూ జిల్లా నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ.. 1936 ఏప్రిల్ 11న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ ఏర్పాటై 2026 నాటికి 90 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. అదేవిధంగా 1946 జూలై 4న ప్రారంభమైన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా చారిత్రక ప్రాధాన్యత కలిగిన నల్లగొండలో 36వ జాతీయ మహాసభలు నిర్వహించడం సంతోషకరమన్నారు.దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలపై జరుగుతున్న పోరాటాలను ఐక్యం చేస్తూ అఖిల భారత కిసాన్ సభ అనేక చారిత్రక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని గుర్తుచేశారు. గత మూడు దశాబ్దాలుగా అమలవుతున్న ఆర్థిక సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, రుణాల సమస్యలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు.

కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్తోందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాగరి నర్సింలు, ఎం. అశోక్, కొత్తపల్లి భూమానందు, వడ్డే రాజు, శంకరప్ప,

ఆంజనేయులు, నేరేటి నర్సింలు, కుమ్మరి మారెప్ప, బోల్లబోడి దేవప్ప, గుంజూరు తాయప్ప, వాకిటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి20,000/- వేల విరాళం

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ నవంబర్ 15 (వుదయం)

చారకొండ మండలం జూపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈ నెల 19న నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.20,000/ వేల విరాళం అందించారు.

ఈ సందర్భంగా వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి ద్వారా గ్రామ నాయకులు నిర్వాహకులు బొజ్జయ్యకు ఈ మొత్తాన్ని అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,యువ నాయకులు అంజి మాస్టర్, పోలె అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు

తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులు..

త్వరగా పూర్తి చేయాలి



- పనులను పరిశీలించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

ఆందోల్ వుదయం:

ఆదివారం ఆందోల్ నియోజకవర్గంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇందులో భాగంగా ట్యాంక్ బండ్, బతుకమ్మ కుంట, దోబీఘాట్, హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా చేపడుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించారు.అదేవిధంగా టూరిజం హోటల్ నిర్మాణ పనులతో పాటు నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ , వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), ఆందోల్‌జోగిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాకూరీవెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం 36వ జాతీయ మహాసభలకు

మెదక్ జిల్లా ప్రజాసంఘాల నాయకులు



- నల్గొండ బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన ప్రజాసంఘాల నాయకులు

మెదక్, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి):

నల్గొండ జిల్లాలో నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభల సందర్భంగా ఆదివారం జరగనున్న బహిరంగ సభకు మెదక్ జిల్లా నుంచి వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం మాట్లాడుతూ.. బహిరంగ సభకు సీఐటీయూ, వికలాంగుల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కార్మిక సంఘం, విద్యార్థి సంఘం, డీవైఎఫ్ఐ, మహిళా సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మెదక్ జిల్లా నుంచి బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఎం అఖిల భారత నాయకురాలు కామ్రేడ్ బృందా కరత్ హాజరై ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. బహిరంగ సభ అనంతరం మహాసభల ప్రతినిధుల సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన మహాసభల్లో రూపొందించిన కర్తవ్యాల అమలు తీరు, అప్పటి నుంచి ఎదురైన అనుభవాలు, ప్రస్తుతం దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఎలాంటి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలనే అంశంపై అఖిల భారత నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి హాజరయ్యే సుమారు వెయ్యి మంది ప్రతినిధులు చర్చించనున్నారని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల పోరాట కార్యాచరణను రూపొందించడంతో పాటు నూతన అఖిల భారత కమిటీని కూడా ఈ మహాసభల్లో ఎన్నుకోనున్నట్లు ఏ. మల్లేశం వివరించారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా నుంచి వివిధ ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.

ఇబ్రహీంపల్లికి బీటీ రోడ్డు కరువు..

రాకపోకలకు గ్రామస్తుల అవస్థలు



రాజాపూర్, నవంబర్ 15: వుదయం

మండల కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇబ్రహీంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు కోసం ఎదురుచూస్తున్నా పాలకులు హామీలకే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు బీటీ రోడ్డు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.





ఝరాసంగం మోడల్ స్కూల్ లో
ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఝరాసంగం నవంబర్-15(వుదయం ప్రతినిధి)

ఝరాసంగం లో ఉన్న మోడల్ స్కూల్ లో,భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137,వ జయంతిని,నవంబర్ 14రోజు "చిల్డ్రన్స్ డే"గా ఘనంగా జరుపుకోవడం జరిగింది.ప్రిన్సిపాల్,విజయలక్ష్మి గారు, మొదటగా ,నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి పౌరులు గా మారి దేశపునర్నిర్మాణం కోసం యువత కీలక పాత్ర పోషించాలి.సన్మార్గం లో నడవాలి,చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి. అందరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి,ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా,మంచిపనులు చేస్తూ పది మందికి సహాయం చేస్తూ మంచి ఆలోచనతో ముందుకు వెళ్తూ గౌరవ ప్రధంగా ఉండటమే నిజమైనా దేశ సేవ అన్నారు. చదువు, ఆటలు, పాటలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డేని జరుపుకోవడం జరిగింది.కొంతమంది విద్యార్థులు, ఉపాధ్యాయులుగా మారి తరగతి గదిలో పాఠాలు చెప్తూ విద్యార్థులతో గడపడం, ఆ అనుభూతి మాటలతో చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు.అందరు స్వీట్స్, చాక్లెట్, లు పంచుకొని ఘనంగా బాలల దినోత్సవం జరుపకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
ఏఐకేఎస్ జాతీయ మహాసభలు



*** నవంబర్ 15న నల్గొండలో లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ**
*** మహాసభలను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకుల పిలుపు**
*** బహిరంగ సభకు బయలుదేరిన దుబ్బాక నాయకులు**

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 15, వుదయం:

రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణే లక్ష్యంగా అఖిల భారత కిసాన్ సభ నిర్వహిస్తున్న 36వ జాతీయ మహాసభలకు దుబ్బాక ప్రాంత ప్రజా సంఘాల నాయకులు తరలివెళ్లారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరగనున్న ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా ఆదివారం నిర్వహించే భారీ బహిరంగ సభకు దుబ్బాక మండలం నుంచి నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ సంక్షోభం, కేంద్ర ప్రభుత్వ విధానాలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, నకిలీ విత్తనాలు, ఎరువుల సమస్యను అరికట్టడం, వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై అఖిల భారత కిసాన్ సభ నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు సుదీర్ఘ పోరాటం చేసి వాటిని వెనక్కి తీసుకునేలా చేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం, కార్మిక వర్గం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భాస్కర్ విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను దెబ్బతీసేలా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొచ్చారని ఆరోపించారు. దుబ్బాక ప్రాంతంలోనూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు పూర్తిస్థాయిలో జరగక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు విద్యుత్ కోతలతో సాగు పనులకు ఆటంకం కలుగుతోందని, ఎన్నికల సమయంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించి ప్రస్తుతం ఆరు నుంచి ఏడు గంటలే అందిస్తున్నారని విమర్శించారు. రైతులకు మేలు చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలకు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎస్.చంద్రారెడ్డి, దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్స పద్మ, నాయకులు వసంత, మానస, లావణ్య, చంద్రకళ, వెంకటలక్ష్మి, రాజు, దేవయ్య, శ్రీనివాస్, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


నారాయణపేటలో బెల్ట్ షాపుల జోరు
మూడు పువ్వులు.. ఆరు కాయలుగా అక్రమ మద్యం దందా...!

నారాయణపేట నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తూ అక్రమ మద్యం విక్రయాలు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని పలు వీధులు, నివాస ప్రాంతాల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఇళ్ల మధ్యలోనే మద్యం విక్రయాలు, బహిరంగంగా మద్యం సేవించడం, మద్యం మత్తులో వీధుల్లో తిరుగుతూ మహిళలు, చిన్నారులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. బెల్ట్ షాపుల వద్ద మద్యం సేవించి కొందరు అసభ్యకరంగా ప్రవర్తించడం, స్థానికులతో వాగ్వాదాలకు దిగడం, గొడవలకు పాల్పడటం వంటి ఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. కొన్ని సందర్భాల్లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు సైతం ఉన్నాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయినప్పటికీ బెల్ట్ షాపుల నిర్వహణపై పూర్తిస్థాయిలో కట్టడి కనిపించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మద్యం సరఫరా వెనుక ఎవరున్నారు...?

అసలు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నది ఎవరు, లైసెన్స్ కలిగిన మద్యం దుకాణాల నుంచే అక్రమంగా సరఫరా జరుగుతోందా, లేక ఇతర మార్గాల్లో మద్యం చేరవేస్తున్నారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. బెల్ట్ షాపుల నిర్వహణ వెనుక ఎవరైనా కీలక వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ అధికారులు దృష్టి సారించాలి. కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార కేంద్రాల ముసుగులో ఎక్కడైనా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా అన్నది తనిఖీల ద్వారా తేల్చాల్సి ఉంది.



అర్ధరాత్రి వరకు సాగుతున్న అక్రమ దందా...

నిర్ణీత సమయాలు దాటిన తర్వాత కూడా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రివేళల్లో రహస్యంగా మద్యం సరఫరా చేస్తున్న వ్యవస్థపై ఎక్సైజ్ శాఖ నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్న ప్రాంతాలపై నిరంతర తనిఖీలు నిర్వహించడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కూడా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి.

బడీ.. గుడీ అనే తేడా లేదు.. ప్రభుత్వ భవనాలే అడ్డాలు...!

మరోవైపు మద్యం ప్రియులకు అడ్డాలుగా మారుతున్న ప్రాంతాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బడి, గుడి అనే తేడా లేకుండా వాటి పరిసరాల్లోనూ మద్యం సేవిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల సమావేశాలు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాల కోసం నిర్మించిన రైతు వేదికలు, నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు, అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాలు, పాడుబడిన భవనాలు సైతం కొన్ని చోట్ల మద్యం సేవించే వారికి అడ్డాలుగా మారుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిధులతో ప్రజల అవసరాల కోసం నిర్మించిన భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మారుతున్న పరిస్థితిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆయా ప్రాంతాల్లో మద్యం సీసాలు, ఖాళీ గ్లాసులు దర్శనమిస్తున్నాయా అనే కోణంలోనూ తనిఖీలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఇలాంటి ప్రదేశాలపై పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి.. నిబంధనలకు తూట్లు...

అనధికారికంగా మద్యం విక్రయాలు కొనసాగితే ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు అధికారిక మద్యం విక్రయ వ్యవస్థపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. లైసెన్స్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సరఫరా చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న విక్రయాలపై శాఖ వద్ద పూర్తిస్థాయి సమాచారం ఉండేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి.

ప్రజలు చెప్పాలి.. మీడియా చూపించాలి.. అప్పుడే చర్యలా...!

మరోవైపు బెల్ట్ షాపుల వ్యవహారాన్ని మీడియా పలుమార్లు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. మా దృష్టికి అలాంటివి ఏమీ లేవు.. మా దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడే అధికారుల బాధ్యతపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ మద్యం విక్రయాలను గుర్తించడం కూడా ఎక్సైజ్ అధికారుల విధుల్లో భాగమే. ప్రజలు ఫిర్యాదు చేయాలి.. మీడియా కథనాలు ప్రచురించాలి.. అప్పుడే అధికారులు స్పందించే పరిస్థితి ఉండకూడదు. స్వయంగా తనిఖీలు నిర్వహించి అక్రమ విక్రయాలను గుర్తించి అడ్డుకోవాల్సిన బాధ్యత సంబంధిత శాఖపై ఉంది.బెల్ట్ షాపులను గుర్తించడం, అనధికార మద్యం విక్రయాలను అడ్డుకోవడం, తనిఖీలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం ఎక్సైజ్ శాఖ బాధ్యతల్లో భాగమే. అయినప్పటికీ జిల్లా కేంద్రంలో అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.

దాడులు ఎన్ని.. కేసులు ఎన్ని.. స్వాధీనం ఎంత..?

గత ఏడాది కాలంలో నారాయణపేట పట్టణ పరిధిలో ఎక్సైజ్ శాఖ ఎన్ని బెల్ట్ షాపులను గుర్తించింది, ఎన్ని దాడులు నిర్వహించింది, ఎన్ని కేసులు నమోదు చేసింది, ఎంతమేర మద్యం స్వాధీనం చేసుకుంది అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది. అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న వారిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలి. అక్రమ విక్రయాలకు మద్యం సరఫరా చేస్తున్న మూలాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకుంటేనే ఈ దందాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. ఇది కేవలం అక్రమ మద్యం విక్రయాల వ్యవహారం మాత్రమే కాదు.. ప్రజల ప్రశాంత జీవనం, మహిళలు, చిన్నారుల భద్రత, శాంతిభద్రతలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన తీవ్రమైన అంశం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి నారాయణపేట పట్టణంలో సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. మద్యం సరఫరా వెనుక ఉన్న వ్యవస్థను సైతం వెలికితీయాలి. రైతు వేదికలు, నిరుపయోగ ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, దేవాలయాల పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బెల్ట్ షాపుల అక్రమ దందాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

లారీ పైనుంచి జారిపడుతున్న చెరకు ముక్కలు ,
ద్విచక్ర వాహనదారులకు ప్రమాదముప్ప.

నారాయణఖేడ్ నవంబర్ 15 (వుదయం)

నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామీణ రోడ్లపై ఓవర్ లోడ్ తో వెళ్తున్న చెరకు లారీల పైనుంచి జారిపడుతున్న చెరకు ముక్కల వల్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.లారీల్లో సామర్థ్యానికి మించి చెరకును ఎత్తుగా లోడ్ చేస్తుండటంతో, గతుకుల రోడ్డుపై వెళ్తున్న సమయంలో పైనున్న చెరకు ముక్కలు ఒక్కసారిగా కిందకు జారిపడుతున్నాయి. వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారులు వాటిని గమనించలేక, బైక్ టైర్ల కింద పడి



అదుపుతప్పి కింద పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.
మరికొన్ని సార్లు పైనుంచి పడుతున్న చెరకు ముక్కలు నేరుగా బైక్ పై ఉన్న వారి తలపై, ముఖంపై పడుతుండటంతో కళ్ళు కనిపించక




చక, బైక్ అదుపు తప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలు, రోడ్డు ఇరుకుగా ఉండటంతో వెనుక వస్తున్న వారు పక్కకు తప్పుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోతుంది. ప్రధాన రహదారిపై పడిన చెరకు ముక్కల వల్ల రోడ్డు జారుడుగా మారి, స్కూటీలు, బైక్ లు జారిపడుతున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో రోడ్డుపై పడిన చెరకు కనిపించకపోవడంతో ప్రమాదం మరింత ఎక్కువ అవుతుందని వారు చెబుతున్నారు.కాబట్టి ఓవర్ లోడ్ తో, కట్టుబడి లేకుండా చెరకు తరలిస్తున్న లారీలపై ఆర్టీఓ, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, చెరకు లారీలు తప్పనిసరిగా టార్పాలిన్ / నెట్ కప్పి తరలించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కంది మండలంలో భారీ ప్రమాదం..
థార్ జీపుపై బోల్తాపడిన ట్రాలీ!

జీపు నుజ్జునుజ్జు.. తృటిలో తప్పిన ప్రాణాపాయం

కంది వుదయం

:కంది మండల పరిధిలోని జంజం ధాబా వద్ద ఆదివారం ఉదయం భారీ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇసుక/ఇసుప రాళ్ల లోడుతో వెళ్తున్న ట్రాలీ అదుపుతప్పి పక్కనే వెళ్తున్న థార్ జీపుపై బోల్తాపడింది.ఈ ఘటనలో TG09D0633 నంబర్ గల నల్ల రంగు థార్ జీపు పూర్తిగా నుజ్జునుజ్జయింది. ట్రాలీ జీపుపై పడటంతో వాహనం ముందు భాగం, పైకప్పు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. అయితే అదృష్ట వశాత్తు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఇదే సమయంలో వెనుక నుంచి వస్తున్న స్పెక్ట్రా పాఠశాల బస్సు డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేయడంతో మరో పెను ప్రమాదం తప్పింది. బస్సులో చిన్నారులు ఉండటంతో తల్లిదండ్రులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



ప్రమాదంతో ఆ మార్గంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. లోడుతో వెళ్తున్న వాహనాల నిర్లక్ష్యమే ఇలాంటి ప్రమాదాలకు కారణమవుతోందా? అన్న చర్చ స్థానికంగా మొదలైంది.

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం
జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట టౌన్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులు, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర అన్యాయాలకు గురైతే భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, పార్కులు, కార్యాలయాలు, గ్రామాలు, కాలనీలు తదితర ప్రాంతాల్లో ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని కోరారు.మైనర్ బాలికలను వేధించడం, గృహ హింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాలు,



పాఠశాలలు,కళాశాలల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు,
ఖాతాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మహిళలు,బాలికలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితుల్లో షీ టీమ్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670398 లేదా డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి,బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

అర్హులందరికీ పార్టీలకతీతంగా చేయూత పింఛన్లు

- **రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల కొత్త పింఛన్లు.. మెదక్ జిల్లాలో 11 వేల మంజూరు**
- **టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాల్లో 1,400 మందికి పింఛన్ల ఉత్తర్వుల పంపిణీ**
- **మంత్రి దామోదర రాజనర్సింహ**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి వుదయం


ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చేయూత పింఛన్లను మంజూరు చేస్తోందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా పింఛన్లు అందిస్తున్నామని స్పష్టం చేశారు.
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు.





ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల నూతన పింఛన్లు మంజూరు చేయగా, మెదక్ జిల్లాలోనే 11 వేల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. మూడు మండలాల పరిధిలో మొత్తం 1,400 మందికి పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు.వీరిలో 965 మంది వితంతువులు, 166 మంది ఒంటరి మహిళలు, 195 మంది దివ్యాంగులు, 60 మంది గీత కార్మికులు ఉన్నట్లు వివరించారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు పింఛన్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు భరోసా కల్పిస్తాయని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా రుణ సదుపాయాలు కల్పించడంతో పాటు ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, డ్రోన్ల నిర్వహణ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.గుడిసెలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఏటా 3,800 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు 1,400 ఇళ్లు కేటాయించగా, ఇప్పటివరకు 400 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. అర్హులందరికీ విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.సన్నబియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వెనుకబడిన టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, అందోల్ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరిశ్రమలు వస్తే స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ పీడీ శ్రీనివాసరావు, మెదక్ ఇన్‌చార్జి ఆర్డీవో రామకృష్ణ, టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మూడు మండలాల ఎంపీడీవోలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



యాలాల అక్టోబర్ 15 వుదయం ప్రతినిధి :-

తాండూరు లోని తులసీ గార్డెన్‌లో ఆదివారం యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన వంగ సుశీల, వెంకటరెడ్డి దంపతుల కుమారుడు అభిషేక్ రెడ్డి, ప్రత్యూషల వివాహ వేడుకలో పాల్గొని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాస్నాం గ్రామానికి చెందిన కోటం వెంగల్ రెడ్డి, వెంకటమ్మ దంపతుల కుమారుడు హరికృష్ణ రెడ్డి వివాహ వేడుకలు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కరుణం పురుషోత్తం రావు, మాణిక్ రెడ్డి, రఘు, తదితరులు ఉన్నారు..

అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

- **అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**
- **ఆరు మండలలో సుమారుగా 5వేలకుపైగా పెన్షన్లు మంజూరు.**
- **మిగిలిన వారందరికీ ఎలక్షన్ లోపే చేయూత పెన్షన్లు మంజూరు.**
- **21 గ్రామపంచాయతీలో 505 చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకుపంపిణీ.**
- **నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**

ఖానాపురం, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):

డివిజన్ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లు మంజూరు చేయడమే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి లక్ష్యం నా ఆశయమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డివిజన్ మండల గ్రామ తండా పల్లె ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని లక్ష్మీ దుర్గ ఫంక్షన్ హాల్ లో మండల వ్యాప్తంగా మంజూరైన 505 పెన్షన్ల పత్రాలను ఎమ్మెల్యే నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో వనపర్తి అద్వైత, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారు ఉద్దేశించి మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా 6 మండలాలలో సుమారుగా 5వేల పెన్షన్లు మంజూరు అయ్యాయని మిగిలిన పెన్షన్లు తొందర్లోనే ఎలక్షన్ లోపు అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్ అందించడమే నా లక్ష్యం అని దొంతి లబ్ధిదారులకు తెలిపారు. మండలంలోని 21 గ్రామపంచాయతీ పరిధిలో ఇంకా చాలా పెన్షన్లు రావాల్సి ఉందని మండల అభివృద్ధి అధికారి వనపర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఎలక్షన్ లోపు అర్హులైన ప్రతి ఒక్కరికి వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ, గీత కార్మిక పెన్షన్, చేనేత కార్మికులకు పెన్షన్ లను తప్పనిసరిగా అందిస్తామని ఎంపీడీవోకు లబ్ధిదారులకు ఎమ్మెల్యే తెలిపారు. మండల వ్యాప్తంగా మంజూరైన 505 పెన్షన్ల పత్రాలను ఊరికి పదిమంది చెప్పిన ఎమ్మెల్యే






చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ల పత్రాలను పం

చక్కని ఆరోగ్యం

గాయాలు అయిన వారు ఇలాంటి నీటిలోకి దిగితే ప్రమాదకరం..



మాంసాన్ని తినేసే బ్యాక్టీరియాగా పిలిచే కొన్ని రకాల సూక్ష్మజీవులు వేడెక్కుతున్న సముద్ర జలాల్లో వేగంగా విస్తరిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. ముఖ్యంగా విబ్రియో వల్నిఫికస్ అనే బ్యాక్టీరియా గాయాల ద్వారా శరీరంలోకి ప్రవేశించి తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. అరుదుగా సంభవించినప్పటికీ, ఈ ఇన్ఫెక్షన్ వేగంగా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉండటంతో సముద్రంలో ఈత కొట్టేవారు, మత్స్యకారులు, పచ్చి సముద్ర ఆహారం తినేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసాన్ని తినే బ్యాక్టీరియా అనే పదం వాస్తవానికి చర్మాన్ని తినేయడం అనే అర్థంలో కాదు. కొన్ని బ్యాక్టీరియాలు నెక్రోటైజింగ్ ఫాసియైటిస్ అనే అరుదైన తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించిన తర్వాత విషపదార్థాలను విడుదల చేసి చర్మం కింద ఉండే కణజాలంతోపాటు కండరాలు, నరాలు, రక్తనాళాలను దెబ్బతీస్తాయి. బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి చేరితే ఇతర అవయవాలకు కూడా వేగంగా వ్యాపిస్తుంది. చికిత్స అందకపోతే కొన్నిసార్లు 48 గంటల్లోనే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది. నెక్రోటైజింగ్ ఫాసియైటిస్‌కు సాధారణంగా గ్రూప్ ఎ స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా ప్రధాన కారణంగా ఉంటుంది. అయితే విబ్రియో వల్నిఫికస్ కూడా ఈ తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాల్లో ఒకటిగా ఉంది. అమెరికాలో ప్రతి ఏడాది సుమారు 150 నుంచి 200 వరకు విబ్రియో వల్నిఫికస్ ఇన్ఫెక్షన్లు నమోదవుతున్నప్పటికీ, వీటిలో సుమారు ఐదుగురిలో ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. యూరప్‌లోనూ ఈ ఇన్ఫెక్షన్ల సంఖ్య పెరుగుతున్నట్లు సమాచారం. విబ్రియో వల్నిఫికస్ ప్రధానంగా వేడిగా ఉండే సముద్రపు నీటిలో జీవిస్తుంది. సముద్రం, మంచినీరు కలిసే ఉప్పునీటి ప్రాంతాల్లోనూ ఇది కనిపిస్తుంది. సాధారణంగా వెచ్చని నెలల్లో ఇన్ఫెక్షన్లు ఎక్కువగా నమోదవుతాయి. సముద్రంలో ఈత కొట్టడం, చేపలు పట్టడం లేదా నీటిలోకి దిగిన సమయంలో శరీరంపై ఉన్న చిన్న గాయం, కోత లేదా పుండ్ల ద్వారా బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. సముద్రపు నీటిలో పట్టిన షెల్‌ఫిష్, ముఖ్యంగా ఆయిస్టర్లు వంటి సముద్ర ఆహారంలోనూ ఈ బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. వాటిని పచ్చిగా లేదా సరిగ్గా ఉడికించకుండా తినడం వల్ల ఆహార సంబంధిత ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే చేతిపై గాయం ఉన్నప్పుడు పచ్చి చేపలు లేదా సముద్ర ఆహారాన్ని శుభ్రం చేయడం, పట్టుకోవడం ద్వారా కూడా బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. వాతావరణ మార్పులు, సముద్రపు నీటి ఉష్ణోగ్రతలు పెరగడం కూడా ఈ బ్యాక్టీరియా వ్యాప్తికి అనుకూల పరిస్థితులను సృష్టిస్తున్నాయి. గతంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన విబ్రియో వల్నిఫికస్ ఇప్పుడు అమెరికా తూర్పు తీరంలోని మరిన్ని ఉత్తర ప్రాంతాల్లోనూ కనిపిస్తోంది. తూర్పు అమెరికాలో 1988 నుంచి 2018 మధ్య ఈ బ్యాక్టీరియాతో ఏర్పడే గాయాల ఇన్ఫెక్షన్లు ఎనిమిది రెట్లు పెరిగినట్లు ఒక అధ్యయనం వెల్లడించింది. వాతావరణ మార్పుల కారణంగా ఉత్తర యూరప్, బాల్టిక్ సముద్ర ప్రాంతాల్లోని తీర జలాలు కూడా వేడెక్కుతున్నాయి. దీంతో అక్కడ కూడా విబ్రియో బ్యాక్టీరియా వ్యాప్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

కవిరితో గోరింటాకు ఎరుపు!



అరచేత పెట్టుకున్న గోరింటాకు ఎర్రగా పండాలని కోరుకోని వారుంటారా? నిజానికి ఆకు పెరిగే నేల, సారాన్ని బట్టి దాని రంగు వస్తుంది. అయితే, రుబ్బే ఆకులో కాస్తంత కవిరి ముక్క కూడా వేసి చూడండి. ఎర్రగా పండుతుంది. కవిరికి కథ్థా, కాటేచు, ఖదిర, కాచు... ఇలా చాలా పేర్లే ఉన్నాయి. ఇది ఓ సహజ ఆయుర్వేద మూలిక. అకాసియా కాటెచు దీని శాస్త్రీయ నామం. చెట్టు బెరడు నుంచి చిన్న చిన్న ముక్కలుగా చేసి గంటల తరబడి మట్టి కుండల్లో వేసి ఉడకబెడతారు. ఆ కషాయాన్ని వడకట్టి చిక్కటి గుజ్జులా మారుస్తారు. ఈ మిశ్రమాన్ని చల్లార్చి నిల్వ ఉంచితే గడ్డకడుతుంది. దాన్నే బిళ్లలుగా, ముక్కలుగా కోసి అమ్ముతారు. దీన్ని గోరింటాకుతోపాటు తాంబూలంలో వక్క, సున్నంతో కలిపి వాడతారు. ఇంతకీ రంగు ఎలా వస్తుందనే కదా మీ సందేహం... కవిరిలో సహజంగా లభించే టానిన్లు గోరింటాకులో ఉండే లాసోన్ అనే వర్ణ పదార్థంతో కలిసి పనిచేస్తాయి.

దీని వల్ల మెహందీ ముదురు ఎరుపు రంగులోకి మారుతుంది. అంతేకాదు.... మామూలుగా గోరింటాకు కొన్ని రోజుల్లోనే వెలిసిపోతుంది. కవిరి కలిపితే మాత్రం... ఎక్కువ రోజులు ప్రకాశవంతంగా కనిపిస్తుంది. అంతేకాదు, ఆయుర్వేదం ప్రకారం – దీనికి యాంటీ బ్యాక్టీరియల్, యాంటీసెప్టిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. గోరింటాకుతో కలిపి పెట్టుకోవడం వల్ల చేతులపై ఉండే బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. గోళ్లకు రక్షణగానూ ఉంటాయి. కవిరి ఒంట్లో వేడినీ తగ్గించగలదట. దీన్ని రుబ్బిన వెంటనే కాకుండా ఓ గంట పక్కనపెట్టి ఆ తర్వాత పెట్టుకుంటే మంచి ఫలితం వస్తుంది. అయితే, ఎంత ఆయుర్వేదం అయినప్పటికీ దేన్నీ అతిగా వాడకూడదన్న సూత్రాన్ని మర్చిపోవద్దు.

వాటిని తొలగించుకోవాలంటే..!

అవాంఛిత రోమాలు మహిళల అందాన్ని దెబ్బతీస్తుంటాయి. ముఖ్యంగా పైపెదవి, గడ్డం, కొంతమందికి బుగ్గల పైనా ఇవి పెరుగుతుంటాయి. ఫలితంగా ఎదురయ్యే అసౌకర్యాన్ని దూరం చేసుకోవడానికి చాలామంది వ్యాక్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తుంటారు. అయితే సహజసిద్ధమైన పద్ధతులను పాటించి కూడా ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసానికి.. పది టేబుల్‌స్పూన్ల నీళ్లు చేర్చి కలుపుకోవాలి. ఇది కాస్త చిక్కపడే దాకా మరిగించుకొని చల్లార్చుకోవాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ గ్రోత్ దిశలో అప్లై చేసి, వ్యతిరేక దిశలో తొలగించుకోవాలి. రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసం తీసుకొని.. దానికి టేబుల్‌స్పూన్ తేనె కలుపుకోవాలి. దీన్ని ఐదు నిమిషాల పాటు వేడి చేస్తే చిక్కబడుతుంది. ముందు వెంట్రుకలు ఉన్న చోట కార్న్‌స్టార్చ్ అప్లై చేసుకొని.. చల్లారిన చక్కెర మిశ్రమాన్ని వెంట్రుకలు మొలిచే దిశలో అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత ఒక కాటన్ క్లాత్ సహాయంతో వ్యతిరేక దిశలో తొలగించుకోవాలి. టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, నిమ్మరసం తీసుకొని.. దానికి ఐదు టేబుల్‌స్పూన్ల బంగాళాదుంప రసం కలుపుకోవాలి. మరోవైపు రాత్రంతా నానబెట్టిన శెనగపప్పును పేస్ట్ చేసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని సమస్య ఉన్న చోట అప్లై చేసుకోవాలి. ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. అయితే ఈ చిట్కా ఈ చిట్కా అవాంఛిత రోమాలను తొలగించే ప్రక్రియలో వాటిని బలహీనపరచడానికి ఉపయోగపడుతుందట. అయితే ఈ చిట్కాల వల్ల ఆశించిన ఫలితం లేకపోయినా, వీటిని పాటించేంత ఓపిక, సమయం లేవనుకున్నా; ఇతర దుష్ప్రభావాలేమైనా ఎదురైనా.. చర్మ సంబంధిత నిపుణుల్ని సంప్రదించి ఆరోగ్యకరమైన పద్ధతుల్లో తగిన చికిత్స తీసుకోవడం మంచిది.



వానల వేళ... అందం జాగ్రత్త!

వాన చినుకులు పడటం ఆలస్యం... అప్పటి దాకా వేడి కారణంగా కలిగిన చిరాకంతా పోతుంది. అందుకే చూస్తూ, హాయిగా వాటిలో తడుస్తూ ఆనందిస్తాం. కానీ జాగ్రత్త! ఎండలే కాదు... వర్షాల వేళా చర్మం, కురులకు కలిగే హాని తక్కువేం కాదు. ఈకాలం వాతావరణంలోని తేమ జిడ్డుని పెంచుతుంది. అంతేనా, చర్మరంధ్రాలు మూసుకుపోయి యాక్నే రావడానికి కారణమవుతుంది. కాబట్టి, స్కిన్ కేర్ తప్పనిసరి. రెండు పూటలా ముఖాన్ని తప్పక శుభ్రం చేసుకోవాలి. అయితే మీ చర్మానికి తగ్గ జెంటిల్ క్లెన్సర్‌ని వాడాలి. వాతావరణం తేమగా ఉంది కదా... మాయిశ్చరైజర్ అవసరం లేదు అనుకోవద్దు. తేలికపాటి, నాన్ కమడోజెనిక్ క్రీములు రాయాలి. చల్లగా ఉన్నా యూవీ కిరణాల ప్రభావం ఉంటుంది. అందుకని కనీసం 30 ఎస్‌పీఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్‌ని రొటీన్‌లో భాగం చేసుకోవాలి. మృతకణాలు చర్మరంధ్రాల్ని మూసుకుపోయేలా చేస్తాయి. కాబట్టి, వారానికోసారి స్క్రబ్ చేయడం తప్పనిసరి చేసుకోండి. వానలో తడిస్తే వీలైనంత త్వరగా దుస్తులు మార్చుకోవడం, తడిలేకుండా చూసుకోవాలి. లేదంటే ఇన్‌ఫెక్షన్ల బారిన పడే ప్రమాదముంది. చల్లదనానికి బద్ధకంగా అనిపిస్తుంది కానీ... తలస్నానాన్ని అశ్రద్ధ చేయొద్దు. వారానికి కనీసం రెండుసార్లు మైల్డ్ షాంపూతో తప్పక చేయాలి. కండిషనర్ కూడా వాడితే మేలు. తడిగా ఉన్నప్పుడు బిగుతుగా జడ వేయొద్దు. పూర్తిగా ఆరాకే వేసుకోవాలి. లేదంటే చుండ్రు, ఇన్‌ఫెక్షన్లకు దారితీసి కురులు రాలే ప్రమాదముంది. తలస్నానానికి కనీసం అరగంట ముందైనా గోరువెచ్చని కొబ్బరి లేదా బాదం నూనెతో తలకి మసాజ్ చేస్తే మేలు. అయితే ఈ కాలం రాత్రంతా నూనె మాత్రం పెట్టి ఉంచకూడదు.


తడి తలతో పడుకోవద్దు. తువాలు, దువ్వెనలను పంచుకోవద్దు... ఇన్‌ఫెక్షన్లకు దారి తీయొచ్చు. అలాగే, ఈ కాలం విటమిన్ సి ఎక్కువగా ఉండే నారింజ, జామ, కివీ వంటి పండ్లను తీసుకోవాలి. నీళ్లూ తగినంతగా తాగాలి. ఇవి ఆరోగ్యానికే కాదు... చర్మానికీ మేలు చేస్తాయి. గుడ్డు, చేప, పప్పుదినుసులు, నట్స్, సీడ్స్ వంటివీ చేర్చుకోండి. వీటిల్లోని ప్రొటీన్, ఐరన్, బయోటిన్, జింక్ కురులకు మేలు చేస్తాయి.



భారత మార్కెట్‌లో విచ్చలవిడిగా నకిలీ జీఎల్‌పీ-1 మందులు..

ఊబకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఈ విషయాన్ని వైద్య రంగం గుర్తించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా చికిత్సా విధానాలు, ప్రభుత్వ విధానాలు, పెట్టుబడుల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఈ మార్పుకు ప్రధాన కారణంగా జీఎల్‌పీ–1 మందులు నిలుస్తున్నాయి. బరువు నియంత్రణ, మధుమేహ నియంత్రణతో పాటు గుండె సంబంధిత ప్రమాదాలను తగ్గించడంలో ఇవి వైద్యపరంగా గణనీయమైన ఫలితాలను అందిస్తున్నాయి. జీఎల్‌పీ–1 మందులకు డిమాండ్ వేగంగా పెరుగుతున్న సమయంలో, వాటికి సంబంధించిన పేటెంట్ల గడువు కూడా ముగుస్తోంది. దీంతో ఈ రంగంలో తదుపరి దశ రోగుల నమ్మకాన్ని ఎలా కాపాడుకోవాలనే అంశంపై ఆధారపడనుంది. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికి పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత కారణంగా ఆరోగ్య వ్యవస్థలు ఊబకాయాన్ని ఒక కీలక వైద్య సమస్యగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జీఎల్‌పీ–1 చికిత్సలు కీలకంగా మారాయి. ఇవి కేవలం బరువు తగ్గడం, టైప్–2 మధుమేహం నియంత్రణకే పరిమితం కాకుండా గుండె సంబంధిత ప్రమాదాలను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతున్నాయి. దీంతో పరస్పరం సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యలను ఒకే చికిత్సా వర్గం ద్వారా లక్ష్యంగా చేసుకునే అవకాశం వైద్యులకు లభించింది. ప్రభుత్వాలు, ఆరోగ్య వ్యవస్థలు కూడా ఈ మార్పును గుర్తించాయి. అమెరికాలో ఆహారం, ఔషధాల పరిపాలనా సంస్థ ఆమోదించిన ఊబకాయం చికిత్సా జీఎల్‌పీ–1 మందులకు మెడికెయిడ్ ప్రిస్క్రిప్షన్లు 2019 నుంచి 2024 మధ్య ఏకంగా 546 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల జీఎల్‌పీ–1 మందులు ఎంత వేగంగా ప్రధాన చికిత్సా విధానంగా మారుతున్నాయో చూపిస్తోంది. మార్కెట్ విశ్లేషకుల అంచనాల ప్రకారం 2035 నాటికి ప్రపంచ జీఎల్‌పీ–1 మార్కెట్ 190 బిలియన్ అమెరికన్ డాలర్లను దాటే అవకాశం ఉంది. ఈ గణాంకాలు ఔషధ తయారీ సంస్థలు, పెట్టుబడిదారులు, నియంత్రణ సంస్థల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఫలితంగా ఈ మార్కెట్లో వేగవంతమైన నిర్మాణాత్మక మార్పులకు పరిస్థితులు సిద్ధమవుతున్నాయి. ఐక్యూవీఐఏ అంచనా ప్రకారం 2026 కీలక సంవత్సరంగా మారనుంది. భారత్ వంటి మార్కెట్లలో సెమాగ్లూటైడ్ పేటెంట్ల గడువు ముగియడం ప్రారంభం అయింది. పేటెంట్ల గడువు ముగిసిన తర్వాత జనరిక్, తదుపరి తరం ఔషధ తయారీ సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. తయారీ రంగంలో పోటీ పెరగడం వల్ల ధరలు తగ్గి, ప్రస్తుతం అధిక ధరల కారణంగా ఈ మందులకు దూరంగా ఉన్న ప్రజలకు ఇవి మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికే పలు సంస్థలు జనరిక్ మందులను విక్రయిస్తుండగా, రానున్న రోజుల్లో మరిన్ని ఔషధాలు అందుబాటులోకి రానున్నాయి.

బ్రెజిల్ ఇప్పటికే ఈ మార్పు ఎలా ఉంటుందో చూపించింది. అక్కడ పేటెంట్ గడువు ముగిసిన తర్వాత ఐదు కొత్త ఇంజెక్టబుల్ సెమాగ్లూటైడ్ ఉత్పత్తులకు అనుమతులు లభించాయి. ప్రత్యేక హక్కుల అడ్డంకులు తొలగినప్పుడు మార్కెట్లు ఎంత వేగంగా విస్తరించగలవో ఈ పరిణామం వెల్లడించింది. భారత్ కూడా ఇలాంటి కీలక మలుపు వద్ద నిలిచింది. తయారీ, ఔషధ సూత్రీకరణలో నమ్మకమైన ఆవిష్కరణ కేంద్రంగా ఎదగడానికి దేశానికి ఇది మంచి అవకాశం. భారత్‌లో ఇప్పటికే ఉన్న ఔషధ తయారీ మౌలిక వసతులు పెద్ద స్థాయిలో ఉత్పత్తిని పెంచేందుకు అనుకూలంగా ఉన్నాయి. అయితే అదే సమయంలో రోగులు, నియంత్రణ సంస్థలు కోరే నాణ్యత ప్రమాణాలను కూడా తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.



ఐరన్ లోపంతో థైరాయిడ్‌పై ప్రభావమా? ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు



శరీరంలో థైరాయిడ్ ఆరోగ్యం, ఐరన్ స్థాయిలు అనేక రోజువారీ శారీరక విధులతో సన్నిహితంగా సంబంధం కలిగి ఉంటాయి. వీటిలో ఏదైనా అసమతుల్యంగా ఉన్నప్పుడు అలసట, జుట్టు రాలడం, చలి ఎక్కువగా అనిపించడం, నిద్ర సరిగా లేకపోవడం, మెదడు మందగించినట్లుగా అనిపించడం లేదా బరువులో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాల్లో కొన్ని ఒకదానితో ఒకటి పోలి ఉండటం వల్ల ఒక్క పరీక్ష ఫలితాన్ని మాత్రమే చూసి అసలు సమస్యను గుర్తించకుండా ఉండే అవకాశం ఉంటుంది. పోషకాహార నిపుణులు తెలిపిన ప్రకారం.. థైరాయిడ్ పరీక్షల్లో వచ్చే సంఖ్యలను మాత్రమే పరిశీలించడం కంటే, పూర్తి ఐరన్ ప్యానెల్‌తోపాటు థైరాయిడ్ సూచికలను పరిశీలించడానికే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. థైరాయిడ్ హార్మోన్ల తయారీలో కీలకమైన ఓ ఎంజైమ్‌కు ఐరన్ అవసరమని వివరించారు. అందువల్ల శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినప్పుడు థైరాయిడ్ పనితీరుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంలో నిల్వగా ఉన్న ఐరన్‌కు సూచికగా ఉండే ఫెరిటిన్ స్థాయిని ప్రస్తావించారు. ఫెరిటిన్ తగ్గినప్పుడు టీఎస్‌హెచ్ పెరుగుతుంది. థైరాయిడ్ పనితీరుకు జీర్ణాశయంలోని ఆమ్లం, ఐరన్ శోషణతోనూ సంబంధం ఉంటుంది. అలాగే ఐరన్ స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల అధికంగా రుతుస్రావం జరిగే అవకాశం ఉంటుంది. దాంతో శరీరం నుంచి మరింత ఐరన్ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఫెరిటిన్ స్థాయిలు తగ్గడం, థైరాయిడ్ పనితీరు మందగించడం, టీఎస్‌హెచ్ పెరగడం, కడుపులో ఆమ్లం తగ్గడం, అధికంగా రుతుస్రావం కావడం, తద్వారా ఫెరిటిన్ మరింత తగ్గడం వంటి పరిణామాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఒక్క రక్త పరీక్షలోని ఒక సంఖ్యను మాత్రమే పరిశీలించడం ద్వారా పూర్తి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోవడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఫెరిటిన్‌కు 70 నుంచి 100 నానోగ్రాములు ప్రతి మిల్లీలీటర్‌కు, సీరమ్ ఐరన్‌కు 85 నుంచి 130 మైక్రోగ్రాములు ప్రతి డెసీలీటర్‌కు, టీఎస్‌హెచ్‌కు 0.8 నుంచి 2.3 మిల్లీ ఇంటర్నేషనల్ యూనిట్లు ప్రతి లీటర్‌కు, యాంటీ–టీపీఓకు 0 నుంచి 6.8 ఇంటర్నేషనల్ యూనిట్లు ప్రతి మిల్లీలీటర్‌కు, యాంటీ–టీజీకి 0 నుంచి 1 ఇంటర్నేషనల్ యూనిట్ ప్రతి మిల్లీలీటర్‌కు మార్గదర్శక స్థాయిలుగా సూచిస్తారు. అయితే ఇవి మార్గదర్శకంగా ఉపయోగించే స్థాయిలే తప్ప, అందరికీ వర్తించే సార్వత్రిక వైద్య లక్ష్య స్థాయిలు కావు. వివిధ ప్రయోగశాలల్లో సూచించే సాధారణ స్థాయిలు మారుతాయి. అలాగే థైరాయిడ్, ఐరన్ పరీక్షల ఫలితాలను లక్షణాలు, వైద్య చరిత్ర, ఇతర పరీక్షల ఫలితాలతో కలిపి వైద్య నిపుణులు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఏదైనా పరీక్షలో స్థాయి తక్కువగా లేదా ఎక్కువగా ఉందని మాత్రమే ఆధారంగా చేసుకుని స్వయంగా చికిత్స ప్రారంభించడం కాకుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

సెన్సెక్స్ ▼ 81,592.45

నిఫ్టీ ▼ 25,144.30

గోల్డ్ 1,35,809 (10 గ్రాములు)
సిల్వర్ 1,78,000 (1 కిలో)
చమురు 8,346 (రూ. బ్యారెల్)

యూస్ డాలర్ $ 94.2400
బ్రిటన్ పౌండ్ £ 124.4628
యూరో € 103.8619
జపాన్ యెన్ ¥ 0.5879

ఎస్ బి ఐ రూ. 1,992.90
NTPC రూ. 3,937.70
Bharti Airtel రూ. 2,106.00
Grasim రూ. 3,034.00
Hindalco రూ. 943.60
Tata Motors Passenger Vehicles రూ. 287.40



భారత ఈక్విటీల్లో 84,290 కోట్ల పెట్టుబడి



లగాతార్ రెండు నెలల అమ్మకాల తర్వాత విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్పీఐ) మళ్లీ భారతీయ షేర్ మార్కెట్‌లో కొనుగోలుదారులుగా మారారు. నవంబర్ తొలి 13 రోజుల్లోని 9 ట్రేడింగ్ సెషన్లలో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్‌లో 84,290 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. ఈ కొనుగోళ్ల వల్ల బెంచ్‌మార్క్ ఇండెక్స్ నిఫ్టీ 25,000 స్థాయిని దాటి పైకి వెళ్లింది. గ్లోబల్ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) షేర్లలో అమ్మకాలు, ముడి చమురు ధరలు తగ్గడం వల్ల విదేశీ ఇన్వెస్టర్ల ధోరణి మారింది. అంతకు ముందు రెండు నెలల్లో ఎఫ్పీఐలు ₹70,704 కోట్లు ఉపసంహరించుకున్నారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం నవంబర్ 2 నుంచి 13 మధ్య విదేశీ ఇన్వెస్టర్లు 84,290 కోట్ల షేర్లు కొన్నారు. ఈ తాజా కొనుగోళ్లతో 2026లో భారత ఈక్విటీల నుంచి ఎఫ్పీఐ మొత్తం ఉపసంహరణ సుమారు 2.1 లక్షల కోట్లకు తగ్గింది. కొన్ని వారాల క్రితం ఈ మొత్తం సుమారు 3 లక్షల కోట్లుగా ఉంది. విదేశీ ఇన్వెస్టర్ల తిరిగి రాకకు 3 ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. 6 రంగాల్లో విదేశీ పెట్టుబడి ఎక్కువగా వచ్చింది. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయకుమార్ ప్రకారం, పలు ప్రధాన రంగాల కొనుగోళ్లతో ఈ రికవరీ వచ్చింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, టెలికాం, క్యాపిటల్ గూడ్స్, ఫార్మా, ఆటోమొబైల్ షేర్లలో అత్యధిక విదేశీ పెట్టుబడి వచ్చింది.

ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ఉండాలి...

ఎఫ్ఐఐ కొనుగోళ్లు కీలకం

షేర్ మార్కెట్‌లో ఈ వారం గణనీయమైన ఒడిదుడుకులు కనిపించవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ వారం మార్కెట్ దిశను ఐదు ముఖ్యమైన అంశాలు నిర్ణయిస్తాయని విశ్లేషకులు చెబుతున్నారు. వాటిలో హోల్‌సేల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోలుఅమ్మకాలు ప్రధానమైనవి. వెల్త్‌వ్యూ అనలిటిక్స్ డైరెక్టర్ హర్షభ్ షా ప్రకారం, రాబోయే వారంలో మార్కెట్‌పై



మందగమనం ఆధిపత్యం చెలాయించవచ్చు. షా ప్రకారం, నిఫ్టీ కిందివైపు కదలిక చూపవచ్చు. మంగళవారం, 17 నవంబర్ సెషన్ అత్యంత కీలకంగా ఉంటుంది. నిఫ్టీ మంగళవారం గరిష్ట స్థాయిని బలంగా దాటితే మార్కెట్‌లో మళ్లీ ఉత్సాహం రావచ్చు. అది మంగళవారం కనిష్ట స్థాయి కిందకు జారితే అమ్మకాల ఒత్తిడి పెరగవచ్చు. ట్రేడర్లు పెద్ద నిర్ణయం తీసుకునే ముందు ఈ స్థాయిల విచ్చిన్నం కోసం వేచి చూడాలి. నిఫ్టీకి సపోర్ట్ జోన్‌లు 25,100, 25,054, 25,000, 24,800 వద్ద ఉన్నాయి. సపోర్ట్ అంటే షేరు లేదా ఇండెక్స్ కిందపడకుండా ఆగే స్థాయి. ఆ స్థాయిల వద్ద కొనుగోళ్లు పెరిగితే ధర సులభంగా కిందకు వెళ్లదు. అక్కడ కొనుగోలు అవకాశం లభించవచ్చు. రెసిస్టెన్స్ జోన్‌లు 25,200, 25,246, 25,300 వద్ద ఉన్నాయి. రెసిస్టెన్స్ అంటే పైకి వెళ్లడానికి అడ్డు వచ్చే స్థాయి. నిఫ్టీ ఆ జోన్‌ను దాటితే తేజీ రావచ్చు. ఇప్పుడు మార్కెట్ దిశను నిర్ణయించే ఐదు అంశాలను చూద్దాం. మొదటిది విదేశీ ఇన్వెస్టర్ల (FII) నిరంతర కొనుగోళ్లు. శుక్రవారం వరుసగా పదో ట్రేడింగ్ సెషన్‌లో కూడా FII నికర కొనుగోలుదారులుగా నిలిచారు. అక్టోబర్ చివరి నుంచి వారు భారత మార్కెట్‌లో సుమారు 89,515 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారు. 2026 ప్రారంభ 10 నెలల్లో FII రికార్డు స్థాయిలో 2.95 లక్షల కోట్ల రూపాయల షేర్లు అమ్మారు, దాంతో మార్కెట్‌పై భారీ ఒత్తిడి ఏర్పడింది.

తొందరపడకుండా నిర్ణయం తీసుకోవాలి



నవంబర్ 12న ఎన్విడియా సీఈఓ, బోర్డు సభ్యుడిగా జెన్సన్ హువాంగ్ రాజీనామా చేశారు. ఒక అనుమానిత చైనా గూఢచారితో, తనకు రిపోర్ట్ చేసే ఉద్యోగితో ఆయనకు వివాహేతర సంబంధాలున్నాయనే వార్తల మధ్య ఈ నిర్ణయం వెలువడింది. ఏఐ బూమ్ మధ్యలో ఉన్న సంస్థకు ఈ ఆరోపణలు అవాంతరంగా మారాయని చాలామంది అభిప్రాయపడ్డారు. అయితే ఎన్విడియా ఈ స్థితికి చేరడంలో హువాంగ్ నాయకత్వమే కీలకమని మరికొందరు వాదించారు. ఆయనను మరొకరితో భర్తీ చేస్తే ప్రపంచంలో రెండో అత్యధిక విలువైన ఈ కంపెనీకి నష్టం కలగవచ్చని కొందరు హెచ్చరించారు. హువాంగ్‌కు మద్దతు ఇచ్చినవారిలో వేలాది ఎన్విడియా ఉద్యోగులు, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఉన్నారు. ఎన్విడియాలోని ఇద్దరు ప్రధాన పెట్టుబడిదారులు కూడా బహిరంగంగా ఆయనకు మద్దతు తెలిపారు. ఆయన తిరిగి నాయకత్వంలోకి రావడాన్ని బోర్డు పరిశీలించాలని వారు కోరారు. ఆల్టిమీటర్ క్యాపిటల్ సీఈఓ బ్రాడ్ గెర్స్‌నర్ ఎక్స్ వేదికపై చేసిన పోస్టులో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్విడియా భవిష్యత్ నాయకత్వంపై నెమ్మదిగా, కొలతతో కూడిన, ఆలోచనాత్మక ప్రక్రియ చేపట్టాలని ఆయన బోర్డును కోరారు. ఈ లేఖపై అట్రెయిడ్స్ మేనేజ్‌మెంట్‌కు చెందిన గావిన్ బేకర్ కూడా సంతకం చేశారు. సీఎన్‌బీసీ ప్రకారం, ఆల్టిమీటర్ తాజా ఎస్ఈసీ ఫైలింగ్‌లో ఎన్విడియాయే దానికి అతిపెద్ద వెల్లడించిన ఈక్విటీ హోల్డింగ్. జూన్ 30 నాటికి దాని వద్ద 9.4 మిలియన్ షేర్లు ఉండగా వాటి విలువ సుమారు 1.9 బిలియన్ డాలర్లు. అట్రెయిడ్స్ జూన్ చివరి నాటికి 1.2 మిలియన్ షేర్లు కలిగి ఉంది, వాటి విలువ సుమారు 250 మిలియన్ డాలర్లు. గెర్స్‌నర్ పబ్లిక్ కంపెనీలు, ప్రైవేట్ స్టార్టప్‌లలో సుమారు 20 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తున్నారు. గూగుల్, ఓపెన్‌ఏఐ, బైట్‌డ్యాన్స్, ఆంత్రోపిక్ వంటి సంస్థల్లో కూడా గెర్స్‌నర్ పెట్టుబడులు ఉన్నాయి.

ఇండియన్ ఓవర్సీస్ వడ్డీ లభిస్తుంది...



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (IOB) తన 444 రోజుల టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ మార్పులు 10 నవంబర్ నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. గరిష్ఠంగా 15 బేసిస్ పాయింట్ల మేర రేట్లు పెరిగాయి. నాన్‌కాలబుల్ డిపాజిట్లపై ఇప్పుడు 6.85 శాతం వడ్డీ లభిస్తుంది. కాలబుల్ డిపాజిట్లు, ఎన్ఆర్ఈ డిపాజిట్లపై రేట్లు 6.75 శాతానికి సవరించారు. బ్యాంక్ అసెట్ లయబిలిటీ కమిటీ (ALCO) సమీక్ష తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. కాలబుల్ డిపాజిట్ రేటు 6.60 శాతం నుంచి 6.75 శాతానికి పెరిగింది. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం వడ్డీ లభిస్తుంది. 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.75 శాతం వడ్డీ ఇస్తారు. ఇతర కాలవ్యవధుల డిపాజిట్ రేట్లు మారలేదు. ఎన్ఆర్ఓ రిటైల్ టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు కూడా యథాతథంగా ఉన్నాయి. IOB 1937 ఫిబ్రవరిలో స్థాపితమైంది. 1969లో భారత ప్రభుత్వం జాతీయం చేసిన 14 ప్రధాన బ్యాంకుల్లో ఇది ఒకటి. బ్యాంకుకు దేశవ్యాప్తంగా 3,542 బ్రాంచ్‌లు ఉన్నాయి.

విమానయాన సంస్థలకు ఊరటనిస్తుంది



మహారాష్ట్ర ప్రభుత్వం విమాన ఇంధనం ఏటీఎఫ్‌పై 7 శాతం వ్యాట్‌ను ఏప్రిల్ 14 వరకు పొడిగించింది. మే నెలలో ప్రకటించిన ఈ రాయితీ పన్ను గడువు నవంబర్ 14న ముగియాల్సి ఉంది. తాజా నోటిఫికేషన్‌ను నవంబర్ 12న జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ మేరకు మహారాష్ట్ర విలువ ఆధారిత పన్ను చట్టం 2002లోని సెక్షన్ 9 ఉపవిభాగం (1) ప్రకారం చర్యలు తీసుకుంది. ఇంతకుముందు మే 14న ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, మే 15 నుంచి నవంబర్ 14 వరకు 7 శాతం పన్ను అమల్లో ఉండేది. ఈ నిర్ణయాన్ని నోటిఫికేషన్ స్వయంగా వివరించింది. మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు ఆరు నెలల పాటు అమలులోకి వచ్చింది. దీనికి ముందు పన్ను నిర్మాణంలో 18 శాతం పన్ను ముంబై, నవీ ముంబై, పూణే విమానాశ్రయాల్లో వర్తించేది. ఏటీఎఫ్ విమానయాన సంస్థల మొత్తం నిర్వహణ ఖర్చులో సుమారు 40 నుంచి 50 శాతం వరకు ఉంటుంది. అందుకే ఇంధన పన్ను తగ్గింపు సంస్థలపై ఖర్చు భారాన్ని కొంత తగ్గిస్తుంది. అయితే ఈ ప్రయోజనం ఇతర నిర్వహణ ఖర్చులపై కూడా ఆధారపడి ఉంటుంది. ప్రపంచ చమురు ధరలు పెరగడం, పశ్చిమాసియా సంఘర్షణ విమానయాన కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం ఈ నిర్ణయానికి నేపథ్యంగా నిలిచాయి. ఈ పరిణామాలు సంస్థల నిర్వహణ వ్యయాన్ని పెంచాయి. ప్రస్తుత పొడిగింపుతో విమానయాన సంస్థలు తక్కువ పన్ను రేటుతో ఇంధనం కొనసాగించగలవు. తదుపరి గడువు ఏప్రిల్ 14, 2027గా నిర్ణయించారు.



స్టీఫెన్ థాంప్సన్ స్పిన్నింగ్ వీల్ కిక్ నాకౌట్‌తో రిటైర్మెంట్ ప్రకటించారు



స్టీఫెన్ థాంప్సన్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగిన యూఎఫ్సీ 334లో ఎమోషనల్ వీడ్కోలుతో ఎమ్ఎమ్ఏ నుంచి అధికారికంగా రిటైర్ అయ్యారు. మాజీ వెల్టర్‌వెయిట్ టైటిల్ ఛాలెంజర్ మూడో రౌండ్‌లో 2:54 వద్ద చార్లెస్ రాడ్బ్రేను నాకౌట్ చేసి తన చివరి అద్భుత విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయం ఆయన వరుసగా మూడు ఓటముల పరంపరకు ముగింపు పలికింది. 2012లో అన్‌డిఫీటెడ్ కిక్‌బాక్సర్‌గా యూఎఫ్సీలో అడుగుపెట్టిన థాంప్సన్ రిటైర్మెంట్ ప్రకటిస్తూ ఆక్టగాన్‌లో తన గ్లవ్స్ వదిలేశారు. 43 ఏళ్ల ఆయన ప్రకటన

జపాన్ మాస్టర్స్ టైటిల్ గెలిచిన లక్ష్య సేన్

వరుసగా రెండో టైటిల్ గెలిచిన లక్ష్య సేన్

కుమమోటో [జపాన్], నవంబర్ 15: జపాన్ మాస్టర్స్ టైటిల్ గెలిచిన తర్వాత భారత షట్లర్ లక్ష్య సేన్ తన ఆత్మవిశ్వాసమే వరుసగా రెండు టైటిళ్లకు కారణమని చెప్పారు. ఆయన ఇప్పుడు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో చోటు ఖాయం చేసుకోవడానికి హాంకాంగ్ ఓపెన్‌పై దృష్టి పెట్టారు. లక్ష్య సేన్ ఈ ఏడాది బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో మంచి ప్రదర్శనను కొనసాగిస్తున్నారు. ఆదివారం



జరిగిన ఫైనల్‌లో ఆయన జపాన్ మాస్టర్స్ టైటిల్ గెలిచారు. పారిస్ ఒలింపిక్స్ 2024 సెమీఫైనలిస్ట్ అయిన లక్ష్య సేన్, జపాన్‌కు చెందిన కోకీ వతనాబేను 13 21, 2118, 2114 తేడాతో 64 నిమిషాల్లో ఓడించారు. తొలి గేమ్ ఓడిపోయిన తర్వాత ఆయన పుంజుకుని విజయం సాధించారు. మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ, ఇక్కడ టైటిల్ గెలవడం చాలా సంతోషంగా ఉందని లక్ష్య సేన్ అన్నారు. గత ఏడాది ఇక్కడ సెమీఫైనల్‌కు చేరుకున్నానని, ఈసారి మెరుగైన ఫలితాలు సాధించానని ఆయన చెప్పారు. ఇది హైలో ఓపెన్ తర్వాత తన రెండో టైటిల్ అని లక్ష్య సేన్ తెలిపారు. వరుస విజయాలను కొనసాగించాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. స్టేడియంలో గాలి వీస్తున్నప్పటికీ రెండో గేమ్‌లో ఆత్మవిశ్వాసంతో ఆడానని ఆయన వివరించారు. తొలి ర్యాలీల్లో కొన్ని సులభమైన లిఫ్ట్‌లు ఇవ్వడంతో ప్రత్యర్థి షటిల్‌ను స్మాష్ చేయగలిగాడని లక్ష్య సేన్ చెప్పారు. రెండు, మూడు గేమ్‌లలో మంచి లెంగ్త్ ఇవ్వడానికి, కొంచెం దూకుడుగా ఆడటానికి ప్రయత్నించానని ఆయన అన్నారు. పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో టాప్8లో చోటు సాధించడం తన లక్ష్యమని ప్రకటించారు. ఈ టోర్నమెంట్ ఆ ర్యాంకింగ్ పాయింట్లకు సహాయపడుతుందని లక్ష్య సేన్ అన్నారు. నవంబర్ 17 నుంచి జరిగే హాంకాంగ్ ఓపెన్ తన ఇంకో టోర్నమెంట్ అని, ఇప్పుడు దానిపై దృష్టి పెట్టానని ఆయన చెప్పారు. డిసెంబర్ 9 నుంచి 13 వరకు చైనాలో బీడబ్ల్యూఎఫ్ ఫైనల్స్ జరగనుంది. అందులో ప్రతి విభాగంలో టాప్ 8 ఆటగాళ్లు, జంటలు పాల్గొంటారు. గత ఏడాది ఈ టోర్నమెంట్‌లో లక్ష్య సేన్ సెమీఫైనల్‌కు చేరి, హోమ్ ఫేవరెట్ కెంటా నిషిమోటో చేతిలో మూడు గేమ్‌లలో ఓడిపోయారు. ఈ ఏడాది ఆయన ఆల్ ఇంగ్లండ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచారు. లక్ష్య సేన్ ఇటీవలి విజయాలతో టాప్8లో చోటుకు దగ్గరయ్యారు.

మలింగ అరుదైన ఘనత సాధించారు



వన్డే వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ తీయడం ఏ బౌలర్‌కైనా అరుదైన ఘనతగా పరిగణించబడుతుంది. టోర్నీ చరిత్రలో చాలా మంది దిగ్గజ బౌలర్లు వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసి తమ ముద్ర వేశారు. అయితే శ్రీలంక పేస్ బౌలర్ లసిత్ మలింగ మాత్రమే వరల్డ్ కప్‌లో రెండుసార్లు హ్యాట్రిక్ తీసి ఈ ఘనత సాధించారు. ఇప్పటివరకు వరల్డ్ కప్‌లో మొత్తం 11 హ్యాట్రిక్‌లు నమోదయ్యాయి. మరే ఇతర బౌలర్ ఈ ఘనతను పునరావృతం చేయలేకపోయాడు. వన్డే వరల్డ్ కప్‌లో మొదటి హ్యాట్రిక్ భారత మాజీ పేసర్ చేతన్ శర్మ తీశారు. ఆయన 31 అక్టోబర్ 1987న న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో కేన్ రూథర్‌ఫోర్డ్, ఇయాన్ స్మిత్, ఇవన్ చాట్‌ఫీల్డ్ వరుసగా మూడు బంతుల్లో ఔటయ్యారు. తర్వాత 1999 వరల్డ్ కప్‌లో సక్లైన్ ముస్తాక్, 2003 వరల్డ్ కప్‌లో చమిందా వాస్ హ్యాట్రిక్‌లు తీశారు. 2003 వరల్డ్ కప్‌లోనే ఆస్ట్రేలియా బ్రెట్ లీ కెన్యాపై హ్యాట్రిక్ తీసి ఈ జాబితాలో చేరారు. మలింగ తన మొదటి వరల్డ్ కప్ హ్యాట్రిక్‌ను 2007 వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికాపై సాధించారు. ఆ మ్యాచ్‌లో షాన్ పొలాక్, ఆండ్రూ హాల్, జాక్ కలిస్ వరుసగా ఔటయ్యారు.

అర్ధశతకంతో భారత్ విజయం

ఆర్యవీర్ గాయంతోనూ 50 బంతుల్లో అర్ధశతకం, విరాట్ కోహ్లీ శైలిలో సంబరం జరుపుకున్నారు

ఇండియా అండర్19 జట్టు ఆసియా కప్ గెలుపులో వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కీలక పాత్ర పోషించారు. పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్‌లో ఆయన 50 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ శైలిలో బ్యాట్‌తో సమాధానమిచ్చే సంబరాన్ని జరుపుకున్నారు. ఆయన ఈ అంచనా శైలి చూసి అభిమానులకు కోహ్లీ గుర్తుకు వచ్చారు. ఆర్యవీర్ సెహ్వాగ్ కేవలం పరుగులు



మాత్రమే చేయలేదు, కష్ట సమయంలో ఓపిక, ధైర్యం కూడా చూపించారు. పాకిస్తాన్ పేసర్ అలీ రజా వేసిన అంతర్గత బంతి ఆయన ముంజేతికి తగిలింది. నొప్పితో ఇబ్బంది పడిన ఆయనకు ఫిజియో మైదానంలోకి రావాల్సి వచ్చింది. చేతికి కట్టు కట్టినప్పటికీ ఆర్యవీర్ బ్యాటింగ్ కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. గాయం తర్వాత తదుపరి బంతికే ఆయన అద్భుతమైన బౌండరీ బాదారు. బ్యాటింగ్ సమయంలో ఆర్యవీర్‌కు ఇబ్బంది ఎదురైనా ఆయన ఆక్రమణ శైలి వదలలేదు. కెప్టెన్ లక్ష్య రాయచందానీతో కలిసి ఆయన మొదటి వికెట్‌కు 97 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. ఆర్యవీర్ 61 బంతుల్లో తొమ్మిది బౌండరీలతో 58 పరుగులు చేశారు. స్పిన్నర్ నకాబ్ షఫీక్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయి ఆర్యవీర్ ఔటయ్యారు. ఈ పరుగులతో భారత జట్టు 338 పరుగుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ముందుకు సాగింది. టోర్నమెంట్‌లో కూడా ఆయన ప్రదర్శన అద్భుతంగా సాగింది. ఫైనల్‌కు ముందు ఆయన 70 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్, 160 పరుగులు, 51 పరుగులు చేశారు. ఈ అర్ధశతకంతో టోర్నమెంట్‌లో వరుసగా నాలుగోసారి 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు సాధించారు. కొడుకు ఇన్నింగ్స్ చూసి వీరేంద్ర సెహ్వాగ్ భావోద్వేగానికి గురయ్యారు. ఫైనల్ సమయంలో ఆర్యవీర్ చాలా నెర్వస్‌గా ఉన్నారని, 'సీతా రామ్, సీతా రామ్' అని జపించారని ఆయన తెలిపారు. సహవాగ్ సోషల్ మీడియాలో కొడుకుతో జరిగిన సంభాషణను పంచుకున్నారు. కొన్ని క్షణాలు పురస్కారాలు, పరుగులు, ట్రోఫీల కంటే పెద్దవని ఆయన రాశారు. తల్లి ఆరతి సెహ్వాగ్ కూడా కొడుకు క్రికెట్ ప్రయాణంపై గర్వం వ్యక్తం చేశారు. ఆమె చిన్న బాలుడిగా బ్యాట్ పట్టిన రోజు నుంచి ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ వరకు సాగిన ప్రయాణాన్ని గుర్తుచేశారు.

వాంఖెడేలో దశ మ్యాచ్‌లతో పాటు...


మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2027 యొక్క ముంబై దశ ఆతిథ్య వేదికను మార్చారు. ఇకపై ముంబైలో జరగాల్సిన లీగ్ దశ మ్యాచ్‌లతో పాటు ఎలిమినేటర్ మరియు ఫైనల్ కూడా వాంఖెడే స్టేడియంలో జరుగుతాయి. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదివారం (15 నవంబర్) ఈ విషయాన్ని ప్రకటించింది. దీనికి ముందు ముంబై దశ మ్యాచ్‌లు క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా (సీసీఐ) యొక్క బ్రబోర్న్ స్టేడియంలో జరగాల్సి ఉంది. అయితే కార్యక్రమ తేదీలు మరియు మ్యాచ్‌ల జాబితాలో ఎలాంటి మార్పు లేదని బోర్డు స్పష్టం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అభ్యర్థన మేరకు వేదికను మార్చినట్లు బీసీసీఐ తెలిపింది. ఫిబ్రవరి 14 నుంచి ప్రారంభమయ్యే తొలి మహిళా ఛాంపియన్స్ ట్రోఫీకి బ్రబోర్న్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ కారణంగా డబ్ల్యూపీఎల్ ముగింపు మరియు ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం మధ్య పిచ్‌లను మళ్లీ సిద్ధం చేయడానికి, వాటిని కోలుకోవడానికి తగిన సమయం లేదు. అందుకే ముంబై దశలోని అన్ని 11 మ్యాచ్‌లను బ్రబోర్న్ నుంచి వాంఖెడేకు మార్చాలని నిర్ణయించారు. ఈ మార్పులో ఎలిమినేటర్ మరియు ఫైనల్ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఫిబ్రవరి 5న ఎలిమినేటర్, ఫిబ్రవరి 7న ఫైనల్ వాంఖెడే స్టేడియంలో జరుగుతాయి. ముంబై దశ లీగ్ మ్యాచ్‌లు జనవరి 26 నుంచి ప్రారంభమవుతాయి. తొలి రోజు మ్యాచ్‌లో గత ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మరియు ముంబై ఇండియన్స్ (ఎమ్ఐ) తలపడతాయి. ముంబై దశలో మొత్తం 11 మ్యాచ్‌లు ఆడతారు. లీగ్ దశ చివరి మ్యాచ్ ఫిబ్రవరి 3న ఢిల్లీ క్యాపిటల్స్ మరియు యూపీ వారియర్స్ మధ్య జరుగుతుంది. డబ్ల్యూపీఎల్ ఐదో సీజన్ జనవరి 14న వడోదరాలో ప్రారంభమవుతుంది. ఉద్ఘాటన మ్యాచ్‌లో గత ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరియు ముంబై ఇండియన్స్ తలపడతాయి. ఢిల్లీ దశ తర్వాత టోర్నమెంట్ ముంబైకు చేరుకుంటుంది. ముంబైలో జనవరి 26 నుంచి లీగ్‌లోని తదుపరి మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ విధంగా డబ్ల్యూపీఎల్ 2027 ఢిల్లీ మరియు ముంబైలో నిర్వహించబడుతుంది. టోర్నమెంట్ ఫిబ్రవరి 7న వాంఖెడే స్టేడియంలో ఫైనల్‌తో ముగుస్తుంది. ఐదు ఫిబ్రవరికి ఎలిమినేటర్ మరియు ఏడు ఫిబ్రవరికి ఫైనల్ వాంఖెడేలో జరుగుతాయి. డబ్ల్యూపీఎల్ 2027 ఐదవ సీజన్ జనవరి 14న ఢిల్లీలో ప్రారంభమవుతుంది.



ప్రతి అమ్మాయి కలను ప్రతిబింబించే కథ

దుల్కర్ కెరీర్‌లో మరో మైలురాయిగా 'ఆకాశంలో ఒక తార'

'ఆకాశంలో ఒక తార' ఘన విజయం సాధించాలి: అల్లు అర్జున్



వుదయం సినిమా : దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా పవన్ సాధినేని దర్శకత్వంలో రూపొందిన 'ఆకాశంలో ఒక తార' చిత్రం తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుందని హీరో దుల్కర్ సల్మాన్ అన్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా పతాకాలపై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మించిన ఈ చిత్ర ముందస్తు విడుదల వేడుక శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అల్లు అర్జున్ మాట్లాడుతూ, దుల్కర్ గొప్ప నటుడని, ఈ చిత్రం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. కథ చాలా గొప్పగా ఉందని, చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకున్నారు.

దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, 'సీతారామం' తర్వాత విన్న ఈ కథ తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందన్నారు. దర్శకుడు పవన్ సాధినేనిపై పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. కథానాయిక సాత్విక వీరవల్లి, వ్రతి హాసన్, రుహాని శర్మ అద్భుతంగా నటించారని ప్రశంసించారు. అల్లు అర్జున్ వేడుకకు రావడం ఆనందంగా ఉందన్నారు.

దర్శకుడు పవన్ సాధినేని మాట్లాడుతూ, కరోనా సమయంలో ఈ కథను సిద్ధం చేశానని, అల్లు అరవింద్, గుణ్ణం గంగరాజు, స్వప్న దత్ సహకారంతో సినిమా సాధ్యమైందన్నారు. ప్రతి అమ్మాయి కలను సాకారం చేసుకునే స్ఫూర్తినిచ్చే కథగా ఇది నిలుస్తుందని తెలిపారు. నిర్మాతలు అల్లు అరవింద్, స్వప్న దత్, సందీప్ గున్నం, సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్, రచయిత గుణ్ణం గంగరాజు, నటీనటులు సాత్విక, శ్వాసిక, రుహాని శర్మ, వైతు జొన్నలగడ్డ తదితరులు వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రం నవంబర్ 20న తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

కొత్త ఏడాదికి వినోదాల విందు 'వీసా'



వుదయం సినిమా : యువతరాన్ని ఆకట్టుకునే ప్రేమ, స్నేహం, వినోదభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'వీసా - వింటారా సరదాగా' నూతన సంవత్సర కానుకగా 2027 జనవరి 1న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. యువ కథానాయకుడు అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటించిన ఈ చిత్రానికి ఉదయ్ రఘు దర్శకత్వం వహించారు. కొత్త ఏడాదికి థియేటర్లలో వినోదాల విందును అందించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. అమెరికా నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఉన్నతమైన ఆశయాలతో విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థుల జీవితాలను ఇతివృత్తంగా చేసుకుంది. అక్కడి విద్యార్థుల జీవన విధానం, స్నేహ బంధాలు, ప్రేమానుబంధాలు, అనూహ్య పరిణామాలు, ఎదురయ్యే విభిన్న పరిస్థితులను హాస్యభరితంగా తెరకెక్కించారు. యువతీయువకుల జీవితాల్లో చోటుచేసుకునే ఆసక్తికరమైన సంఘటనలు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే విడుదలైన రెండు ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో సినిమాపై అంచనాలను పెంచాయి. కథలోని యువతరపు అంశాలు, సరదా సన్నివేశాలు, అశోక్ గల్లా - శ్రీ గౌరీ ప్రియ మధ్య కనిపించే ఆకర్షణీయమైన జంట అనుబంధం ప్రేక్షకులను అలరించేలా ఉన్నాయి. మరోవైపు పాటల ప్రచారం కూడా సినిమాకు మంచి స్పందనను తీసుకొస్తోంది. ఇప్పటివరకు విడుదలైన 'అనగా అనగా అమెరికా', 'చింగారి' పాటలు సంగీతప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సంజిత్ హెగ్డే గాత్రంలో వినిపించిన 'అనగా అనగా అమెరికా' పాట కథానాయకుడు, కథానాయిక అమెరికా ప్రయాణంలో ఎదురయ్యే ప్రేమ, కొత్త అనుభూతులు, ఆహ్లాదకరమైన సందర్భాలను ప్రతిబింబిస్తోంది. సిద్ శ్రీరామ్, లిప్సిక ఆలపించిన 'చింగారి' ప్రేమలోని మధురమైన భావాలను చక్కగా పలికించింది. విజయ్ బుల్గానిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు. అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, సత్య, వివా హర్ష, గుండు సుదర్శన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఎస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ తరపున సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేమ, స్నేహం, హాస్యం, వినోదానికి ప్రాధాన్యమిస్తూ రూపొందిన 'వీసా - వింటారా సరదాగా' కొత్త ఏడాది తొలి రోజున ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని అందించేందుకు ముస్తాబవుతోంది.

శర్వా, శ్రీను వైట్ల 'జార్జ్ క్రిష్'కు డబ్బింగ్ షురూ



వుదయం సినిమా : వరుస విజయాలతో జోరుమీదున్న చార్మింగ్ స్టార్ శర్వానంద్ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జార్జ్ క్రిష్' చిత్రంతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఏటీవీ సమర్పిస్తోంది. అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కుటుంబ ప్రేక్షకులను అలరించే సంపూర్ణ వినోదాత్మక చిత్రంగా 'జార్జ్ క్రిష్' రూపుదిద్దుకుంటోంది. ఇందులో శర్వానంద్ సరసన మానస వారణాసి కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తొలి ప్రచార వీడియోకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇందులో శర్వానంద్ రెండు భిన్నమైన మతాలకు చెందిన పాత్రల్లో కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రైస్తవుడిగా జార్జ్, హిందువుగా క్రిష్ పాత్రల్లో ఆయన నటనను పరిచయం చేస్తూ, విభిన్న నేపథ్యాల్లో ఈ రెండు పాత్రలను చూపించారు. దీంతో చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలో దర్శకుడు శ్రీను వైట్ల, కథానాయిక మానస వారణాసి పాల్గొన్నారు. డబ్బింగ్ ప్రారంభించిన సందర్భంగా మానస వారణాసి తన పాత్రకు స్వయంగా గాత్రాన్ని అందిస్తున్న వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, కేవీ గుహన్ ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అవినాష్ కొల్లా నిర్మాణ రూపకల్పన చేస్తున్నారు.



గ్రామీణ నేపథ్యంలో ప్రేమ, యాక్షన్ కథగా 'జంట'

వుదయం సినిమా : కొణిదెల పవన్ తేజ్ కథానాయకుడిగా, పాదని కుమార్ కథానాయికగా నటిస్తున్న 'జంట' సినిమా టైటిల్, తొలి రూపం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వసుంధర ఆర్ట్స్ పతాకంపై రాజేష్ గునిశెట్టి, వీరు యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజశేఖర్ యాదవ్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో ప్రేమ, యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మెట్ల రమణబాబు మాట్లాడుతూ.. అమలాపురంలో 'జంట' చిత్రీకరణ జరగడం సంతోషంగా ఉందని, పవన్ తేజ్ కొణిదెల ఈ సినిమాతో మెగా కుటుంబంలో మరో పెద్ద హీరోగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

ఛాయాగ్రాహకుడు రాహుల్ శ్రీ వాస్తవ్ మాట్లాడుతూ.. రెండు నెలల పాటు అమలాపురంలో చిత్రీకరణ జరగనుందని, స్థానికుల సహకారం కోరుకుంటున్నామని తెలిపారు. పోరాట సన్నివేశాల రూపకర్త గౌరీ శంకర్.వి.వి. మాట్లాడుతూ.. సినిమాలో వినూత్నమైన యాక్షన్, భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని అన్నారు.

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ.. అమలాపురంలో మరిన్ని చిత్రాల షూటింగులు జరగడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. నిర్మాత రాజేష్ గునిశెట్టి మాట్లాడుతూ.. రెండేళ్లుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నామని, దర్శకుడు రాజశేఖర్ యాదవ్ వినూత్నమైన కథను అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని చెప్పారు.

కథానాయిక పాదని కుమార్ మాట్లాడుతూ.. ఇది తన తొలి తెలుగు చిత్రమని, అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హీరో పవన్ తేజ్ కొణిదెల మాట్లాడుతూ.. రెండేళ్లుగా దర్శకుడితో కలిసి ఈ కథపై పనిచేస్తున్నామని, సినిమా మొత్తం అమలాపురంలోనే చిత్రీకరించనున్నామని తెలిపారు. సినిమాలో బలమైన భావోద్వేగాలు, మాస్ అంశాలు ఉంటాయని చెప్పారు. 'యుద్ధం రాముడితో కాదు రాజ్యంతో..' అనే నినాదం కథకు తగినదని, ఈ చిత్రంతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

వుదయం సినిమా

ఆయన పాత్రలో నటించలేను.. నాన్న నా దేవుడు




వుదయం సినిమా : సూపర్‌స్టార్ కృష్ణ.. తెలుగు సినీ పరిశ్రమలో ఈ పేరుకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. విభిన్న కథలు, ప్రయోగాత్మక చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఏడాదిలో అత్యధిక సినిమాల్లో నటించిన ఘనత ఇప్పటికీ ఆయన సొంతమే. నేడు (నవంబర్ 15) సూపర్‌స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా అభిమానులు ఆయనను గుర్తుచేసుకుంటున్నారు. ఈ సందర్భంగా తన తండ్రితో కలిసి ఉన్న ఫొటోను మహేశ్‌బాబు సోషల్ మీడియాలో పంచుకున్నారు. దీంతో మరోసారి కృష్ణగారి జ్ఞాపకాలు అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారాయి. ఇదే సమయంలో ఆయన బయోపిక్ ఎప్పుడు తెరకెక్కుతుందనే ప్రశ్న కూడా తెరపైకి వచ్చింది.

నేను నటించలేను

కృష్ణగారి బయోపిక్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారని ఓ జర్నలిస్ట్ గతంలో ఓ ఈవెంట్‌లో మహేశ్‌ను అడిగారు. దీనికి మహేశ్‌బాబు స్పందిస్తూ.. 'నాన్న గారి బయోపిక్ వస్తుందంటే చూడటానికి సిద్ధంగా ఉన్నవారిలో నేనూ ఒకరిని. కానీ ఆయన బయోపిక్‌లో ఆయనలా నేను చేయలేను. ఎందుకంటే ఆయన నాకు దేవుడు. ఎవరైనా దర్శకుడు వచ్చి ఆయన జీవితంపై సినిమా తీస్తానంటే.. ఆ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తా' అని తెలిపారు. దీంతో మహేశ్ నిర్మాతగా ఆ బాధ్యత ఎప్పుడు తీసుకుంటారా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా

'మణిమ' చిత్ర ప్రారంభోత్సవం



వుదయం సినిమా : శ్రీ ఫిల్మ్స్ & ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందనున్న 'మణిమ' సినిమా ఆదివారం ఉదయం అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవీన్ నలమాస దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని అమరేష్ చంద్ర సారంగి నిర్మిస్తున్నారు. పృథ్వీ సాయి దండమూడి, జీషు సేన్ గుప్తా, కబీర్ దుహన్ సింగ్, బాబీ మిశ్రా ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.

చిత్ర తారాగణంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లాప్ కొట్టి సినిమాకు శ్రీకారం చుట్టారు. ప్రముఖ దర్శకుడు భీమనేని శ్రీనివాస్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి సన్నివేశానికి ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. చిత్ర కథా ప్రతిని నిర్మాత అమరేష్ చంద్ర సారంగి దర్శకుడు నవీన్ నలమాసకు అందజేశారు.

పూరీ జగన్నాథుడి నేపథ్యంలో కథ

దర్శకుడు నవీన్ నలమాస మాట్లాడుతూ.. పౌరాణిక అంశాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా 'మణిమ' చిత్రాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. పూరీ జగన్నాథ స్వామి నేపథ్యంలో కథను తెరకెక్కిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 16 నుంచి రామోజీ ఫిలిం సిటీలో తొలి చిత్రీకరణ షెడ్యూల్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. రామోజీ ఫిలిం సిటీలో రెండు షెడ్యూళ్లు, ఒడిశాలో మరో షెడ్యూల్ చిత్రీకరించనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది జూలైలో జరిగే పూరీ జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా సినిమాను విడుదల చేయాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు. చిత్రంలో సుమారు 30 శాతం దృశ్య ప్రభావాల సాంకేతికతను వినియోగించనున్నట్లు తెలిపారు.

తెలుగులో నిర్మాతగా పరిచయం

నిర్మాత అమరేష్ చంద్ర సారంగి మాట్లాడుతూ.. 'మణిమ' తనకు తెలుగులో తొలి చిత్రమని వెల్లడించారు. గతంలో ఒరియా భాషలో ఒక సినిమాను నిర్మించానని, ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలోనూ నిర్మాతగా అడుగుపెడుతున్నానని చెప్పారు. అందరి సహకారం, ఆదరణ కోరుకుంటున్నట్లు తెలిపారు. పూరీ జగన్నాథ స్వామికి తాను భక్తుడినని, ఆ భక్తి, సెంటిమెంట్‌తోనే తన తొలి తెలుగు చిత్రాన్ని స్వామివారి నేపథ్యంలో నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సినిమాను తెలుగు, హిందీ, ఒరియా, బెంగాలీ భాషల్లో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

వేసవిలో ప్రేక్షకుల ముందుకు 'ఛప్రి'



వుదయం సినిమా : 'మాంగళ్యం', 'పరాక్రమం', 'నిర్భంధం' చిత్రాలతో గుర్తింపు పొందిన బండి సరోజ్ కుమార్ తాజాగా 'ఛప్రి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బీఎస్‌కే మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్, ప్రమోద్ పడమటి, పృథ్వీ చౌహాన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కథ, కథనం, మాటలు, పాటలు, సంగీతం, కూర్పు, దర్శకత్వ బాధ్యతలను బండి సరోజ్ కుమార్ నిర్వహించారు. ఐశ్వర్య బోరా, దివ్య జ్యోతి, శ్లోకా, ప్రవీణ్, మోహన్ ఆర్య, జీవా బాలచందర్, ప్రియాంక సింగ్ తదితరులు నటించారు. శనివారం చిత్ర ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ.. సినిమా కథ కోసం 700 రోజుల పాటు శ్రమించానని, చిత్రంలోని ఓ సన్నివేశం బయటకు రావడంతో ముందుగానే ప్రచార చిత్రాన్ని విడుదల చేశామని తెలిపారు. కళా దర్శకుడు నాని, నిర్మాత ప్రమోద్ పడమటి సహకారం మరువలేనిదన్నారు. పచ్చే వేసవిలో ప్రేక్షకులను కలుస్తామని, ఈ సినిమాతో తమ సత్తా ఏమిటో నిరూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నటుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. బండి సరోజ్ కుమార్‌తో పనిచేయడం మంచి అనుభూతినిచ్చిందని, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. అజయ్ సాయి తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు తెలిపారు.

దివ్య జ్యోతి మంచి పాత్ర ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు. రమేష్ మాట్లాడుతూ.. బండి సరోజ్ కుమార్‌తో ఇది తనకు మూడో చిత్రమని పేర్కొన్నారు. జీవా మాట్లాడుతూ.. తనకు మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాత ప్రమోద్ పడమటి మాట్లాడుతూ.. గతంలో 'నిర్భంధం'కు మంచి స్పందన లభించిందని, 'ఛప్రి' కూడా థియేటర్లలో ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. ఐశ్వర్య బోరా మాట్లాడుతూ.. అస్సాం నుంచి వచ్చి ఈ చిత్రంలో నటించడం ఆనందంగా ఉందని, సినిమా అద్భుతంగా వచ్చిందని తెలిపారు.

విభిన్న కథలతో బోదాసు నరసింహం కొత్త ప్రయాణం



వుదయం సినిమా : దర్శకుడు, కథానాయకుడు బోదాసు నరసింహం తన శౌర్య క్రియేషన్స్ పతాకంపై సరికొత్త చిత్రాలు, వెబ్ సిరీస్‌లను రూపొందించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా శౌర్య మీడియా అంతర్జాల ప్రసార వేదికను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంగీత దర్శకుడు ప్రణయ్ కుమార్, నిర్మాత తిరుమల దేవి, వెంకటలక్ష్మి, జ్యోతిష్యులు మూర్తి, శ్రీనివాస్ తదితరులు హాజరై బోదాసు నరసింహం, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. శౌర్య క్రియేషన్స్‌పై 'ప్రేమాంజలి' పేరుతో వెబ్ సిరీస్ రూపొందుతోంది. ఇందులో బోదాసు నరసింహం కథానాయకుడిగా, నందుటి అశోక్ గౌడ్ దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే 'తిండిబోతు దెయ్యం' పేరుతో మరో వినూత్న చిత్రాన్ని ప్రారంభించనున్నారు. ఇందులో బోదాసు నరసింహం, మౌనిక ప్రధాన పాత్రల్లో నటించనుండగా, దర్శకత్వ బాధ్యతలను బోదాసు నరసింహం చేపడుతున్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.